REGISTERED No. 1118

ఆంధ్ర పత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౨ Vol. 22

చెన్నపట్టణము 1935-వ సం॥ జూలై 2-వ తేది మంగళవారము

(యువనామ సంవత్సరము ఆషాఢమాస శుద్ధ ద్వితీయ)

MADRAS TUESDAY 2nd JULY 1935

నంచిక ౭౮ No. 78

ఆంధ్ర దినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాతనూరివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆరుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆరుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే.

వారపత్రిక

సంవత్సరచందా	4	0	0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు.

సంవత్సరాది నంచికలు

దినపత్రిక చందాదారులకు	1	0	0
వారపత్రిక "	1	4	0
చందాదారులు కానివారికి	2	0	0

నంచికల నంపుటకు టపాల ఖర్చులు ప్రతి 1-కి 0 6 0

భారతి నచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6	0	0
అర్ధసంవత్సర చందా	3	0	0
విడిపత్రిక	0	8	0

గజ్జికి తైలము

పెద్ద డబ్బీ 1-కి రు 0-4-0.
ఒక డబ్బీమాత్రము కావలసినవారు 0-7-0 అ. స్టాంపు ముందుగా పంపగోరెదము.
1 నుండి 3 డబ్బీలకు పోస్టేజి 0-5-0 అణాలు ప్రత్యేకము.

గజ్జి, పీడ శరీరమంతటా వ్యాపించి ముఖ్యముగ చిన్న పిల్లలకు విశేష బాధను గలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, పీడ, చిలుము, పల మొదలగునవి శమించును. తప్పక పని జేయును.

రోమహారి

పెద్ద డబ్బీ 1-కి రు 0-8-0 వి. పి. తో 0-14-0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన, రోమములు రెండునిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనం డిపో

బొంబాయి, మదరాసు.

అమృతాంజనము

అనగా నేమి?

తలనొప్పులనివారిణి

మరియు

దగ్గు, జలుబు, పార్శ్వనొప్పులు, వాపు, దురద, బెణుకు మొదలైన వాటికి అద్భుతనివారిణి.

దంతచూర్ణము

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లు గట్టిపడును. చిగుళ్లనుండి రక్తము కారకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు ముత్యముల వలె తెల్లగానుండును.

సర్వసామాన్యముగ వాడుటకు దగియున్నది.

డబ్బి 1-కి వెల రూ. 0-2-0
డజన్ 1-కి రూ. 1-4-0

ఒక డబ్బీమాత్రమే కావలసినవారు 0-5-0- అణాల స్టాంపులు ముందుగా పంపగోరెదము.

అమృతాంజనముడిపో,

బొంబాయి మద్రాసు

ఔషధములు

ఈశ్వర్సు రత్నపురుష

(రిజిష్టర్డు)

శుక్లనష్టము తగ్గించి కండపుష్టి, బలము, రక్తము, వీర్యము వృద్ధిచేయును. 20 రోజులకు రు 1 కట్లాగుచితం.

(ఈశ్వర ఫార్మసి, పాలకొల్లు)

(22-2)

సార్వామృతం డిపో

బెజవాడ

శాస్త్రోక్తమైన సమస్త ఆయుర్వేద ఔషధములు ఇచ్చట దొరకును. కేటలాగునకు నేడే వ్రాయుడు. (27-2)

కుమారమిత్ర ఫార్మసి

(హెడ్ ఆఫీసు) విజయరాయి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

బ్రాంచీలు:—బెజవాడ, ఏలూరు. (58-2)

సమస్త ఆయుర్వేదౌషధములు దొరకును.

రోజాపుష్పలేహ్యము

మలబద్ధమును హరించి కాలవిశేషనమును కలిగించుటలో అమోఘ మయినది. రుచికరమైనది, డబ్బి 1 కి రు. 0—10—0. పోస్టేజి వేఱు.

పి.సి.ఏ. అండు కో., ఆయుర్వేదసమాజం.

(6-2) పెరిదేపి—నెల్లూరుజిల్లా. 4



రు100 లు యినాం!

(ఇంద్రజాల అంగుళీయము)

మిక్కిలి శక్తిగలది, కాంతిగలది. దీనిశక్తిచే అతి కఠినమగు పనికూడ నెరవేరును. ఎవరిని మీరు కోరెదరో వారు దీనిచే మిమ్మల ప్రేమించెదరు. పరీక్షలందు, వ్యాజ్యములందు, జయము గలుగును. ఉద్యోగము, సుఖసంతానము, భాగ్యము మున్నగునవి గలుగును. వ్యాధినుండి తప్పించి, ఎప్పటికిని ఆపదవంతునిగా జేయును. ఇట్లుకావని రూపించి, ఆబహుమతిని పొందుము. మోసము లేదు, నిర్బంధము లేదు. మీతోడ నుంచుకొనవలెను. ధర రు 2 లు మాత్రమే.

BENGAL MESMARISM HOUSE.

Panchpota (Bengal) (A.P.)

(S-88)



పి. నటేశ మొదలియార్

ఇనుపపెట్టెల వ్యాపారము

(ప్రొప్రైటర్లు)

నటరాజన్

ఇంజనీరింగ్ వర్క్సు,

రైసుహల్లరుల యొక్కయు, పిండి మిల్లులయొక్కయు విడిభాగములను తయారుచేయువారు.

ఆఫీసు: 59 బ్రాడ్వే, మద్రాసు.

కర్మాగారము: లాస్ చిన్నతంబి మొదలివీధి, కొండితోపు, మద్రాసు.

బ్రాంచి: 18 యెర్రబాలుచెట్టి వీధి, మద్రాసు. (164-35)

S. GANESAN - - - - - - Publications

50 % REDUCTION

YOUNG INDIA

By (Mahatma Gandhi)

In this second edition of "Young India" the publishers have made considerable additions and the book is brought up-to-date. Mahatmaji's articles in Young India prior to its removel to Ahmedabad have been made use of, while all the leaflets and messages on Satyagraha which Mahatmaji issued in the Stirring days of April to October 1919 and which are now not available, have been collected and incorporated in this edition. Matter relating to and subsequent to Mahatmaji's release from Prison and his hospital life has also been added.

A new feature of this edition is an unique chronological index prepared by Miss Elizabeth S. Kite that was kindly forwarded to us for our use in this edition by the Rev. J. H. Holmes of New York. Over 240 Pages have thus been added to the New edition .... Rs. 4/-

ASK FOR OUR DETAILED CATALOGUE

ANDHRA PATRIKA OFFICE, (Books Department)

6 & 7, THAMBU CHETTY STREET, MADRAS.

జీవనప్రభాతము

అనువాదకులు: శ్రీ పోలవరపు రామబ్రహ్మముగారు, B. A., Murugan the Tiller (మురుగన్ ది టిల్లరు) అను పేరున శ్రీ కే. యస్. వెంకటరమణిగారు ఆంగ్లభాషను రచించిన సుప్రసిద్ధనవల కిది యనువాదము. ఇది రసుణీయమయిన సాంఘిక నవల. పాశ్చాత్య విద్యావిధానము, పాశ్చాత్య సంస్కారము, పాశ్చాత్యాదర్శములు మొదలగువానివలన గలుగు కష్టములు ఇందు చక్కగ వర్ణితములయినవి. ఆంధ్రవాఙ్మయమున నిట్టి కథావిధానము గల యీ నవల క్రొత్తది. ఆంధ్రులెల్లరు చదువవలసినది. క్రౌను సైజు పుటలు. వెల రు. ౧—౮—౦ మాత్రము.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, 7, తంబుశెట్టి వీథి, మద్రాసు.

ఎదియో క్రొత్తది!

పెరల్ బార్లీ యొక్క పూర్తిమంచిదనము



రుచికరము మరియు పుష్టికరము.

(6-35)

7-వ వారము

శ్రీ దుర్గాకళామందిరము, బెజవాడ

సాయంత్రం 6-45] ప్రతిదినము రెండు ప్రదర్శనములు [రాత్రి 9-45

1935 సం. జూలైనెల 2 తేదీ మంగళవారము మొదలు

భారత లక్ష్మిపిక్చర్సువారిచే తయారు చేయబడిన తెలుగుటాకీ

సతీ-సక్కుబాయి

నటీనటులందరు అరి లేరిన ఆంధ్రులు:—

1. మిస్. దాసరి కనకరత్నం — సక్కుబాయి
2. సూరవరపు కామేశ్వర్లుగారు — అత్తగారు
3. కుంపట్ల సుబ్బారావుగారు — సక్కుబాయి భర్త
4. చొప్పల్లి సూర్యనారాయణ భాగవతులు — శివయోగి
5. తుంగల చలపతిరావుగారు — కృష్ణుడు

డా॥ సి. హెచ్. బి. వెంకటాచలం.

మిస్. చిత్తజల్లు కాంతామణి, అంజనీబాయి, రంగపుష్ప చిత్ర.

మున్నగు ఆంధ్ర సత్రీ నటావతంసు లందరును యీ ఫిల్ములో అభినవచాతుర్యముతో అభినయించిరి.

ADVERTISERS PLEASE NOTE

Advertisers inserting advertisements under Box Nos. are advised that as from 1st January 1934, replies received will not be delivered by peon. Replies will be forwarded by post if required provided the sum of As. 4/- is paida the time the advertisement is inserted to cover cost of postage.

Replies for which As. 4/- for postage has not been paid will be retained in the Andhrapatrika Office until replied to by the advertiser or his representative.

Replies not claimed within a period of one month from the date of insertion will be destroyed.

కర్నూలు

(స్వకీయవిలేఖరి)

బ్యూనిసిపల్ మీటింగు

కర్నూలు, జూను 30:—

కడచిన సాయంకాలము చేర్మెరు అబ్దుల్ సలాము ఖానుగారి అధ్యక్షతక్రింద పైసభ సమావేశమాయెను.

పీపిల్సు పార్కులో చిరుతపులిని పెంచడము అనవసరమగు ఖర్చు అనుకారణమున నిరాకరింపబడెను. చిరుత అడవులకు పంపబడును లేదా ఎవరికైన ఉచితముగా నొసగుదురు.

హైదరాబాదులో నేను ఉండుటచే కర్నూలులో సెలుకలసంఖ్య తగ్గించ తీవ్రప్రయత్నములు సలుపవలెనను హెల్త్ఆఫీసరుగారి హెచ్చరిక మేరకు 50 ఎలుకలబోనుల కొనుటకు తీర్మానించిరి.

రెండు సంవత్సరముల క్రితము ఏర్ కంప్రెసర్ యంత్రమును 50 రు. కు కొని అవసరచుని అమ్మిరి. ఇప్పుడు మరల ఆయంత్రము కావలయునని ఎలెక్ట్రికల్ ఇంజనీరుగారు కోరుటచే, అబ్బు డేల వెనుకకు అమ్మిలో మీటింగులో హాజరై సంజాయిషి తెలుపకోరిరి.

నాల్గవఫారములో మూడవ సెక్షను తెఅదుటకు అనుమతి నిరాకరించిరి. గదులు, బెంచీలు, ఆడుకొను స్థలములు చాల వసుకారణమున వలదనిరి.

వైద్యనాథ అయ్యరుగారు 1 సెల సెలవులపై వారిస్థానమున కమిషనరు గారు వెంకటస్వామిగారిని ఉపాధ్యాయులుగా హైస్కూలులో నియమించిరి. ఈనియామకము కౌన్సిలువారి దనుబచే, ఆఉత్తర్వును అశాస్త్రీయ మనుకారణమున రద్దుచేసి శ్రీనివాస మూర్తిగారిని జూలై 1 వ తేదీ నుండి నియమించిరి. సీనియారిటీ మేరకు రిడి హాక్కని నిర్ణయించిరి.

గుడివాడలో వితంతూద్వాహము

గుడివాడ, జూన్ 30:—

మొన్నటిదినము గుడివాడలోని శ్రీ అహింసా సాంప్రదాయ భవనములందు నొక సంస్కరణ వివాహము జరిగెను. వరుడు కూచిభోట్ల సదాశివ బ్రహ్మంగారు, వైదిక బ్రాహ్మణులు వయస్సు 30. వధువు శ్రీమతి తిరుపుల తాయారమ్మగారు వయస్సు 20 పిట్టకథ రంగాచార్యులు గారి కుమార్తె ఈమె తన బాల్యమునకె భర్తను గోల్పోయెను. ఈ వివాహమును జూచుటకు అనేకులు స్త్రీ పురుషులు విచ్చేసి యుండిరి. యథాశాస్త్రముగ వివాహ తంతు నడుపబడెను. గబ్బిట సత్యనారాయణగారు పౌరోహిత్యమును జరిపిరి. వచ్చినవారిలో శ్రీయుతులు గోనుగుంట్ల వెంకటసుబ్రహ్మణ్య గుప్త, కేతవరపు లక్ష్మీ నరసింహరావు, బొగ్గవరపు వెంకట కృష్ణయ్య, బొట్టపాటి వెంకటేశ్వరరావు, తిప్పేని సుబ్రహ్మణ్యం (డాక్టరు) మూడెల్ల రామారావుగారలు ముఖ్యులు. శ్రీయుత బసవలింగంగారు వధూవరుల నాశీర్వదించుచు పద్యములు రచించి జదివిరి. సుబ్రహ్మణ్య గుప్త, నరసింహారావుగారలు విలేకు వివాహముల యావశ్యకతను గూర్చి యుపన్యసించిరి. శ్రీ గుప్తగారు వధూవరులకు ఖద్దరు వస్త్రముల బహుమతి జేసిరి. వివాహము అయిన వెంటనే మోటారులో వధూవరులు ఊరేగిరి.

(స్వకీయవిలేఖరి)

వితంతు వివాహము

27-4-1935 రాత్రి 7 గంటల 8 నిమిషనిమిషములకు ఏలూరులోని శ్రీ ఆంజనేయుల ధర్మశాలయందు గౌరవనీయుల సమక్షమున గుడివాడ తాలూకా చేరికలపూడి గ్రామకాపురస్థులు పరిసినాంచారయ్యగారికిని పన్నాపగ్రామ కాపురస్థులు విట్టూరి నాగభూషణంగారి కుమార్తె నాగరత్నమ్మగారికిని వివాహము సక్రమముగ జరుగబడినది. వరునకు 25 వయస్సు. వధువుకు 18 వయస్సు. (స్వ. వి.)

శ్రీ హారనాథప్రభు 70 జన్మదినోత్సవము

శ్రీ ప్రభువారి జీవితచరిత్ర వారిలీలలు పుణ్యకథామృతము పలువురు ప్రకటించుచునే యున్నారు. చాలకరకు లోకవిదితము. శ్రీవారి 70వ జన్మదినోత్సవము ఆంధ్రదేశమున పశ్చిమ గోదావరిజిల్లా ద్వారక తిరుమలయందు బ్రహ్మశ్రీ వల్లపట్ల లింగరాజుశర్మగారిచే నిర్మింపబడిన "శ్రీహరనాథ ఆశ్రమమున ఈ సంవత్సరఆషాఢశుద్ధ అష్టమి మంగళవారము ది 9-7-35 రోజున జర్గును: సదరుత్సవమునకు యావదుగురి భక్తులు విచ్చేసి కార్యక్రమమునందు పాల్గొనుదురు. ఉబుసుపోక సుమారు తొంబదివేల సంవత్సరముల క్రిందట గోదావరినదికి ఆనకట్టను కట్టించుటకు మనదేశ ప్రభువులను అతిగమ్మడ మీద ఒప్పగించి పర్ ఆర్థరుకాటన్ గారికి, యీనాడు ఒక శిలావిగ్రహస్థాపనకు మొదలుపెట్టి, చందాలకు బయలుదేరిరి. ఈదొరగారు, యీస్టు యిండియా కంపెనీ వారిని ఒప్పించి దీనిని కట్టించకపోతే, తరువాత నెప్పటికిని, నీరంతయు సముద్రగామి యగుచుండగా, బ్రిటిషువర్తమెంటువా రూరకుందురా? వారిలాభమునువారు చూచుకొనకుండ నుందురా? నాగరికత వృద్ధియైనకొలది, ప్రపంచములోని ప్రతి అనాగరిక దేశములో అనకట్లు, టెలిగ్రాఫులు, రైళ్ళేలు, టెలిఫోనులు వెలయుచుండగా వీనికన్నిటికి బ్రిటిషువారు మెంటుకును, వారి ఉద్యోగస్థులకును, మనము ప్రత్యేకముగ కృతజ్ఞతయేల వెల్లడించవలెనో దురూహ్యముగ నున్నది. ఈ యింజనీరుగారు, ఒకనూతనశక్తిని, ఒకనూతనయంత్రమును సువలాభము కొరకు కనిపెట్టెనా? మనసోమ్ముతిని తన విధాయక కృషియను జేసెను. ఇట్లే అనేకమంది ఉద్యోగీయులు తమకుతగిన తరుణము దొరకినపుడు, తమప్రభువులచేత గొప్పకార్యములు చేయించుచునే యుండిరి. వీరందరు మనమీద దయచేతనే చేసిరికాబోలును! ఈ ఆనకట్ట కట్టినయెడల సర్కారుకు యెంతయో ఆదాయము రాగలదని యీయన నచ్చజెప్పి ఒప్పించెను. అధికపన్ను లిచ్చుకొని, మనగోదావరినీటిని మన జిల్లాలవారు, అనభరించుటకు చేసినందుకు ఎంత సర్కారు ఉద్యోగికి శిలావిగ్రహమేల?

ఈదొరగారిపేరు పాకుగా చేసుకొని, ఈకమిటీ మెంబర్లు పేర్లు నలుపరి నోళ్లలో పడుటకుమాత్రమే ఈ యిద్యమమును లేవదీసినా రనే అపవాదకంటె, గోదావరి నదియంతయు దిబ్బలేయుటవలన రాబోవు నీటి కరువునుతీర్చుకొనుటకు ఉపాయములను కనిపెట్టువారికి గొప్పపారితోషిక మిచ్చెదమని ప్రకటించి ద్రవ్యము సమకూర్చిన, బాగనుండెడిది. కాలువలవెంట నదినీరు సరిగా వారనపుడు, యీ అపాయమును తప్పించుటకై ఒక విధానమును కనిపెట్టవలెను. గోదావరినదిలో దిబ్బలుపేరుకొనలేదు, డెల్టాలో నీరులేక, ప్రజలు కాటకములవలన పీడింపబడుదురు. కాలువలలో నీరు తగ్గగానే, ప్రస్తుత మాగాణిభూముల విస్తీర్ణము తగ్గును. అవి కొంతకాలమునకుగాని మెట్ట సేద్యమునకు పనికిరావు. క్రమక్రమముగా ముందు తరములవారు నీటి లభించే యెడ్డువ కష్టములు పాలగుదురు. ప్రభుత్వమువారికి యిప్పటి నీటి తీరువ రానేరదు. వారియుద్యోగస్థులకు జీవనాధారము పోవును. డెల్టాలోనున్న అనేకగ్రామములలో దప్పి దీర్చుకొనుటకైనను మంచి తీర్థము దొరకదు. పల్లపు వ్యవసాయపుభూమి, తోటలు తగ్గిపోవుటయేగాక, అనకట్టు వైభవమున ఒకానొకపుడు నీరు పుష్కరిగవచ్చి గట్టు తెగి దేశమంతయు జలమయమై, ధనప్రాణములకు అమితనష్టము రాగలదు. కాలువలకు సుండా జరుపు ప్రయాణములకును, వర్తకమునకును నష్టము కలుగును. రాజమండ్రి కాకినాడల నీటిబ్బాయిలు కట్టబడిపోవచ్చును. ఈ మొదలగు అపాయములను నివారించుటకు ఆనకట్టులో తగినమార్పులు చొప్పించి క్రమమైన స్కీము నేర్పాటుచేయుటకు, యిప్పుడు ప్రజలు వేయు చిరకాలములనుపయోగించిన యెడల వారికిప్రయోజనముండవచ్చును గాని, 25 సంవత్సరములలో, ప్రస్తుతపరిస్థితులనుబట్టి యెడారి కాబోవుచున్న మైదానములో ఒకతెల్ల యుద్యోగిరాతి బొమ్మను పాతించుట లాభ మేమి?

విజ్ఞాపన పత్రములో దప్పకతులు చేసిన పెద్దలు తిరిగిసమావేశమై నీటిసప్లయి విషయమై ప్రజోపయోగమైన కార్యమును, కాటన్ దొరగారి పేరనే తలపెట్టి పనిచేసిన బాగనుండును. ప్రపంచమంతటిలో గాక పోయినను, యిండియా దేశములోనైనను, గొప్ప మేధావంతులను యింజనీర్లను పారితోషికము లిచ్చెదమని రావించి, ఒకశాశ్వతమైన విధానము నేర్పాటుచేసి, దానిని ఆచరణలో పెట్టించుటకు మనము గవర్నమెంటువారిని ఒత్తిడి చేయవలసి యున్నది. కోట్లకొలదిధనము, ప్రభుత్వమువారిచేతనే ఖర్చు పెట్టించవలయునుగాని, ప్రజాసామాన్య మేమిచేయ గలరు? ఆమెట్టుబడిమీద వారు అధికలాభమును యిదివరకే పొందుచున్నారు. ఇంకను పొందగలరు. ఆయా యింజనీర్లు తయారుచేసిన స్కీములను ఒకబోర్డువారిచేత తనిఖీచేయించి, వానితో అత్యుత్కృష్టమైన దానికి, ఒకలక్షరూపాయల వరకు పారితోషికము నీయవచ్చును. ఇట్టివిధానమునకు, మనబీద రయితుల వలన స్వల్పవిరాళములనే ఈ కమిటీవారు వసూలు చేసినను, ఉద్యమము జయప్రదముకావచ్చునుగాని, యిట్టిగొరుపసౌకర్యమైనదియు మనోబానిసత్వమును వెల్లడి చేయునదియు నగు యీవిజ్ఞాపన పత్రములో తెలియచేసిన ఒకసామాన్య ప్రభుత్వోద్యోగికి శిలావిగ్రహ స్థాపనమును యెల్లరును నిరసించవలసినదే. ఇది చనిపోయిన దొరగారికి కృతజ్ఞత వెల్లడించుటకా? ప్రభుత్వమువారి యెడల కృతజ్ఞతను సూచించుటకా? ఎవరిని సంతోషపెట్టుటకు? ప్రతియుద్యమమును

(స్వకీయవిలేఖరి)

కేపల్లె, జూన్ 30:—

పై కార్యనిర్వహకపు ఎన్నికలు దినితాలూకా జమీన్ రైతు స్థాయిసంఘము సమావేశమై యీ దినమువారిని కార్యనిర్వాహకమునకు ఎన్నుకొనిరి.

శ్రీయుతులు కామినేని వెంకటస్వామిగారు అధ్యక్షులు.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, ప్రధానకార్యదర్శి.
కొర్రపాటి రాజేశ్వరరావు, ఉద్యోగకార్యదర్శి.
కరా కోటీశ్వరరావు, సంచారకార్యదర్శి.
కొల్లి వెంకటరత్నం.
,, శేషయ్య.
గొత్తిగొండ అచ్చయ్య.
మాజేటి రాజేశ్వరరావు.
చండ్ర సురవయ్య.
కావూరు కోదండరామయ్య.
కొసరాజు బసవయ్య.
కడ్డి రంగారావు.
గొట్టిపాటి బ్రహ్మయ్య.
రామిరెడ్డి సుబ్బారెడ్డి.
నారగని శోభనాద్రిగార్లు.

బాలగంగాధరతిలక్ పుస్తకభాండాగారము (పెదపులివర్రు)

కేపల్లె, జూన్ 30:—

నూతన సంవత్సరమునకు పెదపులివర్రు బాలగంగాధరతిలక్ పుస్తకభాండాగార పాలకవర్గమునకు శ్రీయుతులు కొసరాజు వెంకటరత్నం చౌదరిగారిని అధ్యక్షులుగాను, దావు యారి వెంకటహనుమంతరావుగారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి.

శ్రీమహేశ్వర మహాయాగము

మహాదేవపట్నములో ప్రారంభమహోత్సవము

శ్రీమహేశ్వర మహాయాగము గత నెల 30 వ తేది ప్రాతఃకాలమున అతి వైభవముగా ప్రారంభింపబడియె. అర్చనాదుల కొరకు నిర్మింపబడిన దేవాలయములోని మందిరము బయట నిగ్గుపబడిన పాకలు పండిట్లు విద్యుద్దీపములచే నలంకరింపబడి యీ గ్రామమునకు నూతన శోభను తెచ్చుచున్నవి పిఠాపురము కాపురస్థులు అనేకచోట్ల రుద్రయాగములు చేయించి ఎక్కువ స్వానుభవము చేతను మంత్ర ప్రజ్ఞచేతను మిక్కిలి యశస్సు సంపాదించిన బ్రహ్మశ్రీ జరుగుమల్లి వెంకటరమణయ్యగారు యావత్తు వైదికమార్గము అతి ఆకర్షణీయముగ ఆహ్లాదకరముగ జరుపుచుండిరి. వెంకటరమణయ్యగారి మంత్రప్రజ్ఞావిశేషము చూచినవారికి చెల్లికాగలదు. దూరదేశములనుండి నిత్యపూజచేయించుకోదలచినవారు వెంటనే తమ అభిప్రాయములను తెలియపరచినవారి కొక రోజు అర్చనాదుల కొరకు నిర్ణయింపబడును. ఒక రోజు అర్చనాదుల కొరకు నిర్ణయించుకొనువారికి సుమారు నూటపదియారు రూపాయలు అగునని అంచనా వేయబడినది. ఈ యాగము కాంతులలో కెల్ల అగ్రగణ్యమని పేరు చెప్పనక్కర లేదు. నేటిరాత్రి బ్రహ్మశ్రీ రాయప్రోలు లింగయ్యదానుగారిచే హరికథాకాలక్షేపము గావింపబడియె. ఆంధ్రజిల్లాలలో కోటిపత్రిపూజ మహారుద్రయాగములు చేయించిన బ్రహ్మశ్రీ కరిమెళ్ల విశ్వనాథశాస్త్రులుగారి కుమార్లు అన్నపూర్ణయ్యశిద్ధాంతిగారు యీ కార్యమునకు తోడ్పడుటకై వచ్చియున్నారు. ఋత్విక్కులు పరిపూర్ణసమర్థులు వచ్చియున్నారు. (ఒ. వి.)

నూజివీడు

(స్వకీయవిలేఖరి)

నూజివీడు, జూన్ 29:—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘమువారి ఉత్తరువు ననుసరించి నిన్న 28-6-35 వ తేదీన ఇక్కడ నూజివీడు పట్టణ కాంగ్రెసు సంఘమునకు ఎన్నికలు జరిగినవి. ఈ కాంగ్రెసు సంఘములో 100 సభ్యులు చేరియున్నారు. ఈ విధముగా ఎన్నుకొనబడిరి.

దళిత సూర్యప్రకాశరావు అధ్యక్షుడు.
మేకల రాములు కార్యదర్శి

కార్యనిర్వాహక అనధికార సభ్యులు:—ముర్లపూడి సత్యనారాయణబ్రహ్మం, పరిమిశెట్టి వెంకటనీలాచలం, చెలసాని రాజగోపాలం, కొత్వాల్ అబ్బాసలీ సాహెబు, సముద్రాల సత్యనారాయణ.

మేకలరాములు - జిల్లా కాంగ్రెసు సంఘ ప్రతినిధి.

పందలపాక మిల్లుమేనేజరుగారి పయి మానవర్తి కేసు

పందలపాక శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు మిల్లు మేనేజరు డయిరకరను వంక వెంకట

భారము వహించుట

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, జూను 28:—

ఇటీవలనే సమావేశమైన హైదరాబాదు కార్పొరేషనువారు అంబులెన్సు కార్పొరేషనుకు యేర్పాటు స్థాపించుటకు నిశ్చయింపబడెను. దీనికి మహాఘనతవహించిన శ్రీ నిజాంప్రభువుగారు పోషకులుగా నుండ నంగీకరించిరి. ప్రధానామాత్యులగు మహారాజా కృష్ణప్రసాదు గారు అధ్యక్షులుగా నుందురు.

అకస్మిక ప్రమాదములు సంభవించినపుడు సహాయ మొనర్చువిధానమును, ప్రమాదమునకు లోనైనవారిగాయములను మాన్పుటనేర్పుట, నర్సింగునందు ట్రేనింగు నేర్పుటమొదలగునవి ఈ అసోసియేషన్ స్థాపనోద్దేశ్యములు. ఈసంఘము యొక్క శాఖలు జిల్లాప్రధాన స్థలములందును, ముఖ్య నగరములందును స్థాపింపబడును.

శ్రీ కామేశ్వరీ సంస్కృతపాఠశాలా ప్రథమవార్షికోత్సవము, ఇరుసుమండ

ఈ వేదసంస్కృత కళాశాలయొక్క ప్రథమ వార్షికోత్సవము, ది 21 జూన్ 1935 సం॥ తేదీని మహారాజశ్రీ కూచిమంచి గోపాలకృష్ణమ్మ పంతులు ఎం. ఎ. గారి యధ్యక్షతక్రింద మహావైభవముతో జరిగినది.

బ్రహ్మశ్రీ కడియాల సీతారామశాస్త్రిగారి గాయత్రి మంత్రార్థ విచారణము సభాసదుల కత్యంతానందమును కలిగించినది.

బ్రహ్మశ్రీ శ్రీపాద సోమేశ్వరశాస్త్రిగారు విద్యాభ్యాస పద్ధతులను గురించియు, వేదాన్త శిరోమణి బ్రహ్మశ్రీ కొంపెల్ల దక్షిణామూర్తిశాస్త్రిగారు సంస్కృత మహిమను గూర్చియు, బ్రహ్మశ్రీ చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మగారు కవితనుగూర్చియు బ్రహ్మశ్రీ ఆకెళ్ల గోపాల కృష్ణశర్మగారు ఆంధ్రభాషా ప్రాధాన్యతను గూర్చియు బ్రహ్మశ్రీ మంథా సుబ్రహ్మణ్యశాస్త్రిగారు హిందీవాఙ్మయరత్నములను గూర్చియు జక్కగ నుపన్యసించిరి. అంతటితో సభ ముగిసెను.

రాత్రి బ్రహ్మశ్రీ కడియాల సీతారామశాస్త్రిగారు, శ్రీ మద్భాగవతము దశమస్కంధమునందలి యమలార్జున భంజన ఘట్టమును పురాణముగా జెప్పి శ్రోతల నానందామృతాబ్ధి నోలలాడించిరి. (కార్యదర్శి)

కీర్తిశేషులైన పిచ్చయ్యార్యులు- కొలకలూరు

వీరు మహాగొప్ప వేదాంతులు. వీరు బాల్యమునుండియు దైవభక్తి గలవారు ఈ ప్రాంతమందు పేరుగాంచిన వేదమూర్తులు. వీరు దోపిడిగాండ్రకు సయిలేము కారణమనోసంగి వారి చొరవ్యమును సవరణజేసిన ఘనార్గులు. వీరురాజయోగులైయుండియు ప్రపంచవ్యామోహ వ్యసనములకు సాల్పడక దానితో తృప్తిచెందుచుండెడివారు. వీరు అతి బీదకుటుంబమునందు పుట్టి బీదతనమునే అనుభవించినవారు తరచుగా భోజనసమయములు వీరికుటుంబమునకు సమకూర్చిన వారు స్వీకరించెడివారు. కాని పొట్టయాత్రకై వీరెట్టి ఉపవాసదీక్షయందైనను ఒరులను యాచించెడివారు కారు. సర్వజీవులయందును భూతదయతో మెలంగుచు నిత్యము విశ్వమానవ సేవకై పాటుపడువారు. వీరు యిప్పటికి సంవత్సరముక్రిందట తనజీవాత్మపరమాత్మయందైక్యము చెందుచున్నట్లు నిరూపణచేయుచూ తన భార్యకూడా అదేవేళకు మూడవదినమున పరమాత్మయందైక్యమగునని పెలవిచ్చుచు స్వర్గమును అలంకరించిరి. మహావైభవముతో ఊరేగింపుచేసి వీరి భార్యాభర్తలను ఒకేసమాధియందుంచిరి. అప్పటి నుండి నేటివరకు వీరి సమాధులదగ్గర నిత్యనైవేద్యదీపారాధనలు వీరి శిష్యులచే జరుపబడుచుండెను. 26-6-35 వ తేదీ బుధవారము రోజున వీరి సాంవత్సరికస్మారకదిన మాటచే వీరి సమాధి దగ్గర వీరి శిష్యబృందమంతయు భజనలుజరిపి సుమారు 2000 వేలమంది హిందూ హరిజనులు, మహమ్మదీయులు విందారగించిరి.

ఆరాధ్యుల వెంకటనారాయణ

శ్రీ సనాతన వేదాంత నిష్ఠాశ్రమ విద్యాలయము

మైసేనివారి పాలెము కేపల్లెతాలూకా

ఈవిద్యాలయము జూలై 2 వ తేదిని తెరువబడును. ఇందు సంస్కృతము "ప్రవేశపరీక్ష" (ఎంట్రన్సు) వరకు చెప్పెదరు. మంత్రపుష్పమును గూడ ప్రతి విద్యార్థికి చెప్పుదురు. నిత్యముకొంత భజన గీతాపారాయణము జరుగుచుండును.

వేదము నభ్యసింప గోరువారికి వేదమునుగూడ చెప్పుదురు. పై నుదాహరించిన విద్య లన్నియు నన్ని వర్ణములవారికి నుచితముగానే నేర్పుదురు. భోజనాది సౌకర్యములమాత్రము విద్యార్థులే

శ్రీమతి సరస్వతీదేవిగార్లయొక్క ఆంధ్రదేశసంచారము

జూలై మాసాంతరములోపున కలకత్తా స్వర్ణ విజ్ఞానసమితి స్థాపకులైన శ్రీయుత పండంగి కళేశరావుగారు బి. ఎస్. సి; బి. ఎల్. వారి సతీమణి సరస్వతీదేవిగారును పరలోకసంభాషణలను గురించిన విద్యను ఆంధ్రదేశములో సంపూర్ణ వ్యాప్తిచెందునట్లు చేయుటకై సంచారముజేయ నుద్యమించిరి. ప్రథమమున డాక్టరు పి. గోవిందరాజులగారి ఆహ్వానముపై బరంపురం పోవునున్నారు. అచ్చట వారుగైదుదినము లుండి విజయనగరం వెడలెదరు. ఆంధ్రదేశములో అన్ని జిల్లాలలోను ప్రధాన నగరములందు ఉపన్యాసములిచ్చి అచ్చటి యుత్సాహవంతులకు వారి వారి పరలోకబంధువుల సందేశములిచ్చుట వారి ప్రధానోద్దేశము. కనుక ఏయేపట్టణవాసులు యీ విషయమై యెక్కువ ఉత్సాహవంతులో ముందే కలకత్తాలోనే వారికి తెలిపినచో వారు వారి సంచారక్రమమును అయాపట్టణముల ద్వారా జరుగునట్లు ప్లానులు చేయుదురు గనుక వెంటనే 34 ఎజ్రాస్ట్రీటు, కలకత్తా అని వారి అడ్రెసుకు వ్రాయుటకు కోరుచున్నారు.

తెనాలి

వితంతు శరణాలయమునందు పుస్తకభాండాగారమును స్థాపించుట

28-6-35 వ తేదీన ప్లానిక కార్యదర్శిగారగు శ్రీయుత యం. వి. శేషగిరిరావుగారిచే శరణాలయ బాలికలకొరకును యితర స్త్రీలకొరకును తెనాలి వితంతుశరణాలయ పీఠికలిం॥ పుస్తకభాండాగార మను పేర నొకపుస్తకభాండాగారము స్థాపింపబడెను. శరణాలయసంరక్షకురాలగు శ్రీమతి కోటమ్మగారు లైబ్రేరియన్‌గా నుందురు. ఈ పుస్తకభాండాగారమునకు చాలాపుస్తకములు సహాయముచేసిన శ్రీ కొల్లాంపతులకు మా వందనము లర్పించుచున్నాను.

గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి,
గౌరవప్రచారక్ వి. వి. యస్ సభ, తెనాలి.

పద్మనాయక వెలమల బంధుత్వ విమర్శన

పద్మనాయక వెలమవారు 77 గోత్రీకులయియుండిరి. వీరిలో కొందరు బమిందార్లుగను, కొందరు జాగీరుదార్లుగను, కొందరు మొఖాసాదార్లుగను, మరికొందరు ఖండ్రికదార్లుగను, ఇకకొందరు జిరాయితీదార్లుగను నుంటూయున్నారు. ఆనగా సిరి సంపదలయందు వీరిలో వీరికి తేడాలుండవచ్చును. కాని యొకరు హెచ్చనియు, మరియొకరు తగ్గనియు మొదలగు పట్టింపులున్నవా? లేనిచో వీరిలో పరస్పర బంధుత్వములు కలుగకుండుటకు కారణమేమి? యనునంశము, పద్మనాయక మహాశయులీ పత్రికా ముఖమున విన్నవించెదరుగాత! (ఒకవిలేఖరి)

విశ్వబ్రాహ్మణ వితంతువివాహము

తెనాలి వి. వి. యస్. సభవారి యాజమాన్యమున వితంతుశరణాలయమునందు 28-6-35 న శరణాలయ బాలిక శ్రీమతి ఈశ్వరమ్మకును, దండమూడి కాపరస్థులు శ్రీయుత గోసుపట్ల పున్నయ్యగారిని వివాహము శ్రీయుత గుడిపల్లి వెంకటప్పయ్య శాస్త్రిగారి పౌరోహిత్యమున అతి వైభవముగా జరిగెను

యం. వి. శేషగిరిరావుగారు,
కార్యదర్శి.

ఈడుపుగల్లు బోర్డు మాధ్యమిక పాఠశాలాభవన శంకుస్థాపన

కృష్ణామండలాధ్యక్షులును, చల్లపల్లి రాజావారు నగు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాదు బహద్దరు జమీందారువారు ది 28-6-35 తేదీ సాయంకాలము 4 గంటలకు బెజవాడ తాలూకా ఈడుపుగల్లుగ్రామ బోర్డు మాధ్యమిక పాఠశాలా నూతనభవన నిర్మాణమునకు, బ్యాండు మొదలైన వాద్యములు ప్రతిధ్వను లిచ్చుచుండ శంకుస్థాపన జేసిరి. పందిరి చాందిని తోడను పలుతెరంగుల రంగుకాగితములతోడను అలంకరింపబడెను. పరిసరగ్రామముల నుండి షుమారు వెయ్యిమంది ప్రజలరుదెంచిరి. అల్పాహారపు విందు జరిగినపిమ్మట శ్రీ రాజాగారిని పుష్పమాలాలంకృతుల జేసి సభ ప్రారంభింపబడెను. ఆ సభలో గ్రామపౌరులును, పంచాయితీబోర్డువారును, ఉపాధ్యాయులును, స్వాగతపత్రములను సమర్పించిరి. చుట్టుపట్ల గ్రామములనుండి వచ్చిన పెద్దలు పలువురు, ఇక్కడ విద్యాలయ ముంచుట సమీపగ్రామముల కన్నిటికిని మిక్కిలి లాభదాయకమని ఉపన్యసించిరి. తిరువూరి అనంతులు [illegible] గ్రామపౌరులు

పెడన

మూడవ వార్షికోత్సవము

పెడన, జూన్ 30:—

ఈ పట్టణమందు ఆర్యసమాజ మూడవ వార్షికోత్సవము ఆర్యసమాజ మందిరమునందు నిన్న సాయంకాలము జరిగినది. ధార్వాడ వాస్తవ్యులగు రంగనాథరామచంద్ర దివాకరుగారు అధ్యక్షతవహించిరి. పురప్రముఖులును అధికారు లనధికారులగు పురవారు సభను అలంకరించియుండిరి. ప్రార్థనలైన పిమ్మట, కార్యదర్శియగు డి. యల్. చెట్టిగారు గతవర్షపు నివేదికను జదివిరి. అధ్యక్షులు విశేషరులయొక్కయు సంపాదకులయొక్కయు వివరములను ఒకగంటసేపు పుపన్యసించిరి. మామూలు వందనములతో సభ ముగిసినది.

జిల్లాబోర్డు యెన్నికలు

బళ్లారి అనంతపుర జిల్లాలకు శ్రీయుత పమ్మడుగారు యెలక్షన్ ఆఫీసరుగా నియమింపబడినారు. ఓటర్లజాబితాలు తయారగుచున్నవి. ప్రతి గ్రామమునందును ఓటులు అర్హతగలిగిన వారు తమపేర్లు జాబితాలోనున్నవో, లేవో కనుగొనుట వారి కర్తవ్యముగా నుండున్నది. ఆఖరు జాబితాలు సెప్టంబరునెల ప్రచురింపబడనున్నవి. ఎన్నికలు అక్టోబరుమాస ప్రారంభములో జరుగునట్లు తెలియవచ్చినది.

జిల్లా యెడ్యుకేషనల్ సభ

బళ్లారిజిల్లా ఎడ్యుకేషనల్ కౌంసిలుకు తమ అధ్యక్షుని యెన్నుకొను అధికారము తీసివేయబడినది. శ్రీయుత కే. సీతారామరెడ్డి, బి. యే, బి. యల్. గారు అధ్యక్షులుగా గవర్నమెంటువారిచే నియమింపబడినారు. వారు జూలై 4 వ తేది తను అధ్యక్షపదవిని చార్జి పుచ్చుకొంటున్నారు.

బొమ్మిడి

పంచాయితీబోర్డు పరిస్థితులు

తాడేపల్లిగూడెం, జూను 28:—

ఈ గ్రామపంచాయితీబోర్డు 1926 వ సంవత్సరములో 1920 మద్రాసు గ్రామపంచాయతీల చట్టముక్రింద స్థాపింపబడినది. తదాదిగ మూడు పర్యాయములు శ్రీయుత దద్దాల లక్ష్మీసత్యనారాయణయ్యగారే యధ్యక్షులనిగ యేకగ్రీవముగ యిప్పటివరకు యెన్నుకొనబడుచు వచ్చిరి. ఈ గ్రామమున బలమైన పార్టీగలదు. అక్కడ తనయధ్యక్షున కెదురుపార్టీవారు తాము బోర్డు స్వాధీనము చేసికొనజాలని కారణమున నేకవిధముగ తదధ్యక్షుని వంచనజేయుటకై విశ్వప్రయత్నములు గావించి యనేక పికోరీల మూలముగ శ్రీ భీమవరం డిప్యూటీ కలెక్టరువారిని రెండుసార్లును, శ్రీ లోకల్ బోర్డుల యిన్‌స్పెక్టరువారి పర్సనల్ అసిస్టెంటు మల్లి కార్జునాచారిగారిని రెండు సార్లును విచారణల నిమిత్తం శ్రద్ధకహించి తీసుకొని వచ్చిరి. వారు తనవిచారణల గావించి,

బోర్డుప్రెసిడెంటుపై నేరారోపణము

ఇన్నింటికి కర్తవ్య మేమనగా:—ఈ బోర్డువారు బాదంపూడి బొమ్మిడి గ్రామముల మధ్య సుమారు 2 మైళ్ల నిడివిగలరోడ్డు వేయించిరి. ఆ సందర్భములో గ్రామస్థులు లేబరు బళ్లపూర్వకముగ సహాయము గావించినారనియు నయ్యది ప్రెసిడెంటుగారు జమతేదవియు, నని యభిప్రాయపడి శ్రీయుత పల్లి కార్జునాచారిగారు పోలీసు విచారణ నిమిత్తం పంపియుండిరి. ఈ సమయములో ప్రెసిడెంటున కెదురుపార్టీవారు, పదరులోడ్డు కంట్రాక్టరులతో ఎకీభవించి వారు జేసిన పిలు ముద్రలు తమవి గావనిపించిరి. ఈ పరిస్థితులలో బోర్డుతాలూకు బండ్లసొమ్ము ప్రెసిడెంటుగారి కస్టజిలోనుంచుటయు, నయ్యది, సంవత్సరాన్నరకు కంట్రాక్టరుల కిప్పించుటయు జరిగియుండెను.

శ్రీలోకల్ బోర్డులయిన్‌స్పెక్టరువారి పెర్సనల్ అసిస్టెంటు అనుమానించిన యంశముపై తాడేపల్లిగూడెం పోలీసువారు సుమారు రాత్రి మాసములు విచారణగావించి తుదకు తమకు ప్రెసిడెంటుపై కేసు పెట్టుటకు యెట్టి ఋజువు లేదనియు, యెంతమాత్రము ద్రవ్యాపహరణము గావింపబడలేదనియు, అంతయు, కేవలం కార్టీ మూలకముగ హడావిడి గావింపబడెననియు, మొదలగు సంగతులలో తమ అభిప్రాయం పబు ఇన్స్పెక్టరుగారు పంపినటుల రూఢిగ తెలియుచున్నది. అయితే వ్రేలిముద్రల నిరాకరణము గురించి, కంట్రాక్టరులు ప్రెసిడెంటుగారిని దగా చేసినందులకుగాను వారలపై తమ చర్యగైకొనుటకు ప్రెసిడెంటుగారు ప్రయత్నం గావించుచున్నటులు తెలియుచున్నది.

ఇంతకును మొత్తముమీద పార్టీలు గ్రామములో పంచాయితీ బోర్డుల నిర్వహించుట బహు కష్టము. (ఒ. వి.)

ములికిపురం

(స్వకీయవిలేఖరి)

కేపల్లె, జూన్ 30:—

పై కార్యనిర్వహకపు ఎన్నికలు దినితాలూకా జమీన్ రైతు స్థాయిసంఘము సమావేశమై యీ దినమువారిని కార్యనిర్వాహకమునకు ఎన్నుకొనిరి.

శ్రీయుతులు కామినేని వెంకటస్వామిగారు అధ్యక్షులు.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, ప్రధానకార్యదర్శి.
కొర్రపాటి రాజేశ్వరరావు, ఉద్యోగకార్యదర్శి.
కరా కోటీశ్వరరావు, సంచారకార్యదర్శి.
కొల్లి వెంకటరత్నం.
,, శేషయ్య.
గొత్తిగొండ అచ్చయ్య.
మాజేటి రాజేశ్వరరావు.
చండ్ర సురవయ్య.
కావూరు కోదండరామయ్య.
కొసరాజు బసవయ్య.
కడ్డి రంగారావు.
గొట్టిపాటి బ్రహ్మయ్య.
రామిరెడ్డి సుబ్బారెడ్డి.
నారగని శోభనాద్రిగార్లు.

బాలగంగాధరతిలక్ పుస్తకభాండాగారము (పెదపులివర్రు)

కేపల్లె, జూన్ 30:—

నూతన సంవత్సరమునకు పెదపులివర్రు బాలగంగాధరతిలక్ పుస్తకభాండాగార పాలకవర్గమునకు శ్రీయుతులు కొసరాజు వెంకటరత్నం చౌదరిగారిని అధ్యక్షులుగాను, దావు యారి వెంకటహనుమంతరావుగారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి.

శ్రీమహేశ్వర మహాయాగము

మహాదేవపట్నములో ప్రారంభమహోత్సవము

శ్రీమహేశ్వర మహాయాగము గత నెల 30 వ తేది ప్రాతఃకాలమున అతి వైభవముగా ప్రారంభింపబడియె. అర్చనాదు

దక్షిణ హిందూదేశమున పరిశ్రమల అభివృద్ధి

అంత వెనుకపడుటకు కారణములు

సి. ఎస్. రంగస్వామిగారి విమర్శలు

నూతన సౌకర్యములు విద్యావంతుల కర్తవ్యము

మదరాసు, జూలై 2:—

"ఇండియన్ పైనాన్సు" పత్రికా సంపాదకులగు ఎస్, రంగస్వామిగారు నిన్నసాయంత్రము అర్థశాస్త్రాభిమానుల సమాజమువారి యాజమాన్యమున సెనెటు భవనమున నుపన్యసించుచు, ఇంతవరకును, ఇతరరాష్ట్రములు పరిశ్రమల నభివృద్ధి పరచుకొని సంపదలతో తుల తూగుచుండగా చెన్నరాష్ట్రము మాత్రమంత వెనుకబడి యుండుటకుగల కారణములను చర్చించి, ఇకముందువిద్యావంతుల కర్తవ్యమునుగురించి హెచ్చరించిరి. రా. బ. కె. వి. రంగస్వామయ్యంగారు రచ్చకెక్కుత వహించిరి.

రంగస్వామిగారు ప్రారంభించుచు మదరాసు రాష్ట్రము తన ఆర్థికస్థితిని గురించి వగవనక్కర లేదనిరి. ఇటివల కాలములన్నను, చెన్నరాజధానికి మంచిదశ రానున్నది. ఆ ఆశాసంకేతమును ప్రకటించుటకుగాను తాత్కాలికోపన్యాస మొనర్చుట కంగీకరించెను. ఈసందర్భమున చెన్నరాష్ట్రవాసులను కొన్ని విషయముల గురించి హెచ్చరించుట గూడ అవసరమనిరి. ఇంతవరకును, ఇతరరాష్ట్రము లన్నియు ప్రకృతిసంపద నుపయోగించుకొని పరిశ్రమల నభివృద్ధిపరచుకొని, సంపదలతో తులతూగుచుండగా చెన్నరాష్ట్రముమాత్రము వెనుకబడియున్నది. బెంగాలునందు జనుపనార మొదలుపరిశ్రమలు గలవు. బీహారురాష్ట్రము ఇనుపగనుల నుపయోగములోనికి దెచ్చి గొప్ప పరిశ్రమను నిర్మించెను. సంయుక్త పరగణాలలో ఖనిజసంపద అంతగా లేకున్నను, బట్టలయంత్రాలయములు, నూనెయంత్రాలయముల మొదలగు వానిని నేర్పరచి ప్రోత్సహించెను. బొంబాయివిషయ మిక చెప్పనేయక్కరలేదు. పరిశ్రమల విషయమున బొంబాయిరాష్ట్రి మితరరాష్ట్రములన్నిటిని తలదన్నుచున్నది. బొంబాయి మిల్లు లుపయోగించు ప్రత్తిలో చాలభాగము దినమతిసరకు, అందు కొంతభాగ మీరాష్ట్రమునుండి ఎగుమతి యగుచున్నది. మనము ప్రత్తి నెగుమతిచేసి, బట్టల తెప్పించుకొనుచున్నాము. చెన్నరాష్ట్రమున కంటె బొంబయిలో బట్టలపరిశ్రమ కెక్కుడు పనుపాయములు గల వని చెప్పజాలరు. సమీపమున నున్న మైసూరునుండ ఉక్కు మొదలగు పరిశ్రమల స్థాపించి ముందునకు వచ్చుచున్నది. ఇట్టి సందర్భములో మదరాసు రాష్ట్రము మాత్రము వెనుకబడియుండుటకు కారణమేమి?

ఆప్రశ్నకు సమాధాన మొసగుచు ఉపన్యాసములో తమకు దోచిన కొన్నికారణముల నుదహరించి చర్చించిరి. అందుకు ముఖ్యకారణము, ఇతర రాష్ట్రములందు గల అనుకూలపరిస్థితు లీరాష్ట్రమున లేకపోవుట, పరిశ్రమలకు ముఖ్యముగ కావలసిన ముడిపదార్థము రాతకసిబొగ్గు. అది ఈ రాష్ట్రమున లేదు. బెంగాలులో రు 3 టకు లభించు బొగ్గున కీ రాష్ట్రమున రు 20 లాగ నవలెను. యంత్రముల నడపుట కవసరమగు నీ పదార్థము చౌకగా లభింపనిచో పరిశ్రమ లభివృద్ధి చెందజాలవు. చెన్నరాష్ట్రమున పెట్టుబడికి తగినంత ధనము సులభ్యము గాకపోవుట రెండవ కారణము. ఈరాష్ట్రమున ధనము లేదనుట నిజము గాదు. కావలసినంత ధనమున్నదే కాని, పారిశ్రామికులు లాభధనము నుపయోగములోనికి దెచ్చుకొనుట లేదు. ఈ రాష్ట్రమందలి విద్యాధికులు, గుమాస్తా పనులకును, ఉద్యోగములకును పరుగులెత్తుచున్నారే గాని, పారిశ్రామిక జీవితముపై నేవిధమగు నభిలాషను గన్పరుచుట లేదు. ఇది మరియొక కారణము. మన యువకులు కోరునది, నిరపాయమగు నుద్యోగము. నికరమగు రాబడి. వీని కొరకెంతదూరమైన జనెదరు. ఎంత స్వల్పవేతనమైన నంగీకరింతురు. అంతియగాని ధైర్యసాహసములతో స్వతంత్రవృత్తుల నవలంబించుట కంగీకరింపరు. ఇతరరాష్ట్రములలో కొన్నిటి కున్న సైర్గికపనుపాయములు చెన్నరాష్ట్రమునకు లేకుండుట, నాల్గవకారణము. కలకత్తానగరము భారతదేశ రాజధానిగ నున్నపుడు, అనేక పనుపాయములను, ఆర్థికలాభములను పొందగలిగెను. ఇపుడాలాభములను పంజాబు రాష్ట్రి మనుభవించుచున్నది. సైనికశాఖద్వారా, సైనిక వ్యయమున దాదాపు సగభాగము పంజాబు రాష్ట్రమును చేరుచున్నది. అదిగాక మిలిటరీ కంట్రాక్టులు, వగైరాలన్నియు పంజాబురాష్ట్రి లభించుచున్నవి. చెన్నరాష్ట్రము, మొదటినుండియు గూడ రాజధానికి దూరమే. ఇక బొంబాయి, పాశ్చాత్యదేశములకు సమీపస్థమగు రేవుపట్టణ మగుటచే అచట వాణిజ్యము, పరిశ్రమలు విపరీతముగ నభివృద్ధి చెందుచున్నవి. అందుచే అచటి ప్రజలకు వ్యాపారవిషయములందు మంచి దక్షత మొదలైన గుణము లేర్పడుచున్నవి. ఇతరప్రాంతములవారికిగల అనుకూలపరిస్థితులివి. చెన్నరాష్ట్రము పరిశ్రమికముగ ముందంజవేయజాలకుండుటకిచటి ప్రజల చిత్తప్రవృత్తియందుగూడ నొకలోపముగలదు. తాము ధైర్యంగపరిశ్రమల నెలకొల్పి నిర్వహింపలేరు పరిగడా? తమలో ఎవరైన ప్రారంభించి దైవవశమున నష్టపడిన యెడల ఆతనికి సహాయమొనర్చుటకు మారు పరిశీలించి అల్లరిచేసెదరు. చెన్నరాష్ట్రము పారిశ్రామిక విషయములయందింత వెనుకబడియుండుటకు ముఖ్యకారణము లివి.

ఉపన్యాసకులు తరువాత నింకను ప్రసంగించుచు, తాము దలపెట్టిన అనుకూలపరిస్థితులు చాలవరకు మారుచున్నవనియు, అందుచే, అచిరకాలములోనే, చెన్నరాష్ట్రమున పరిశ్రమలు బాగుగ నభివృద్ధిపొందుననిఆశింపవచ్చునని. ఇటీవల నీరాష్ట్రమున స్థాపింపబడిన పైకారామొదలగు హైడ్రోఎలెక్ట్రికుస్కీములవలన విద్యుచ్ఛక్తిని తయారు చేయుటకు ప్రారంభింపబడుచున్న ఇతరస్కీములవలనను, పరిస్థితులు పూర్తిగ మారెను. కొలది వత్సరములలోనే రాష్ట్రమం దన్నిప్రాంతములలోను ఎలెక్ట్రికు స్కీముల నేర్పరుపవచ్చును. యంత్రముల నడపుకొనుటకు చవుకగా విద్యుచ్ఛక్తి లభించుటతో పారిశ్రామికాభివృద్ధికిగల ప్రబలమగు నాటంకము తొలగిపోవును. ఇటీవల రిజర్వుబ్యాంకువాటాలకీ రాష్ట్రమున కావలసినదానికంటె చాల హెచ్చుదరఖాస్తులు వచ్చెను. దీనిని బట్టి లాభకరమగు వ్యాపారమైనచో పెట్టుబడిచేయుటకు మనరాష్ట్రియు లేమాత్రమును వెనుకాడరని దెలియవచ్చును. ప్రజలకు విశ్వాసకరమగు కార్యనిర్వాహకవర్గమున్నయెడల ఎట్టిశ్రోత్త పరిశ్రమకైనను ప్రజలు పెట్టుబడిచేసెదరు. ఇటీవల నీ రాష్ట్రమున స్థాపింపబడుచున్న అసంఖ్యాకములగు చిన్నచిన్న బ్యాంకులును, భీమాకంపెనీలును గూడ ఇందుకు నిదర్శనము. వాసికవసరమగు పెట్టుబడియంతయు ప్రజలలోనుండివచ్చినది. విద్యావంతులలోగూడ వ్యాపారవృత్తిపై నిటీవల కొంతయభిమాన మేర్పడుచున్నది. బ్రాహ్మణేతరోద్యమమువలన ఈ రాష్ట్రమునందలి విద్యావంతులగు బ్రాహ్మణులనేకులు ఉద్యోగములులభింపక ఇతరరాష్ట్రములకు వలసబోయి, అచ్చట పారిశ్రామిక సంస్థలలో పనికి కుదరికొనవలసి వచ్చినది. వారచట వాణిజ్యవిషయము లందును, పరిశ్రమలనిర్వహణమునందును మంచి అనుభవమును సంపాదించి పేరు ప్రసిద్ధుల సంపాదించుచున్నారు. ఈవిధముగ విద్యావంతులలో పారిశ్రామికవృత్తుల యెడల అభిమానము కుదురుచున్నది. రాష్ట్రి పారిశ్రామికాభివృద్ధి కింతవరకును ఆటంకముగనున్న చిత్తప్రవృత్తి పూర్తిగ మారిపోయెను.

పిమ్మట నుపన్యాసకు లీరాష్ట్రమున లాభకరముగ స్థాపింపదగిన పరిశ్రమల గురించియు, వానికి గల ప్రత్యేకానుకూల పరిస్థితులగురించియు ముచ్చటించిరి. అట్టి పరిశ్రమలలో ముఖ్యమైనది బట్టల పరిశ్రమ. చెన్నరాష్ట్రమున ఉత్పత్తియగు మేలురకముప్రత్తి, ఇతర రాష్ట్రములం దెచటను ఉత్పత్తిజేయబడుట లేదు. బొంబయి మిల్లులవారే దీనిని విశేషముగ కొనుచున్నారు. అహమదాబాదు మిల్లులలో తయారగు బట్టయందు చాలభాగమీరాష్ట్రమునకే విక్రయమగుచున్నది. కనుక ఈ పరిశ్రమకు గావలసిన ముడిపదార్థము ను, సరుకును విక్రయించుట కవసరమగు సౌకర్యములునుగూడ ఈరాష్ట్రమున విశేషముగ గలవు. ఇటులనే చెరకుపరిశ్రమయును. మదరాసు రాష్ట్రమున యు 1 కిచెరకుపైరును, దానినుండివచ్చు చక్కెరయు జావాయందు వలెనంత అధికము గాకపోయినను భారతదేశమునందలి ఇతర ప్రాంతములందలి చెరకు ఉత్పత్తికంటె చాలహెచ్చు. నూనెలు, సబ్బులు, చర్మములు, సిమెంటు మొదలగుపరిశ్రమల కీ రాష్ట్రమునగల ప్రత్యేక సౌకర్యములనుగూడ ఉపన్యాసకు లుదహరించిరి. బంగారుధర యిపుడు హెచ్చినదిగనుక, ధర తక్కువగానున్నరోజులలో కదలివేయబడిన బంగారుగనులను తిరిగి త్రవ్వింపవలెననిరి. ముడిపదార్థములు మాత్రమేగాదు. కూలీగూడ ఈరాష్ట్రమున చాలతక్కువ. ఇతరప్రాంతీయులకంటె ఇచ్చటివారు చాలకష్టించి పనిచేసెదరని బొత్తరాహులే అనేకు లంగీకరించిరి. విశాఖపట్నము మొదలగు ప్రాంతములలో స్టీమరు రేవులనేర్పరుచుట వలన ఇదివరకు కంటె శ్రోత్తగా ననేక సౌకర్యములేర్పడెను.

ఉపన్యాసకు లింకను ప్రసంగించుచు, నూతనముగ నేర్పడిన పై సౌకర్యముల నన్నిటిని చెన్నరాష్ట్రియు లుపయోగించు కొనవలెనని హెచ్చరించిరి. ప్రభుత్వమువారనేక పరిశ్రమలకు రక్షణము నొసగుచున్నారు. దానివలన గలుగు వ్యయభారమును మాత్రమే చెన్నరాష్ట్రము వహించుచున్నదే గాని లాభములలో మాత్రము పాల్గొనుచుండుటలేదు. స్వదేశి వస్తువుల యెడల చెన్నరాష్ట్రియులకు మంచి అభిమానముగలదు. స్వదేశి తత్వమును వ్యాపింపచేయుటకు ఇతర రాష్ట్రములలో నిచట శ్రోత్తగా నంతగా ప్రచార మొనర్పవసరములేదు. కనుక ఈ అనుకూల పరిస్థితులను పూర్తిగ నుపయోగించుకొనుటకు ప్రజలును ప్రభుత్వమువారును గూడ గట్టి ప్రయత్నమొనర్పవలెనని ఉపన్యాసకులుద్బోధించిరి.

ఉపన్యాసకులు ముగించుచు, ఇటీవల కొలది మాసములుగాని రాష్ట్రమున నూతనముగ నుద్భవించుచున్న బ్యాంకులగురించియు, భీమాకంపెనీలగురించియు ప్రజలను హెచ్చరించిరి. ఈ రాష్ట్రమున నిజముగ బలమైన భీమాకంపెనీల రెండు మూడుగలవు. దుర్బలమగు భీమాకంపెనీల వలనను, బ్యాంకులవలనను మంచిసంస్థలకుగూడ చిక్కులలతటస్థించకుండ చేయుటకుగాను, ప్రజలును, ప్రభుత్వమువారునుగూడ వెంటనే చర్యదీసికొనవలసి యున్నది. వార్తాపత్రికలు, ప్రతిసంస్థనుగురించియు, దాని ఆర్థికస్థితినిగురించియు, బాగుగ విచారించిగాని ప్రకటనల ప్రచురింపరాదు. ఈ విషయములగురించి విచారణచేయుటకు పత్రికానిర్వాహకులు అనుభవజ్ఞులకొందరనియమించుకొనవలెను. కొన్ని బ్యాంకులు నూటికి 7½ చొ॥నగూడ, డిపాజిటులపై వడ్డీనొసగదమని ప్రకటించుచున్నవి. ఆశాపరులగు ప్రజలు తమ ధనము నాబ్యాంకులలోవేసి తమసర్వస్వమును గోల్పోవుచున్నారు. ప్రజలలో అవిశ్వాసము వ్యాపింపకుండ చేయుటకుగాను పారిశ్రామికసంస్థల నిర్వాహకులుగూడ తమ ఆశలకొంతపరిమితుల నేర్పరచుకొనవలెను. వాటాదారులనుండి సొమ్ము నవసూలు చేసినపిమ్మట, ఆసంస్థ అంతయు తమ స్వంతముగ పరిగణించుకొనరాదు. మా నేజింగు ఏజంటులు, తమ పరిపాలన క్రిందకు వచ్చిన సంస్థలను దిగమ్రింగుటకు ప్రవర్తింపరాదు. అట్టి చర్యలు సాధ్యముగాకుండ చేయుటకు ప్రభుత్వమువారు అవసరమగు చట్టనిర్మాణ మొనర్పవలెను అని ఉపన్యాసకులు నుడివిరి.

ఉపన్యాసానంతరము సభ్యులలో కొందరడిగిన ప్రశ్నలకు రంగస్వామిగారు ప్రత్యుత్తర మొసగుచు, రాష్ట్రియప్రభుత్వములు గావించిన, పరిశ్రమల ఆర్థిక సహాయచట్టములు నిష్ప్రయోజకములనియు, వానివలన పరిశ్రమ లేమాత్రమును అభివృద్ధి పొందుటకు వీలులేదనియు, పరిశ్రమల ప్రోత్సహించుట కవలంభింపవలసిన పద్ధతులే వేరనియు నుడివిరి.

అధ్యక్షుడు

అధ్యక్షులుసభను ముగించుచు, చిన్నచిన్న బ్యాంకులుగూడ చాల ఉపయోగకరమగు సేవ చేయుచున్నవనియు, ధనాపహరణ మొనర్చు నుద్దేశముతో స్థాపింపబడు బ్యాంకులు చాల తక్కువనియు, అచిన్నబ్యాంకులు 7¾ చొ॥ వడ్డీకి తీసికొని 15, 18 చొప్పున వడ్డీ కిచ్చుచున్నపుడు, అనిదివాలా దీయవలసిన అవసరము గన్పింపదనియు, వానివలన గలుగుచెరుపు గన్పింపదనియు లేనిచో, సామాన్యులకు ఋణములనొసగు సంస్థలుండ వనియు నుడివిరి. దొంగ ప్రకటనల నిరోధించుటలోను అట్టి సంస్థల రహస్యమును బయటపెట్టుటలోను దేశభాషా పత్రికలు, ఆంగ్లదేశములందలి పత్రికల కంటె చాలధైర్యమును గన్పరచు చున్నవనియు, పత్రికల కీవిషయమున శ్రోత్తగా ధర్మబోధ యొనర్పవలసిన యవసరము గన్పింపదనిరి.

ఇంగ్లాండులో భారతీయ విద్యార్థుల సద్వర్తనము

లండను నగర విద్యాశాఖ హైకమీషనరు కార్యదర్శి చాల ప్రశంసించుట

సిమ్లా, జూలై 1:—

లండను విద్యాశాఖ 1933-34 నివేదిక యిపుడు ప్రకటింపబడెను. ఆశాఖా కమీషనరుకు కార్యదర్శియగు థామసు క్వయిలుగారు ఇంగ్లాండులోని భారత విద్యార్థుల సత్ప్రవర్తనమును చాల ప్రశంసించుచు దీనిలో వ్రాసిరి.

ఇంగ్లాండులో భారత విద్యార్థుల సద్వర్తనము మిక్కిలి ప్రశంసనీయముగా నున్నది. ఇందులకు అన్ని దేశముల వారును గూడ గర్వపడదగును. సారస్వత విద్య నభ్యసించువారిలోను వృత్తి విద్యనభ్యసించువారిలోను భారతీయులు పాశ్చాత్యుల కేవిషయమునను తీసిపోరు.

"1933 అక్టోబరు నెలలో విద్యాబోధనము ప్రారంభమైనది. 610 మంది విద్యార్థులుగా చేరగోరిరి. దరఖాస్తులను పంపిరి, 454 మందికి మాత్రమే విశ్వవిద్యాలయము కళాశాలలు విద్యాసంస్థలున్నగువాటిలో స్థలమున్నది.

ఇండియను సివిలుసర్వీసుపరీక్ష మున్నగు పరీక్షలకు ట్యూటరులకు 121 సిఫారుసుపత్రికలు వచ్చినవి. 1934 లో లండనులో జరిగిన యిండియను సివిలుసర్వీసు పరీక్షలో 13 మంది భారతీయులలోను యేడుగురికి విద్యాశాఖవారు ట్యూటరులను సమకూర్చిరి.

అకాడమికు సంవత్సరములో ఇంగ్లాండులో విశ్వవిద్యాలయములలోను కళాశాలలలోను 1325 మంది భారతీయ విద్యార్థులుండిరి. వారిలో 1258 మంది పురుషులు 67 మంది స్త్రీలు. వైద్యకళాశాలలో 400 మంది పూర్తికాలపు భారతీయ విద్యార్థులుండిరి. 210 మంది ఎంజనీరింగు టెక్నాలజీ కళాశాలలోను 200 మంది సారస్వత న్యాయశాస్త్ర విద్యా కళాశాలలలోను, 120 మంది వాణిజ్య ఆర్థిక కళాశాలలలోను 120 మంది సయన్సుకళాశాలలోను చదువుచుండిరి.

1933-34 లో లండను యూనివర్సిటీ వైద్యపాఠశాలలలో 200 మంది భారతీయులు చదువుచుండిరి. భారతీయులలో మిక్కిలి హెచ్చుమంది యీదేశమునకువచ్చి వైద్యపరీక్షల చదువుచుందురు. విద్యార్థులసంఖ్య మిక్కిలి హెచ్చుగా నుండుటచే ప్రవేశము దొరకక చాలమందికి ఆశాభంగము కలుగుచున్నది గాని మండలములలోని పాఠశాలలలో వీరి కావిషయములను బోధించుచున్నారు.

ఇంజనీరింగు టెక్నాలజీలలో పనిచేయు పద్ధతిని 236 మంది నేర్చుకొన గోరిరి, 125 మందికి అవకాశము కలుగజేయబడెను. 19 మంది దరఖాస్తులను వదలుకొని, 7 గురు జీతములను చెల్లింపజాలకపోయిరి. 41 మంది విషయము ఆలోచనలో నున్నది. 20 మందికి అవకాశము లేకపోయినది. ఈరీతిగా ప్రాక్టికలు లేయినింగును బడయగోరినవారు తమకు లభించిన అవకాశములను పూర్తిగా నుపయోగించుకొని వారి నంగీకరించిన పర్యులకు అధికముగ సంతృప్తిని కలుగజేసిరి.

ఇండియానుండి యింతమంది యువజనులు విద్యాభ్యాసము కొరకు ఇంగ్లాండుకు వచ్చుట యిపుడు గూడ నవసరమా? ఇంగ్లాండులో చాలమంది విద్యార్థులున్నారు. పైగా 2000 మందికి తక్కువ కాకుండ భారతీయ విద్యార్థులు అమెరికా సంయుక్త రాష్ట్రములలోను, అయిరోపాఖండమునందును విశ్వవిద్యాలయములలో చదువుచున్నారు. ప్రతిసంవత్సరమును కనీసము 2000 మంది భారతీయయువకులు స్వదేశమును వదలి విదేశములకు పోవుచున్నారు. యూనివర్సిటీలలోనే నుంచినవడికగాని, దుర్నడతగాని సులభముగా పట్టుబడునుగాన నిట్టితరుణమున తలిదండ్రులు మొదలైన పెద్దల పరిశీలనను భాగ్యవసరము. అట్టి పరిశీలనకొన్ని యేండ్లపాటు ఈ యువకులకు నిట్టి ముఖ్యవయములలో లభించకుండపోవుచున్నది. వీరిలో పరీక్షలలో మిక్కిలి ప్రశంసనీయముగా నెగ్గినవారిలో చాలమందికి గూడ వారు మరల యిండియాకు వెళ్లిన పిమ్మట ఉద్యోగములు లభించుటలేదు. ఇండియాలోను విదేశములలోనుచదివి అర్హతలను బడసినవారి కందరికిని యుద్యోగములను సమకూర్చుటనుగూర్చి భారత దేశము లిపుడు ముఖ్యముగా నాలోచింపవలసియున్నది. ఇది చాల ముఖ్యమైన విషయము. భారతీయ విద్యార్థులు ఉన్నత విద్య నభ్యసించుటకు విదేశములకు పోనవసరము లేకుండచేయుటకు ఇండియాలోని విశ్వవిద్యాలయముల వారు ఉన్నత విద్యను బోధించుట కేర్పాటుచేయుచున్నారు. ప్రత్యేక పరిస్థితులలో తప్ప సాధారణముగా భారతీయ విద్యార్థులు విద్యాభ్యాసము నిమిత్తము విదేశములకు పోరాదు. ఆను భావము ప్రజలలో చాల అధికముగా కలుగవలెను. అని యీ నివేదికలో నున్నది.

"తమ పుత్రులను పుత్రికలను విద్యాభ్యాసము నిమిత్తము విదేశమునకు పంపగోరువారు ముందుగా కావలసిన ధనమునంతను సమకూర్చి లోనిపిమ్మటనే దీనిని గూర్చి యోజింపవలెను. ఈసంవత్సరము 23 మందిని నేను తిరిగి పంపివేయవలసివచ్చినది. 57 మంది ఇండియను స్టూడెంట్సులోను ఘుడుకమిటీవారు ధనసహాయము చేసిరి. అని విద్యాశాఖా కమీషనరు వ్రాసెను.

(అ. ప్రె.)

రాజప్రతినిధిగారు క్వెట్టా కేగుట

సిమ్లా, జూలై 1:—

రాజప్రతినిధిగారును, విల్లింగ్డను ప్రభ్వీగారును, మిలిటరీ సెక్రటరీ కర్నలు ఏ. హెచ్. మూయిర్, సర్జన్ లెఫ్టినెంటుకర్నల్ రాస్ స్టీవర్టు, అసిస్టాంటు అంతరంగిక కార్యదర్శి సి. డ్యూక్, సేనానులు. యఫ్. యఫ్. పియర్సన్, ఎ. సి. స్టోకరుగార్లచే పరిష్టింపబడి నేటి మధ్యాహ్నమున లాహోరునకు వెళ్లిరి. (అ. ప్రె.)

రావల్పిండి కమిషనరు మరణము

సిమ్లా, జూలై 1:—

అంత్ర ప్రదాహరోగమునకై ఆపరేషను చేసిన వెనుక, రావల్పిండి డివిజనుకు కమిషనరగు జే. ఏ. ఫర్గూసన్‌గారు నిన్న మరణించిరి. ఇటీవలనే ప్రకటింపబడిన బిరుదుల పట్టీలో వీరికి సి. ఐ. ఇ. బిరుదు యివ్వబడినట్లు ప్రకటింపబడి యుండెను. రావల్పిండిలో వీరు డిప్యూటీ కమిషనరు కాని అట్టాక్ డిప్యూటీ కమిషనరు మాక్నాబ్‌గారు కమిషనరు పనికి చార్జీ పుచ్చుకొను వరకు వీరు కమిషనరుగ నియమింపబడిరి. (అ. ప్రె.)

రాజేంద్రుని కార్యక్రమము

లాహోరు జూలై 1:—

కాంగ్రెసు అధ్యక్షులగు బాబు రాజేంద్రప్రసాదుగారి కార్యక్రమము చాల పరిపూర్ణతగలిగినదిగా నున్నది. వీరుచాల ప్రయాణము చేయవలసి యున్నది. గుజరాత్వాలా, అమృతసరములలో, వీరి కార్యక్రమము యిట్లుండుగలదు. ఉదయమున 7 గంటలకు వచ్చిచేరుట, 7-30 గంటలకు బహిరంగ సభయం దుపన్యసించుట, 8-30 గంటల మొదలు 10 గంటలవరకు యికర యేర్పాట్లను చేయుట, 10-30 లేక 11 గంటలకు ప్రయాణ మగుట ఫిల్లాయూరులో అర్ధగంటసేపుండుదురు. ఖన్నాలో ఒకగంట కాలము అగుదురు.

జూన్ నెల 29 వ తేదిన షెయిఖు పురము, లయల్పూరు, జరన్వాలాలకేగి తిరిగి లాహోరుకు చేరు కార్యక్రమమును నెరవేర్చుటలో బాబు రాజేంద్రప్రసాదుగారు మధ్యాహ్నము 2 గంటలప్పుడు ఎల్లటి ఎండలో ప్రయాణము చేయవలసి వచ్చెను. కాంగ్రెసు ప్రెసిడెంటుకు యింపుమూలమున చాల క్రూరత్వము జూపబడినట్లు కొందరు కాంగ్రెసు ప్రముఖులు భావించుచున్నారు. జాతీయ వారము సందర్భమున కాంగ్రెసు అధ్యక్షుడు పంజాబునకు వచ్చియుండినపుడు చాల స్వల్ప కార్యక్రమమును జరుప ప్రయత్నించి జబ్బుపడి యేదియు చేయజాలకపోయిన పంగతి పాఠకులకు తెలియని అంశముగాదు. (అ. ప్రె. స్పె.)

అనేకులు యీసెట్టును కొని విని ఆనందించుచున్నారు.

మీరుకూడ నేడే దీనిని ఆనందింపుడు.

SREE RAMA PADUKA

శ్రీరామ పాదుకా

BY

DIAMOND DRAMATISTS

ISSUED BY

SUN RECORD COMPANY

COCANADA

అహల్య

మిస్. శ్రీరంజని అహల్యాపాత్రమునందు పాల్గొన్నది.

మీదగ్గర వ్యాపారస్తునియొద్ద యీసెట్టును కొని ఆనందింపుడు.

ఒక కావలివాని అకస్మాన్మరణము

ప్రమాదవశమున యస్. జేమ్సు కాల్చిన తుపాకితో కొట్టబడెననుట

పూనా, జూలై 1:—

హడప్సార్ గ్రామము సమీపమునున్న ఒక చెరకుతోటలో ఒక పందిదాగెను. ఆతోటలో నుండి దానిని వెలికి తోలుటకు యేబదిమంది కావలివారు నియమింపబడియుండిరి. నిన్న మధ్యాహ్నము ఆపంది, కిడ్ జేమ్సు బోయగారి సోదరుడగు యస్. జేమ్సుగారి కడ్డముగ పరుగిడెను. అతడు దానిని కొట్టుటకు కాల్చిన తుపాకికుండు పొరబాటున జగ్గి తాతియా అను కావలివానికి హృదయమువద్ద తాకినందున వెంటనే ఆ కావలివాడు మరణించెనని తెలుపబడుచున్నది. (అ. ప్రె.)

నాటుపడవ తలక్రిందులగుట

దోసపండ్లను అమ్మబోయి ప్రాణములను పోగొట్టుకొనుట

కరాచి, జూలయి 1:—

గిడూబందరునుండి సలుపదినుండి తురకరైతులు తమ దోసపండ్లను విక్రయించు కొనుటకై జిబ్రక్ అను చోటికి నాటుపడవలో సింధునదియందు పోవుచుండగా వెనుగాలి వీచెననియు, నదీజలప్రవాహమున తలక్రిందు లైనదనియు, నలుగురిజాడలే తెలియవున్నదనియు, మిగిలినవారు ఆపడవ అంచులను పట్టుకొని యీదుచూ ఒడ్డుకు చేరగలిగిరనియు నిచ్చటికి వార్తలు వచ్చినవి. (అ. ప్రె.)

హరిజన బాలుర వసతిగృహములు

తూర్పుకృష్ణాజిల్లా హరిజన సేవక సంఘము తరఫున 3-7-35 సాయంకాలం 5 గంటలకు గుడివాడ సేవాసదనభవనములో హరిజన బాలుర వసతిగృహము శ్రీ మాగంటి బాపినీడుగారిచే తెరువబడును.

మరంగంటి శేషాచార్యులు,
అధ్యక్షుడు.

వీరపనేని గోపాలకృష్ణయ్యచౌదరి,
కార్యదర్శి.

నావలో దోపిడి

ప్రయాణీకులవలె వచ్చిన దొంగలు రూ॥ 6700 లను అపహరించుట

రంగూను, జూలై 2:—

నిన్న పేపవజామున వాకిమా అనుచోట ఒక నావలోనికి ఆర్గురు ప్రయాణీకులు ఎక్కిరి. దానిలో యిరువదిమంది ప్రయాణము చేయుచుండిరి. కైవిగాటు గ్రామము సమీపమునకు ఆ నావ వచ్చినపుడు ఆ ఆర్గురు ప్రయాణీకులు ఆయుధములతోకూడ నావ అధికారులపైబడి వారివద్ద నుండిన రూ॥ 6700 లను సంగ్రహించుకొనిరి. తరువాత నావను ఒడ్డునకు గొనిపోవుడని వారాజ్ఞాపించిరి గాని నావ అధికారులట్లుచేయకుండిరి. పిదప దొంగలలో నొకడు నావను నడుపువానిని చాపగొట్టుటచే అతడు నావను గట్టునకు చేర్చెను ఆ దొంగలు అచ్చట దిగి పారిపోయిరి. వారాస్థానను బర్మీయులని తెలుప బడుచున్నది. (అ. ప్రె. స్పె.)

రాజప్రతినిధిగారి పర్యటనవివరము

కరాచి, జూలై 1:—

రాజప్రతినిధిగారును వారి అనుచరబృందమును జూలై 6 వ తేదిని క్వెట్టానుండి యిచ్చటికి కరుదెంచగలరు. దారిలో నున్న షికారిపూరిలో రాజప్రతినిధిగారు కొన్ని గంటలకాలము నిలువగలరు. వచ్చువారందరును కరాచిలో వారి ప్రత్యేకపు రైలుబండిలోనే నిడిది చేయగలరు. ఈ సందర్భమున కంటోన్మెంటు స్టేషనువద్ద విశాలమైన పందిరి వేయబడుచున్నది. రాజప్రతినిధిగారు సివిల్ అనుపత్రి, లేడీ డఫరిన్ అనుపత్రి, హోడీ గుడారము, గుజరాతి అనుపత్రులు మొదలగు వానిని సందర్శింపగలరు. సర్ గులాం హుసేన్ హిదాయతుల్లాగారు రాజప్రతినిధిగారికి కరాచి క్లబ్బులో విందొసగెదరు. క్వెట్టావిషయములు సందర్భమున ఆసెంబ్లీలో సభ్యులగు హిందువులకును మహమ్మదీయులకును రాజప్రతినిధిగారు సందర్శన మిచ్చెదరు. (అ. ప్రె)

తామర తైలము

3 పూటలలో ఎటువంటి తామరనైనను రూపుమాపును. వెల స్వల్పము.

అమృతాంజనం డిపో, మద్రాసు

చేపల్లి చందాదారుల కొక విజ్ఞప్తి

మా దిన, వార ఆంధ్రపత్రికలను, భారతి మాసపత్రికలను చందాదారుల కందజేయుటకును, వారివద్ద చందాలను వసూలు చేయుటకును శ్రీయుత పట్టిసపు సూర్యనారాయణమూర్తిగారి స్థానే శ్రీయుత దువ్వూరి లక్ష్మీనారాయణపంతులుగారిని 1-7-35 నుండి మా ఏజంటుగా నియమించినారము గాన చందాదారు లందరు వారికి చందాలను క్రమముగ చెల్లించి పత్రికలను వారి ద్వారా స్వీకరింప గోరెదము.

* * *

రామచంద్రపురం చందాదారుల కొక విజ్ఞప్తి

మా దిన, వార ఆంధ్ర పత్రికలను, భారతి మాసపత్రికలను చందాదారుల కందజేయుటకున్ను, వారివద్దచందాలను వసూలు చేయుటకును శ్రీయుత పట్టిసపు సూర్యనారాయణమూర్తిగారి స్థానే శ్రీయుత దువ్వూరి లక్ష్మీనారాయణపంతులుగారిని 1-7-35 నుండి మా ఏజంటుగా నియమించినారము గాన చందాదారు లందరు వారికి చందాలను క్రమముగ చెల్లించి పత్రికలను వారి ద్వారా స్వీకరింప గోరెదము.

వ్యవస్థాపకుడు.

వార్తావళి

జాతీయవార్తలు

ఇండియాబిల్లు ప్రభువులసభలో చర్చింపబడినపుడు అధినివేశ స్వత్వము సవరణ నిరాకరింపబడెను 5
ఆంధ్రదేశ కాంగ్రెసుసంఘముల ఎన్నికలు 10
విదేశములందు భారతీయవిద్యార్థుల గూర్చి హైకమిషనరు కార్యదర్శి ప్రకటన 3

విదేశవార్తలు

కామన్సుసభలో ఈడెనుగారు తాము ఇటలీకి నూచించిన షరతులను దెల్పిరి. 4
అమెరికా కాంగ్రెసు అధ్యక్షుని తీర్మానమును నిరాకరించెను. 5
వ్యాయామక్రీడలు 6
స్థానికవార్తలు 6

ఆంధ్రపత్రిక

1935 వ సం॥ జూలైనెల 2 వ తేది

మంగళవారము

గ్రామపరిశ్రమలతత్త్వము

గాంధిమహాత్ముడు రాజకీయముల నుండి విరమించినప్పటి నుండియును గ్రామపరిశ్రమలతత్త్వమును గూర్చియు, హరిజనసమస్యను గూర్చియు తీవ్రముగ పరిశ్రమ జేయుచున్నటుల యాయన వ్రాతలను మాటలను గమనించుచున్న వారికి దెలుసుకొనగలరు. రాటము, ఖద్దరు వచ్చిన క్రొత్తరోజులలో నందలి యార్థికమును గూర్చి యెంత జెప్పి యెంత వ్రాసి యుండి రో 'యంగు ఇండియా' చదవినవారికే దెలియును. ఇపుడు 'హరిజన' పత్రిక నిర్మాణకార్యక్రమమును ప్రధానోముఖముగ ప్రచారము జేయుచున్నది. వారము వారమును గ్రామపారిశుద్ధ్యము, 'పరిశ్రమలు' హరిజనోద్ధరణము, మద్యనిషేధము, హిందూమహమ్మదీయమైత్రి మున్నగు విషయము లన్నియు నందు జర్చింపబడుచున్నవి. ఆ చర్చలును సంశయాత్ములకు తగిన సమాధానముల నొసంగగలవు.

ఈవారము ప్రచురింపబడిన 'హరిజన' పత్రికయందు తిండికై కష్టబడు ధర్మమునుగూర్చి గాంధీజీ ప్రధానవ్యాసమునువ్రాసిరి. అయ్యది గ్రామపరిశ్రమల మూలసూత్రమును వివరించుచున్నది. మానవుడై పుట్టినపుడు దాను ఉదరపోషణము జేసికొనుట కితరులపై నాధారపడకుండ స్వయముగ కష్టపడి సంపాదించుకొని తినునపుడు గల్గు నానందము అనుభవైకవేద్యమనుటకు సందియము లేదు. విస్తరలోని కన్నము రావలెనన్న కష్టపడవలసినవా రెందరో యున్నను సంబారములు జేరుటకు వలయు ధనము సమకూరు టెట్లు అను సమస్య చాల బాధించుచున్నది. ధనసంపాదనమన యీ వ్యాసమున మహాత్ముడు కేవలము పొట్టకూటికి గావలసిన డబ్బుల సంపాదనమునే యుద్దేశించి యున్నాడు. మానసికముగ గష్టబడి చేయు ధనార్జనమును లెక్కగొనుటలేదు. నిత్యమును పొట్టకూటికి శరీరకష్టమును వలయునంత జేయువలెను. "అందరును అందులకు గష్టబడినపుడు అందరకును గావలసినంత యాహారమును వ్యవధియు నుండును. అపుడు జనసంఖ్య మిక్కుటమైనదనికాని, రోగము లనిగాని, దుఃఖమనిగాని యనుకొనుట కనకాశముండదు." అని మహాత్ముడు వ్రాయుచు యిందలి కష్టమును గుర్తించినాడు. కాని భగవద్గీతలో జెప్పినటుల 'త్యాగమునందే సుఖముగలదు' అను తత్త్వమును ఆధారము జేసికొని ప్రతి మానవుడును దన ఉదరపోషణమునకు నిత్యమును శరీరకష్టమును జేసి సంపాదించుకొనవలెనను బోధను జేయుచున్నాడు. గొప్ప గొప్ప చదువులు జదివి విజ్ఞానసంపత్తిచే ధనార్జనమును డాక్టర్లు లాయర్లు మున్నగువారు జేసినను వారు సంఘలాభమునకు బనిజేయుటయే యుత్తమ ధర్మమని చెప్పుచు, తిండికై కష్టపడవలెనను ధర్మము ననుష్ఠించునెడల సంఘనిర్మాణమునందు అజ్ఞాతముగ నొక శుద్ధపరివర్తనము గలుగగలదని వారు జెప్పుచున్నారు. ఈ ధర్మము నందరును గుర్తించి యాచరణయందు బెట్టునెడల ధనవంతుడు, బీదవాడు, యెక్కువతక్కువలు భేదభావములు బోవుననుటకు సందియము లేదు. తనకుతాను కష్టపడి యితరులకు సహాయము జేయువలెనను భావమేర్పడినపుడు జీవితమునందు గల సంఘర్షము పోయితీరును. అట్టి సంఘర్షమున్నంతకాలమును బలవంతుడు బలహీనుని, ధనవంతుడు పేదవానిని బాధించుటయ గాక నసత్యమునకును హింసకును ప్రాధాన్య మేర్పడుచున్నది. ఈ పరిస్థితి బోవలెనన్న గ్రామజీవనము, కష్టపడి జీవించుటయ ప్రధాన కర్తవ్యమని బోధించుచు బైదెల్పిన తత్త్వము వివరింపబడినది.

కాని యిది యాచరణయందు సాధ్యమగుటకు త్యాగమే ప్రధానభూతమైనది. అందరు గాకపోయినను గొందరైనను పట్టణములలో నుండునా రీధర్మమును పరీక్షింపదగును. పట్టణములలో జీవనాధార మేమాత్రమును జాలనివా రెందరో గలరు. వీరిలో గ్రామములను వదలివచ్చినవా రెందరో యుందురు. గ్రామములందు యిండ్లును, పశువులును, భూమియును గూడ యుండును. వాని నన్నింటినివదలి పట్టణములలోనుండి యవస్థలు బడుట కన్న గ్రామములకు బోయి సుఖముగ నుండరాదా? ఉండవచ్చును. అయితే అందులకు దగిన భావపరివర్తనము గానలయును. కష్టనష్టములను జేసి జీవించవలెను వారికుండు మనస్సున కెక్కవలయును. అపుడు యితరులు జెప్పనక్కరలేకుండ గ్రామములకై బరువులెత్తెదరు. ఆ కాలము ద్వారలోనే రాగలదు.

కష్టబడి తిండి సంపాదించుకొనవలెనను భావము సంతోషపూర్వకముగ గలుగజేయుటకు గ్రామపరిశ్రమోద్ధరణ సంఘ మొక పరీక్షయని గాంధిమహాత్ముడు జెప్పుచున్నాడు. సోమరితనమెటుల జనమును బట్టి బాధించుచున్నదో రాటము దానినెటుల బోగొట్టగలదో గాంధిమహాత్ముడిదివరలో జెప్పియుండెను. గ్రామపరిశ్రమలతత్త్వము నిపుడు చక్కగ బ్రదర్శించెను. ఇందులగూర్చి యందరును మననముజేసి యాచరణయందు బెట్టదగును. శరీరకష్టమును కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యత్వమున కెందులకు ప్రాముఖ్యము గావించెనో యిపుడు దెలియగలదు. మహాత్ముని వాక్యమును సమన్వయము జేసికొనునెడల సోషలిస్టు లేమాత్రమును వారి సిద్ధాంతముల కపార్థములు దీయుట కవకాశముండజాలదు. తత్త్వదర్శనము సులభసాధ్యము గాదుగదా!

విదేశముల భారతవిద్యార్థులు

లండను విద్యాశాఖ హైకమీషనరు కార్యదర్శి థామసు క్వెయిలుగారు 1933-34 లో లండను విద్యాశాఖమెటుల బని జేసినదియు నివేదించుచు చాల ముఖ్యమగు విషయములను భారతీయుల ఆలోచనకు దెచ్చిరి. పాశ్చాత్యదేశపు విద్యార్థులతో భారతీయులు పోటీజేయుటయం దేమాత్రమును దీసిపోరనియే యా నివేదికముబట్టి తెలియగలదు. భారతదేశము విజ్ఞానమయ మని పాశ్చాత్యులును ఒప్పుకొనిరి. కాని భారతదేశమునుండి విద్యార్థు లున్నత విద్యను బడయుటకు గాక యీ దేశమున బొందగల విద్యనే విదేశములకు బోయి సంపాదింప బ్రయత్నించుట యెందులకను విషయము మాత్రము ముఖ్యముగ ఆలోచింపదగినదైయున్నది. కార్యదర్శిగారును నివేదిక నత్సరమున జరిగిన యభివృద్ధికి సంతసమును దెల్పుచు తుదకీ సమస్యనే యెత్తుచున్నారు.

"భారతదేశమునుండి యింత మంది యువకులు విదేశములకు బోవుట అవసరమా, వాంఛనీయమా అను ప్రశ్న యాలోచింపదగియున్నది." ఈప్రశ్నను గూర్చి విదేశములకు బోదలంచు విద్యార్థులును, వారల దలిదండ్రులును పర్యాలోచించుకొనవలెను. భారతదేశమున విశ్వవిద్యాలయ విద్య యత్యున్నత స్థానమును బడసినది. మద్రాసు విశ్వవిద్యాలయము విశ్వకళా విద్యావకాశముల బ్రస్తుతిని గాంచినది. లండను విశ్వవిద్యాలయములతో బాటు పేరగన్నది. వృత్తివిద్యల నేర్పుటకు నెన్నెన్నియో కళాశాలలు గలవు. విద్యను నేర్పి శిక్షణము నొసంగుటకును పాశ్చాత్యదేశముల నుండి యిక్కడికి పండితులను గూడ దెప్పించుచున్నారు. వీని యన్నింటితో దృష్టినొందక విదేశముల కేల నేగవలయును? ఈ దేశమున న్యాయశాస్త్రమున యం. యల్. చదువువరకును జదువకుండ బారిస్టరు పరీక్షకు నీవు కేల బోవలయును? ఆ పరీక్ష సులభమని తలంచియు, ధనముండియు ననుకారణముల దెల్పునెడల భారత విశ్వవిద్యాలయముల కెట్టి న్యూనత్వమును గట్టజాలరు. ఇకను న్యాయనిర్వహణ శాఖయందు బారిస్టరైనయెడల శీఘ్రముగ నుద్యోగ మగునను భ్రమ యున్నయెడల ఇండియను బారిస్టర్లెంతమంది యుద్యోగములు గానివారు లేరు? లండను విద్యాశాఖ కార్యదర్శిగారు జెప్పినటుల 'మాతృదేశమును యిల్లు, వాకిలి, కుటుంబమును యుక్తవయసులో వీడి విదేశముల కేగి తుద కెంత జదివినను ఉద్యోగము దొరకుట కిబ్బందిబడుటకే గదా యిటికి తిరిగివచ్చుట'. భారతవిద్యార్థి విదేశములకు బయనము గట్టుకొని యుండయీ మాటనాలో చించుకొనడు. ఈ దేశముననే యున్నత విద్యాప్రమాణ మున్నటుల నొప్పుకొనడుగూడ. సాధారణముగ విదేశములకు విద్యార్థనమునకు బోనవసరము లేదని విద్యార్థులు దెలుసుకొనుటయే గాక యీ దేశమునుండియే యీదేశమున విద్య నేర్చుకొనియే యాత్మలాభములను బొంది మాతృదేశసేవను జేయుట కవకాశమున్నదని కార్యదర్శిగారు జెప్పినటుల దేశమున నందరలోను భావ మేర్పడవలయును. విజ్ఞానాతిశయమును గోరి విదేశములకు బోయిననేగాని యయ్యది గలుగజాలదని తలంచునెడల బోవచ్చును. ఇంగ్లీషు విద్యార్థులు కళాశాలలందు జదువు పూర్తియైనపిదప దేశాటనముజేసి జ్ఞానము నార్జించెదరు. అట్లే యీ దేశమునను గూడ యేదైన నొక శాఖయందు పరిశ్రమ జేయునపుడు విదేశములందు గూడ నట్టిది యేవిధముగ వ్యాప్తి గాంచెనో స్వయముగ బోయి దెలుసుకొనివచ్చి యా పరిస్థితు లీదేశమునకు వర్తించునేమో పరిశీలించుకొనవచ్చును.

హైకమీషనరుగారు మరొక విషయమునుగూడ హెచ్చరించుచున్నారు. విదేశములకు బయలుదేరునపుడు దగినంత ధనమును జూచుకొనియే బోవలసియుండును. ఈ సంవత్సరము ధనసహాయము లేకపోవుటవలన 23 మంది విద్యార్థులను తిరిగి స్వదేశమునకు బంపివేయవలసి వచ్చెనని తెల్పుచున్నారు. 57 మందికి భారత విద్యార్థి ఋణనిధినుండి సహాయము జేయబడెను. కొందరు అమెరికా జర్మనీ దేశములకు బోయినపుడు యేదైన వృత్తిని సంపాదించుకొని చదువుకొనవచ్చునను దలంపుతో బోయి కష్టములబడుట గలదు. ఇన్ని యిక్కట్టు లేల బడవలెను, కలో గంజో యింటివద్ద కాచుకొనియుండరాదా, విదేశపు చదువులకు ఖర్చుబెట్టు డబ్బును బాంకీలో వేసుకొని వానిపై వడ్డీతో జీవనము గడుపుకొనవచ్చునే, లేదా ఆ డబ్బుతో చిన్న చిన్న పరిశ్రమల స్థాపింప వచ్చునే, యనుమాటలు విదేశములకుబో నుద్యుక్తులుగనున్న విద్యార్థులకుగాని, వారల తలిదండ్రులకు గాని యెంతవరకు రుచించునో జెప్పజాలము. కాని ఒక పరిస్వదేశస్థితినిగాని, యింట దమ పరిస్థితులను గాని, భవిష్యత్తును గాని యేమాత్ర మాలోచించుకొన్నను ఈ దేశమున బొందగల విద్యకై విదేశములకు బోను ప్రాకులాడరనియే చెప్పవచ్చును.

మద్రాసులో పరిశ్రమాభివృద్ధి

'ఇండియను ఫైనాన్సు' సంపాదకులగు సి. యస్. రంగస్వామిగారు నిన్న సెనెటుహౌసులో దక్షిణదేశ ఆర్థికపరిస్థితులను గూర్చి యుపన్యసించుచు పరిశ్రమాభివృద్ధి కెట్టి యవకాశములు ప్రత్యేకముగ నీరాష్ట్రమున గలవో తెల్పుచు ప్రతిబంధకములనుగూడ వివరించిరి. ఉత్తరదేశమున వ్యాపారపరిశ్రమ లభివృద్ధిగాంచుట కెట్టి యవకాశములు గలవో వాని నిచట గావలెనన్నను రాజాలవు. కాని విరివిగ ధనమును పరిశ్రమలకుగాను వెచ్చించుట లేదని వీరనుచున్నారు. ఇందులకు గారణము ప్రస్తుతము దేశము నాక్రమించిన యార్థికమాంద్యము దప్ప మరేమియును గాదు. మద్రాసులో వ్యాపారకుశలత, లేదనియు జెప్పిరి. దీనిని గొంతవరకు అంగీకరింపవచ్చునేమో గాని ధైర్యము లేకపోవుటతో విరివిగ పెద్ద పెద్ద యెత్తులు యెత్తుటకు అవకాశములు లేకపోవుచున్నవని చెప్పవచ్చును. పంచదార జేయుటకు మంచి యవకాశమున్నదని గనుగొనియే ఉయ్యూరులో పంచదారఫ్యాక్టరీ బెట్టు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ పరిశ్రమకు దగిన చెరుకును బండింపబడుచున్నది. ఇచట నీ పరిశ్రమ వ్యాపారపద్ధతులమీద నడచి జయప్రదముగ నుండుటకు దగినటుల నేర్పాటు జేయబడినవి. రంగస్వామిగారు జెప్పినటుల మద్రాసువారు వ్యాపారసామర్థ్యము గలవారుగాదను నపవాదు దొలగుట కీ ఉయ్యూరుఫ్యాక్టరీ దారి దీయుననుటకు సందియము లేదు. ఈ రాష్ట్రమున ప్రత్తి, నూనె, పొగాకు మున్నగు పరిశ్రమ లభివృద్ధి యగుటకు నవకాశములు గలవు. వానికి దగిన మూలధనమును పారిశ్రామికులు బెట్టి పూనుకొనెదరనియు భావింపవచ్చును. ఉత్తరదేశమున గలంతగ రేవుల వ్యాపారమున కవకాశములేనిమాటనిజమే. ఆంధ్రమండలములందు కొత్తపట్టణము, ఓడరేవులను ఓడవ్యాపారమునకుదగిన రేవులుగ జేయవలసినదిగ ప్రభుత్వమునకు విజ్ఞప్తులు బంపబడెను. కాని యయ్యవి ప్రభుత్వమువారిచే ఆలోచింపబడు నటులగాన్పించదు. దేశము యొక్క పారిశ్రామికాభివృద్ధి మీదనే ఆర్థికాభివృద్ధియు నాధారపడి యుండునను సిద్ధాంతము సఫలముగానలెనన్న శ్రీ రంగస్వామిగారు జెప్పిన సలహాలకు దోడు ముఖ్యముగ ప్రభుత్వ సహాయము యెంతయో గానవలసి యుండును. టారిఫు రేట్లయందును, రక్షణము నందును ప్రభుత్వమువా రవలంబించు విధానము మారవలయును. ఇంతియగాక మారకపు విధానము మారవలసి యుండును. పరిశ్రమలు బాగుపడుటకు నివన్నియును గూడ చక్కబడనిదే యెన్నిప్రయత్నములు జేసినను ప్రయోజనకరములు గావు.

రిజర్వు బ్యాంకు

వాటాదారులకు సూచనలు

కలకత్తా, జూలై 2:—

ఇండియా రిజర్వుబ్యాంకు యిట్లు ప్రకటించుచున్నది.

1. రిజర్వుబ్యాంకునకు వాటా లంగీకరింపబడిన వాటాదారులు, తమవమోనా సంతకములు రెండుగల కార్డులతో తమకు యిదివరకే పంపబడిన ఆంగీకార లేఖలను రిజిస్టరు పోస్టుద్వారా (స్వంత పూచీపై మామూలు పోస్టులో పంపవచ్చును) 1935 జులయ 8 వ తేదీనకాని తరువాతగాని కలకత్తా, హేయిలీస్ట్రీ, 7 నెంబరు రిజర్వుబ్యాంకు కార్యాలయమున పేరు ఇస్యూషీటు మెంటు ఉద్యోగిపేరున పంపవలెను.

2. కలకత్తాలో నివాసులగు వాటాదారులు ఈకాగితములను స్వయముగా, డలు హేడీస్వీరునందున్న నెం 1 కరెన్సీ కార్యాలయమునందు పెట్టెలో 8-13 తేదీల మధ్య పడవేయవచ్చును. ప్రత్యేకముగ రసీదు లొసంగబడవు.

3. 1935 ఆగస్టు 12 వ తేదీ దాటిన పిదప, వాటాలకై దరఖాస్తులు పెట్టిన కార్యాలయములందు, అలాలు మెంటు లేఖలోని కవుంటరుఫాయిలు (రెండవభాగము) దాఖలుచేసి, ఆలేఖలో దెలిపిన ప్రకారము అనుసరించినపిమ్మట, వాటా సర్టిఫికేటు ఒసంగబడును. వాటాసర్టిఫికేట్లు రిజిస్టర్డు పోస్టుద్వారా తమకు చేరగోరువారు తమ అలాటుమెంటు లేఖ భాగముతోబాలు 4½ అణాబిళ్లలపై నిలాసముగల పెద్దకవరు దరఖాస్తుపెట్టిన కార్యాలయమునకు పంపినచో సర్టిఫికేటు పోస్టుద్వారా అందజేయబడును.

4 1935 ఆగస్టు 12 వ తేదీనుండి మార్పులను రిజిష్టరు చేసి కొనుటకు బ్యాంకు షేరు రిజిస్టరులు సిద్ధముగ నుంచబడును. ఆతేదినుండి 1935 సెప్టెంబరు 30 వ తేదీలోగా బొంబాయి, ఢిల్లీ, మదరాసు, రంగూను వాటాల రిజిస్టరులు కలకత్తాలోనే యుంచబడును. షేరుసర్టిఫికేటులు, వాటి ట్రాన్సఫరుల (యింకాకరి మార్పుట) గూర్చిన ఉత్తరములన్నియు, మేనేజరు, రిజర్వుబ్యాంకు, షేరుట్రాన్సఫరు డిపార్టుమెంటు పోస్టుబాక్సు నెం 552 కలకత్తా అను వారితో జరుపవలెను గాని, వాటాద్రవ్యము గైకొన్న కార్యాలయములతో కాదు. ట్రాన్సఫరు పత్రములపై స్టాంపు డ్యూటీ, పదరు తేదీలమధ్య బెంగాలు స్టాంపు డ్యూటీ చట్టము ననుసరించి యుండును.

5. బ్యాంకు ట్రాన్సఫరుడీడ్సు మార్పుకొనుటకు ఫారములు, బ్యాంకుశాఖా కార్యాలయములన్నింటియందు 1935 ఆగస్టు 12 వ తేదీనుండి వాటాదారులకు, షెడ్యూల్డు బ్యాంకులను, బ్రోకరులకు కొరకును.

6 స్థానికశాఖల పరిపాలన సంఘములు (బోర్డులు) నియమింపబడువరకు బ్యాంకు నిబంధనల ప్రకారము వాటాల గైకొనుట మార్పులను రిజిస్టరుచేయుట, హక్కుదారుల గూర్చిన సందేహములు తొలగించుట మున్నగు కార్యములన్నియు, బ్యాంకుయొక్క గవర్నరు, డిప్యూటీ గవర్నరులు జరుపరు.

ఇటలీ అబిసీనియా తగవు

ఇటలీ నిరాకరించిన బ్రిటిషు సూచనలు

కామన్సుసభలో ఈడెనుగారు దెల్పుట

లండను, జులయి 1:—

ఇటలీ అబిసీనియాతగవు పరిష్కారమునకై బ్రిటను గావించిన సూచనలను ఇటలీ నిరాకరించియుండెను. ఆసూచనలవివరములను కామన్సుసభలో ఈడెనుగారు నేడు దెలిపి, తాము రోము పారిసు నగరములకు బోయి చేసినపని గూర్చి సభవారి కెరింగించుచు యీవిషయము దెలిపిరి.

బ్రిటిషు సోమలీలాండులో ఒక భాగమును అబిసీనియాకు బ్రిటిషువారొసంగి, అబిసీనియాకు సముద్రతీరము కొంత చేకూర్చుట. ఇందువలన అబిసీనియా ఇటలీకి ఒడంబడిక ప్రకారముకొన్ని ఆర్థిక పరిపాలనా సౌకర్యము లొసంగ వీలగును. దీనికి ప్రతిఫలముగ ఇటలీకి ఒసంగబడు భూభాగమునకు ఆటనిక జాతులవారికి పశువులు మేపించుకొను హక్కులను తప్ప వేరేమియు బ్రిటిషువారు కోరలేదు. తగిన ప్రతిఫలములేక బ్రిటిషువారి భాగము వదలుకొన నంగీకరించుటకు కారణము. ఈచిక్కు సమస్య పరిష్కరించు అభిలాష తప్ప వేరేమియు లేదు. ఈసూచన ముసోలినిగారికి అంగీకృతము కాకుండుట కడునిచారకరమని ఈడెనుగారు దెలిపిరి.

ప్యారిసునకు బోవుట, ఆ గ్లో-జర్మను ఒడంబడికగూర్చి స్పష్టముగ ఫ్రాంసుప్రభుత్వమునకు బోధపరచుటకేనని ఈడెనుగారు దెలిపిరి. 3-2-35 తేదీ లండను ప్రజాశాలయందు ప్రకటింపబడిన విషయము లన్నింటిని అమలు జరుపుటకు ఉత్తమసూర్గము అరయుటగూడ యొక ముఖ్యోద్దేశమని.

ఇటలీని లొంగదీయు టెట్లు

ఈడెనుగారి ప్రకటనానంతరము సభ్యులనేక ప్రశ్నలు వేసిరి. ఇంగ్లాండు అధికారగర్వముచే గాని, ఆఫ్రికాలో తనకు ముప్పువచ్చునని గాని ఈపనికి పూనుకొనలేదు. బ్రిటిషు విదేశాంగ విధానమంతకు పునాదైనటువంటి జాతిసమితిప్రభుత్వమునసరించి యీ పనికి గడంగెనని ముసోలినిగారికి తెలిపియే యుంటినని ఈడెనుగారు నుడివిరి.

ఇటలీని లొంగదీయుటకు యూరోపులోని ప్రజాభిప్రాయము పెంపొందించుట యేమి ప్రయత్నములు చేయుచున్నారని లాంసుబరీగారు వెంటనే సర్ హోరేసు గారిని ప్రశ్నించిరి. చెప్పవీలగు నపుడు అన్నివివరములు చెప్పెదను. ప్రస్తుతము జరుపుచున్న రాయబారములు భగ్నము కాకుండుటకై ఏమియు చెప్పనొల్లనని సర్ శామ్యూలు హోరుగారు ప్రత్యుత్తర మొసంగిరి. చీనాలో జపాను వలె వేరొకతగవు మనజోక్యములేక యితరత్ర పరిష్కరింపబడునేమో, అట్లు జరుగ కుండ జాగ్రతపడవలెనని యీ సభవారా బర్దాపడుచున్నారని లాంసుబరీగారు దెలిపిరి.

బ్రిటిషు రాజ్యభాగమును యీసభవారితో సంప్రదించకుండ బదలుకొన వలయుటను వేరొకరు ఆక్షేపించిరి.

ఫ్రెంచిసహాయము

ఈడెనుగారు యింకను యిట్లు దెలిపిరి:—

ఆంగ్లోజర్మను ఒడంబడికను గూర్చి ఫ్రెంచివారి అభిప్రాయమును లావెలుగారు స్పష్టముగ దెలిపిరి. అనేక యూరోపియను సమస్యలు పరిష్కరించుటకు ఫ్రాంసు ఇంగ్లాండు కలసి కృషి చేయవలసి యున్నది. అందుకు తగిన చర్యలైకొనుచున్నారు. ఈసమస్యలు యీ రెండు దేశములే గాక యితర దేశములకు గూడ సంబంధించినవి.

అబిసీనియా విషయములో తప్ప యితరవిషయములందు ముసోలిని గారితో సంభాషణవలన ముఖ్యఫలితములు చేకూరినవి. త్వరలోమంచి పరిష్కారవిధానము సూచింప బడగలదుం వేరువేరు విషయములన్నింటికి మూడుప్రభుత్వములవారు సమానమైన ప్రాముఖ్యము ఒసంగకున్నను, యితర ప్రభుత్వములతో రాయబారములు నడపుటకు తగిన మార్గము నిర్ణయించుటలో ముగ్గురును ఏకీభవించుటకు వీలగును.

(రూటరు స్పెషలు)

కీ॥ శే॥ సర్ అలగ్జాండరు థామస్ కాక్బరన్ క్యాంబెలుగారు

పెర్త్, జూలై 1:—

రైలుద్వారముద్గర సర్ అలగ్జాండరు థామస్ కాక్బరన్ క్యాంబెలుగారు రైలుక్రిందపడి మరణించిరి. చనిపోవుసమయమున ఆతడు రక్షకసైన్యాధ్యక్షుని వారసిగ నుండెడి. "డ్రోవరుబ్యాంకు" నెలు యను పేరున నెలుపబడుచుండెను. 1895 నుండి వాయ్యాట్టేవనులలో పనిచేసెను. అంతకుముందు సివిలుసర్వీసు ఉద్యోగములను చేసెను. ఇతనితండ్రి శాసనసభాధ్యక్షుడుగ నుండెను. ఇతనికొడుకు థామస్ వయసు 17 సంవత్సరములు ఇతడీతని వారాసుడు.

7. వాటాలపై లాభముపై తమ ఏజెంటులకుగాని, బ్యాంకరులకుగాని ఒసంగవలెనని వాటాదారులు జాత్రీచేయు పుస్తకములను బ్యాంకువారు రద్దుచేయుదురు. డివిడెండ్సు (లాభములు) చెక్కుద్వారా వాటాదారులపేరున వారి రిజిస్టరు అడ్రెసునకు పంపబడును.

(ఆం. ప్రె.)

ఇండియాబిల్లు

అధినివేశ ప్రతిపత్తి గమ్యస్థానము

ప్రభువులసభలో సవరణ నిరాకరింపబడుట

క్రొత్త ఇండియామంత్రి ప్రతిఘటనము

లండను, జూలై 1:—

నేడు ప్రభువులసభలో ఇండియాబిల్లు విషయమై కమిటీస్టేజి ప్రారంభమయినప్పుడు భారత రాజ్యాంగాభివృద్ధికి ఫలము అధినివేశ ప్రతిపత్తి యే యని ఉపోద్ఘాతమునందు స్నెల్ గారు ప్రతిపాదింపదలచిన సవరణ కార్యక్రమపట్టికయందుండెను. కాని ఉపోద్ఘాతములను కమిటి స్టేజి యైన తరువాత విచారించుట యాచారమని సభాధ్యక్షుడు చెప్పినందున యిందువిషయమై చర్చ ఆపుచేయబడెను.

బిల్లునందలి 4 క్లాజులు ఆమోదింపబడెను. వీనిలో నొకదానిభాషను కొంచెము మార్చవలెనని జెల్లెండుగారు ప్రతిపాదించిన సవరణ సభవారిచే నంగీకరింపబడెను.

అధినివేశ ప్రతిపత్తివిషయమై మరియొక సవరణ

5 వ క్లాజుపై చర్చ ప్రారంభమైనప్పుడు భారతదేశమునకు క్రమక్రమముగా అధినివేశ ప్రతిపత్తిని చేకూర్చు నుద్దేశముతో స్నెల్ గారు మరియొక సవరణ ప్రతిపాదించిరి.

"భారతదేశ రాజ్యాంగము తుట్టతుదకు అధినివేశ ప్రతిపత్తిగామారుటకై బ్రిటిషు ఇండియాలో క్రమక్రమముగా బ్యాతాయత పరిపాలన మేర్పరుపబడవలెను" అను సవరణను స్నెల్ గారు ప్రతిపాదించిరి.

సవరణను ప్రతిపాదించుచు భారతదేశము క్రమక్రమముగా అధినివేశప్రతిపత్తిని పొందునని భారతీయులకు స్పష్టముచేయుట యవసరమని స్నెల్ గారు చెప్పిరి. రెండవ రీడింగుసమయమున హోరు, హాలిఫాక్సుగారలు గావించిన ప్రకటనలు భవిష్యత్ పార్లమెంటుసభలను బంధించునేమో అయిన తెలియగోరెను. తన సవరణను సభవారు ఆమోదించుచో భారతదేశీయులందరును సంతృప్తులగుదురనియు, సాంఘికపున్నిర్మాణ మహాకార్యక్రమమును గొనసాగించుటకై వారి మనములు స్థిమితముగా నుండుననియు ఆయన చెప్పెను.

ఇండియామంత్రి ప్రకటనము

ఉపోద్ఘాతములో యిట్టి మాటలు యెంత అవసరమైనను (తానవి అవసరమనితలపడు) బిల్లు మూలములో నట్టి క్లాజులుండుట యెంతమాత్రమును తగదని జెల్లెండుప్రభువు చెప్పెను. ఇంకొక కారణముచేతనుగూడ తాను సవరణను అంగీకరింపజాలను. అది యేదన న్యాయశాస్త్రరీత్యా అధినివేశ ప్రతిపత్తియను పదమును నిర్వచించుట దుర్ఘటము. స్నెల్ గారి సవరణను ప్రతిపాదించుటచేత భారతదేశముయొక్క భవిష్యత్తు విషయమై తానుమ స్నెల్ గారును ఏకాభిప్రాయులుగా లేరని ప్రజలనుకొనుట తటస్థింపవచ్చును. అట్టి యభిప్రాయమును ప్రజలలో కలిగింపరాదు. 1917 సం॥ న ప్రకటన గావింపబడినప్పుడును, 1919 సం॥ పు ఇండియాబిల్లు ఆమోదింపబడినప్పుడును ఎప్పుడో ఒకప్పుడు భారతదేశము బ్రిటిష్ నానాజాతిసమితియందలి యితరజాతుల లంకరించు స్థానములంకరించుట బ్రిటిష్‌వారి ఆశయమని తాను స్పష్టముగా చెప్పియుండెను. ఇతర అధినివేశములకు గల స్థానమే భారతదేశమునుగూడ పొందునని తాను చెప్పకపోయినను వానివంటి లేక వానితో పోల్చదగిన స్థానము భారతదేశమునకు లభించునని తాను చెప్పియుండెనని జెల్లెండుగారనిరి.

మంత్రుల ప్రకటనలు పార్లమెంటును బంధించు విషయమై ప్రస్తావించుచు మంత్రుల ప్రకటనలుగాని, ఉపోద్ఘాతములు ఇండియా అక్టులుగాని పార్లమెంటువారి నన్నదును బంధింపజాలనియు శాసన గ్రంథములోని శాసనములను సవరించుటకును, రద్దుచేయుటకును పార్లమెంటువారికి సర్వాధికారము కలదని దనకు తోచుచున్నదని ఆయన చెప్పెను.

సాలిస్‌బరీగారి ప్రతిఘటనము

సవరణను ప్రతిఘటించుచు భారతదేశముయొక్క ఆశయము, అధినివేశ ప్రతిపత్తియైయుండవచ్చునుగాని కనుమేరచూపములో నట్టి స్థితియేర్పడు సమయము కనబడుట లేదని సాలిస్‌బరీగారు చెప్పిరి. ఇట్టి సందర్భమున భారతీయులకు ఆశలు కల్పించుట ధర్మము గాదని ఆయన చెప్పెను.

పాన్స్బీగారు

ఎప్పుడో ఒకప్పుడు భారతదేశము యింకర అధినివేశములవంటిగాని లేక యితర అధినివేశములతో పోల్చదగిన స్థానమునుగాని పొందునని జెల్లెండుగారు గావించియుండిన ప్రకటనము చాలసంతృప్తికరముగా నుండెనని పాన్స్బీగారు చెప్పిరి. ఐనను, అధినివేశ ప్రతిపత్తియను మాటలు బిల్లులో చెందుపరుపవలెనని ఆశపడియడిగెను. ఇట్లు చదలివేయుటవలన ప్రభుత్వపక్షమున గావింపబడిన వాగ్దానములను ప్రభుత్వమువారు వెల్లించదలచుటలేదను అనుమానము భారతదేశములో కలుగకతప్పదని ఆయన చెప్పెను.

సవరణ వీగిపోవుట

90 నిమిషములపాటు చర్చ జరిగిన తరువాత స్నెల్ గారి సవరణ 38-7 వోట్లచే నిరాకరింపబడెను.

సార్వభౌముడు పార్లమెంటువారు విజ్ఞాపన గావించుట

ఫెడరేషను స్థాపించినట్లు సార్వభౌముడు ప్రకటించుటకు ముందు పార్లమెంటువారు సార్వభౌమునికి విజ్ఞాపనము గావింపవలసిన అవసరము లేకుండ జేయుటకు 5 వ క్లాజులో కొన్ని మాటలను తీసివేయవలెనని స్ట్రాబోల్గీగారు ప్రతిపాదించిరి. డైహార్డుల ప్రతిఘటనము వలన పార్లమెంటువారికి వ్యవధి కలుగుట దుర్ఘట మని ఆయన వాదించెను. ఇంకా ఆలస్యము, చికాకు, ఆందోళనము లేకుండుటకై తన సవరణ యవసరమని ఆయన చెప్పెను.

తాను సవరణను అంగీకరింప జాలనని లెలుపుచు సెలెక్టు కమిటీ కార్యక్రమము ప్రారంభమైనప్పటి నుండి యీ సార్వభౌముడు ప్రకటనచేయు విషయమున అధికారము పార్లమెంటువారి కుండజాలెనని అంగీకరింపబడెనని జెల్లెండు ప్రభువు చెప్పెను.

మాన్సుఫీల్డుగారు గూడ సవరణను ప్రతిఘటించుచు, సవరణ పార్లమెంటువారిని ప్రక్క త్రోవల బెట్టుట కుద్దేశింపబడినదని చెప్పెను.

సవరణ నిరాకరింపబడెను.

సంస్థానములు చేరుటకు సంబంధించిన షరతును తొలగించుట

ఫెడరేషనులో సంస్థానములుచేరుటకు సంబంధించిన షరతును తొలగించుటకు స్ట్రాబోల్గీ గావించిన ప్రయత్నము గూడ పైదానివలె విఫలమయ్యెను. స్వదేశ సంస్థానములు ఫెడరేషనులో చేరుటతనకు సమ్మతమేయైనను, 100 కి 51 వంతుల సంస్థానములు చేరువరకు ఫెడరేషను ఆగియుండుట తనకు యిష్టము లేదని ఆయన చెప్పెను.

జల్లెండుగారి ప్రతిఘటనము

జల్లెండుప్రభువుగారు సవరణలు ప్రతిఘటించుచు ఫెడరేషను అఖిలభారత ఫెడరేషను పైయుండుట ప్రభుత్వమువారి యుద్దేశ్యమనియు, తగినన్ని సంస్థానములు చేరనిచో ఫెడరేషను యేర్పడుట దుర్ఘట మనియు చెప్పెను.

సవరణ నిరాకరింపబడెను.

ఫెడరేషను : ఆర్థికస్థితి

భారతదేశముయొక్క ఆర్థికస్థితిని ఒక ఉపసంఘమువారు విచారించి, ఫెడరేషను యేర్పరుచుటకు వీలుకలదని తెలిపినగాని ఫెడరేషను నేర్పరుచుప్రకటన గావింపబడరాదని ఫిట్జులన్ గారుప్రతిపాదించిన సవరణపై తరువాత చర్చ ప్రారంభమయ్యెను.

బిలింగ్టన్ గారు

సవరణను బిలింగ్టన్ గారు సమర్థించుచు నూతన రాజ్యాంగవిధానము సరియైన ఆర్థికస్థితికతులలో ప్రారంభమగుట యవసర మని చెప్పెను. ఫెడరేషనుకను హెచ్చు వ్యయము యెక్కడినుండివచ్చునని ఆయన యడిగెను.

చారన్‌వుడ్ గారు

ఆర్థికస్థితి విషయమై ప్రభుత్వమువారుసమగ్రమైన ప్రకటనము గావింపవలెనని చారన్‌వుడ్ ప్రభువుగారు కోరిరి. వీటలను బంధించకుండ యేపద్ధతులవలన ప్రభుత్వమువారి ఆదాయము హెచ్చునని ఆయనయడిగెను.

ఇండియా మంత్రి

ఆర్థికస్థితి నుత్కృష్టమేయని జెల్లెండు ప్రభువు చెప్పెను. కాని రాష్ట్రీయ స్వపరిపాలన మేర్పరుచుటకు పూర్వము ఆర్థికవిషయములను బాగుగా నెరిగినవారిచే విచారణ గావింపబడును. ఫెడరేషను నేర్పరుచుటకు ఇంకెంతర్చు కాదు. కావున మరల విచారణజరిపించుట యవసరము కాదని ఆయన చెప్పెను. రాష్ట్రీయ స్వపరిపాలనము నేర్పరుచు ఆజ్ఞాపత్రము పార్లమెంటువారి యంగీకారమునకై నివేదింపబడునప్పుడు విచారణసంఘముచే తెలుపబడిన విషయము లన్నియు పార్లమెంటువారికి నివేదింపబడును కావున భారతదేశముయొక్క ఆర్థికస్థితిని విచారించుటకు పార్లమెంటువారికి అవకాశము ండు ను. ఇటీవల భారతదేశములో ప్రబలియుండిన దుస్థితి తక్కు సూచనలు కనబడినవని ఆయన చెప్పెను. ఇప్పటివలనే నుండుగూడ ఆర్థికస్థితి కృద్ధిగలుగుచో రాష్ట్రీయ స్వపరిపాలన నేర్పరుచుటకును, దీనితోపాటు కొంతవరకు పన్నులను తగ్గించుటయు వీలగునని భారత ప్రభుత్వమునందలి ఆర్థిక సభ్యుడు తెలిపెనని ఆయన చెప్పెను.

వహాంట్ టెంపిల్‌గారు

ప్రవీణుల సంఘము ప్రతికూలముగా నివేదిక వ్రాసినచో రాజ్యాంగవిధానము మానివేయబడునా యని మాంటు టెంపిల్‌గారడిగిరి.

ఆజ్ఞాపత్రము జారీ చేయబడినప్పుడు విచారణలో తేలికిన విషయము లన్నిటిని పార్లమెంటువారికి తెలుపుదునని జల్లెండు ప్రభువు చెప్పెను.

లాయిడ్ ప్రభువు

పూర్వము కంటె రయితుల స్థితి యిప్పుడు అధ్వాన్నముగా నుండెను ఆదాయము హెచ్చునని జెల్లెండుప్రభువు తలంచెనాయని లాయిడ్ ప్రభువడిగెను. రెవన్యూ వసూలుచేయు పద్ధతులు పూర్వమున్నంత బాగుగా లేవనువిషయముగూడ ప్రభుత్వమువారు గమనించిరాయని ఆయన యడిగెను.

సాలిస్‌బరీప్రభువు

సవరణను ప్రభుత్వమువారు ప్రతిఘటించుట తమకు ఆశ్చర్యముగాల్పునని సాలిస్‌బరీగారు చెప్పిరి. భారతదేశములో 7 రాష్ట్రములు బుణపడియున్నవి. నూతన ప్రభుత్వమువారు గావింపదలచు అభివృద్ధి కార్యములకు తల్లమాలిన ధనము కావలసియుండును అని ఆయన చెప్పెను.

అభివృద్ధికార్యములకు అనేకవిధముల రాష్ట్రీయప్రభుత్వములవారు ద్రవ్యము సమకూర్చుకొనగలరని లోథియన్ ప్రభువు చెప్పెను.

హాలిఫాక్సు ప్రభువు

ఆర్థికస్థితులు సంతృప్తికరముగా నుండవలెనని ఇండియా ప్రభుత్వమువారును, రాష్ట్రీయ ప్రభుత్వములవారునుగూడ తలచుచుండిరని హాలిఫాక్సు ప్రభువు చెప్పెను. సమగ్రమైన విచారణ జరిగి వస్తుతః విచారణ సంఘమువారి నివేదిక పార్లమెంటుకు పంపబడుననియు, రాష్ట్రీయ రాజ్యాంగ విధానముల నమలుచేయుచు జారీచేయబడిన ఆజ్ఞాపత్రముపై పార్లమెంటువారు అభిప్రాయమొసంగవలకాశముండునని యు జెల్లెండుప్రభువు చెప్పిన మాటలు పరస్పరముగా నేయున్నవని హాలిఫాక్సుగారు చెప్పిరి.

ఇట్లు చెప్పుటలో హాలిఫాక్సుగారు ఆక్టునందలి యే క్లాజు మీద నాధారపడుచుండిరని రాంకిలర్ గారడిగిరి. బిల్లులో నట్టిక్లాజుండినాయని తనకు సంశయము కలిగెను. రాంకిలర్ గారు చెప్పినది సరిగాలేదని జెల్లెండుగారు చెప్పిరి. వినను ఈ విషయమై తాను విచారణ జరిపించును. రాంకిలరుగారు చెప్పినదే నిజమైనచో ఆర్థికస్థితిని సమగ్రముగా చర్చించు సవకాశ మొసంగుటకు యేర్పాటులు చేయబడెనని ఆయన చెప్పెను.

ఫిట్జులన్‌గారి సవరణ నిరాకరింపబడెను. 79 ప్రతికూలముగాను 26 అనుకూలముగాను వోటు చేసిరి.

గవర్నరు జనరలుకు సలహానిచ్చు మంత్రులు

5 నుండి 8 వ క్లాజు వరకు సభవారిచే నంగీకరింపబడిన తరువాత 9 వ క్లాజుకు రాంకిలరుగారొక సవరణ ప్రతిపాదించిరి.

తొమ్మిదవ క్లాజిట్లున్నది:—

ఈ ఆక్టు ననుసరించి గాని, ఈ ఆక్టుచేత అధికార మొసంగబడిగాని గవర్నరు జనరలు తన యిష్టప్రకారము చేయదగిన విషయములలో తప్ప తక్కిన అన్నివిషయములయందును గవర్నరు జనరలుకు సలహా నొసంగుటకు 10 కంటె మించని మంత్రివర్గ ముండవలెను.

ఈ క్లాజునందు "ఈ ఆక్టు ననుసరించి గాని, ఈ ఆక్టుచే అధికార మొసంగబడిగాని గవర్నరు జనరలు తన యిష్టప్రకారము చేయదగిన విషయములు తప్ప" అను మాటలను తీసివేయవలెనని రాంకిల్లరు గారు ప్రతిపాదించిరి. ఇట్లు ప్రతిపాదించుచు క్లాజువలన అంగ్ల రాజ్యాంగమునందలి సాంప్రదాయములు ఇండియాలో ప్రవేశపెట్టబడుచున్నదని ఆయన చెప్పెను. ఇట్టిదియే అధినివేశము విషయమనను, కాని విషయమునను జరిగియుండలేదు.

చాన్‌వుడ్ గారు సవరణనుసమర్థించుచు ఆంగ్లదేశమున దురవలె ఇండియాలోగూడ యిట్టి విషయములను ఆచారము వివేకము రూఢముచేయవలెనని చెప్పెను.

జల్లెండుగారు ప్రతిఘటించుచు వ్రాయబడిన రాజ్యాంగముల వ్రాతమూలకముగా లేని రాజ్యాంగములను పోల్చరాదని చెప్పెను. భారతదేశములో తాము రాజ్యాంగవిధానమును వ్రాయదలచుచుంటిమని ఆయన చెప్పెను. స్పష్టముగా నిర్వచింపబడిన కొన్నివిషయములలోతప్ప తక్కినవిషయములలో గవర్నరుజనరలు మంత్రులసలహానుసరించుచుండవలెనని క్లాజు అభిప్రాయము. సవరణవలన ప్రభుత్వ పద్ధతి యంతయు తారుమారగును.

సవరణ ఉపసంహరించుకొనబడెను. 9, 10 క్లాజులు ఆమోదింపబడెను.

దేశ రక్షణ విషయమున గవర్నరు జనరలు అధికారము

దేశ రక్షణము విషయమై గవర్నరు జనరలుకు గల అధికారములలో సెంట్రల్ ఇంటలిజెన్సు యాసుపై ఆజమాలుదీ గూడ నుండవలెనని లాయడ్ ప్రభువుగారు 11 క్లాజుకు సవరణను ప్రతిపాదించిరి, ఈ సంస్థ గవర్నరు జనరలు క్రింద నుండుటకు ప్రభుత్వమువారుద్దేశించి యుండిరి. కాని బిల్లులో నది స్పష్టము చేయబడలేదు. తన సవరణ ఆమోదింపబడనిచో ఇంటలి జన్సుమీదా విషయమై గవర్నరు స్థితి చాల అసందర్భముగా నుండునని ఆయన చెప్పెను.

లాయిడుగారి యుద్దేశ్యము, ప్రభుత్వమువారి యుద్దేశ్యము ఒక్కటేయని జల్లెండు ప్రభువుగారు చెప్పిరి. ఇంటలిజెన్సు బూరో గవర్నరు జనరలు యిష్టప్రకారము నిర్వహింపబడవలెను. కాని సవరణ గవర్నరు జనరలు అధికారమును తగ్గించును బూరోలో కొంతభాగము ఆయనవిదేశాంగ వ్యవహార శాఖలో నుండదలపవచ్చును. ఈవిషయమున గవర్నరు జనరలు తనయిష్టము వచ్చినట్లు చేయునధికారమును తొలగించుటకు జల్లెండు ప్రభువుగా రంగీకరింపలేదు. ఏవిషయమైన దేశరక్షణ క్రిందికి వచ్చునాయని నిర్ణయించు నధికారము 9 వ క్లాజు ద్వారా వగర్నరు జనరలుకు కలదని జల్లెండుగారు చెప్పిరి. ఏదో ఒక విషయమును ప్రత్యేకముగా తెలిసినచో యింతవిషయమై గవర్నరు జనరలుకు గల సామాన్యాధికారములను గూర్చి సందేహము కలుగు నని ఆయన చెప్పెను.

సవరణ నిరాకరింపబడెను.

చర్చ రెండవ సారి వాయిదా వేయబడెను. మరి చురుకుగా జరుగుట లేదని లండండెరీ ప్రభువు చెప్పెను. బుధవారము, గురువారము చాలప్రొద్దుపోయినదాక సభ చర్చలు లరుగవలసియుండునని ఆయన చెప్పెను. (యూ. కి. స్పె.)

రూజువెల్టుగారి పరాజయము

వాషింగ్టన్, జూలై 1:—

1942 సంవత్సరము నాటికి అనవసరమగు కంపెనీ లన్నిటిని ఎత్తివేయవలెనని రూజువెల్టుగారు తెచ్చిన శాసనమును ప్రతినిధి సభవారు త్రోసివేసిరి. 215 గురు ప్రతికూలముగ నున్న 145 గురు అనుకూలముగను ఓటుచేసిరి. కాంగ్రెసుపై రూజువెల్టుగారి కున్న అధికారమునకు ఇది పరీక్ష యనుచున్నారు. పరిపాలక వర్గమునకును ప్రజోపయోగకరమగు కంపెనీల పలుకుబడికిని గల బలాబలములకు పరీక్షగ ఇది ఎంచబడుచున్నది.

ట్రాన్సు అట్లాంటికు

బెల్గాంల్, జూలయి 1:—

న్యూయార్కునుండి లిబర్వూలకు 8 వారములకాలములో వైమానిక ప్రచారమును సాగించెదరు. ఇంతవరకు వైమానికుల దరఖాస్తులు 100 పైగా వచ్చెను. విమానములో 18 మంది ప్రయాణికులే కూర్చుండుటకు స్థానముకలదు.

వైమానిక ప్రమాదము

6 గురు ప్రయాణికులు క్షతగాత్రులగుట

లండను, జూలై 2:—

రైళ్లకు తపాల నందజేయు విమానము ఐలు ఆఫ్ మాన్ దీవిలోనున్న వైమానికాశయము దగ్గర నేటిమధ్యాహ్నము బద్దలాయెను. ఎవరును చనిపోలేదు కాని ఆర్గురు ప్రయాణికులు స్వల్పముగ క్షతగాత్రులైరి. లివర్పూలకు పోవుచుండె విమానము బద్దలాయెను. (రూటరు)

బెల్జియములో అంతర్జాతీయ ప్రదర్శనము

యార్కుప్రభు దంపతుల పయనము

లండను, జూలై 1:—

బ్రుసెల్సులో జరుగుచున్న అంతర్జాతీయ ప్రదర్శనమున బ్రిటిషు ప్రదర్శనవారమును జరుపుటకు యార్కుప్రభ్వి ప్రథమవైమానిక పయనము గావించెను బెల్జియంరాజు దంపతులు యార్కుప్రభుదంపతు లీప్రదర్శనమును తిలకించెదరు. (రూటరు)

స్టాకు మారకము

లండను, జూలై 1:—

స్టాకుమారకమున ధరలు కొనువారు క్రొత్తగ లేకపోవుటచే తగ్గెను. పరిశ్రమలందు ఇది కన్పించెను. గిల్టుఎడ్జిసెక్యూరిటీ పత్రములు ధరపెరిగెను. రాగిధర సలకడగా నుండెను. మూడునెలలనుండి విక్రయము బాగున్నది. వాల్ట్రీటు వ్యాపారము నిదానముగ ప్రారంభమాయెను. (రూటరు)

గ్రేటు బ్రిటనులో ప్రత్తియంత్రములు

అదనపు వడుకు యంత్రముల నెత్తివేయు ప్రయత్నములు

లండన్, జూలై 1:—

గ్రేట్ బ్రిటనులో ప్రత్తి యంత్రములయందు అధికముగానున్న వడుకు యంత్రములను తీసివేయుటకు రుస్సిమన్‌గారొక చట్టమును కామన్సు సభలో ప్రవేశపెట్టిరి. ఇందులకొక సంఘము వారు కొంత సొమ్మును ఇచ్చెదరు. ప్రత్తి వడుకుయంత్రముల నిమిత్తము ఈ సొమ్మును వినియోగించెదరు.

జర్మను ఎగుమతులు

ప్రభుత్వ సహాయము

బెర్లిన్, జూలై 1:—

జర్మను ఎగుమతులకు సహాయ మొనర్చుటకు వర్తకముపై పన్నులనువిధించుటకు జర్మను దాని ఆర్థికసభకు అధికారము లీయబడెను. జర్మను వర్తకమునకు అడ్డంకులు లేకుండ చేసి ధనమునకు స్థిరమగు విలువను కలుగజేయ దలచితిమని బ్రుంక్మాన్ గారు ప్రకటించిరి. జర్మనుపరకులను ప్రపంచ మంతటను ముంచెత్తు తలంపు లేదనిరి. (రూటరు)

జపాను వరదలు

90 మంది చనిపోయిరి

టోకియో, జూలై 1:—

వైరతి జపాను వరదలలో 90 మంది చనిపోయిరి. 17 గురు కన్పించుటలేదు. 800 క్షతగాత్రులైరి. (రూటరు)

లార్డుమేయరు క్వెట్టానిధి

లండన్, జూలై 1:—

లార్డు మేయరు క్వెట్టానిధికి ఆగాఖాన్‌గారు కాగీన్నలు జేట్లండు ప్రభువు 25 పౌనలు ఆర్. ఏ. బట్లరుగారు 20 పౌనలు ఇచ్చిరి.

క్వెట్టా భూకంపనష్టపరిహారము

(ఆంధ్రరాష్ట్రనిధి)

ఆంధ్రులందరును ధనసహాయముచేయ ప్రార్థితులు

ఈనిధికి ధనమును పంపగోరువారు ఆంధ్రపత్రికాకార్యాలయమునకు పంపవలెనని ప్రార్థన

ఇదివరలో చేరినమొత్తం	267-11-0
కృష్ణాజిల్లా కైకలూరునుండి కంతేటి కాశీ విశ్వనాథంగారు పంపినది.	1-0-0
వసూలైన మొత్తము రు.	268-11-0

యుద్ధ నివారణ ప్రయత్నములు

జర్మను యుద్ధములో పోరిన జర్మను సైనికోద్యోగులు ఫ్రాంసుకేగుట

ప్యారిస్, జూలై 1:—

ఐరోపా సంగ్రామమాడగ ఫ్రాంసుకు అరణమున పోరిన జర్మను సైనికోద్యోగులు పోవుటకిదే ప్రథమము అనట ఇంకొక యుద్ధమురాకుండ చేయు మార్గము వరయుటకు సభ జరుగుచున్నది. ఆసభలో వీరుకూడ పాల్గొనెదరు. అయిదుగురు బ్రిటిషుప్రతినిధులు, 6 గురు అమెరికనులు, 12 గురు ఫ్రెంచి, ఇంకొక 7 దేశముల ప్రతినిధులు పాల్గొనెదరు.

60 జర్మను సైనికోద్యోగులకు లైన్సులో పురమందిరమున స్వాగత మొసగబడెను. జర్మను సైనికనాయకుడు జర్మను శాంతిని కోరుచున్నడనిరి. హెరియటుగారును ఫ్రెంచిమేయరును వీరికి సలాము చేసిరి. (రూటరు)

వైమానిక ప్రచారము

వైమానిక వేగము

మెర్లిరాను (విస్కాన్సిన్) జూలై 1:—

27 రోజులు ఆకాశమున విమానమునందే కాలము గడుపుచు ఫ్రెడ్ అల్ కేసు సోదర వైమానికులు డేలు జ్యాక్సనుగార్లు 1930 లో పోయినదానికంటె ఎక్కువ వేగముగ పయనమునుచేసిరి. 647 గంటల 18 నిమిషములు పయనమొనర్చిరి. కేనుగాను దిగుటకు ఉద్దేశించిరి. (రూటరు)

సామ్రాజ్య శిశుసంరక్షణ వారము

మైసూరుసంఘము రెండవ స్థానము నాక్రమించుట

లండన్, జూలై 1:—

సామ్రాజ్య శిశురక్షణ వారములో మైసూరు రెండవస్థానము నాక్రమించెను. (రూటరు)

గ్రీకు పార్లమెంటు

పదచ్యుతుడైన జార్జిరాజును మరల సింహాసనాధీశుని చేయు సమస్య

ఏథెన్సు, జూలై 1:—

గ్రీకు పార్లమెంటు ప్రారంభమయిన పదచ్యుతుడైన జార్జిరాజును మరల సింహాసనాధీశ్వరునిగాచేయుటవిషయమై ముఖ్యముగ ఆలోచించుచున్నారు. ఎన్నికలలో రాజుపరిపాలనము కూడదన్న సర్దారిస్ ప్రధానామాత్యుడే ప్రజాభిప్రాయమునకు ముందుగనే రాజుపాలనము కావలెనెదరని రూటరుకు విశ్వసనీయముగ తెలుపుచున్నారు. రాజుకుటుంబమునకు గ్రీకుపౌరసత్వమునీయవలెనను చట్టమును ప్రాత అధ్యక్షుడుజార్జిరాబిస్టకాగారు ప్రవేశపెట్టిరి.

బొగ్గుగనిలో ప్రమాదము

సిమ్లా, జూలయి 1:—

బీహారు బరిస్సారాష్ట్రములందలి జారియాపట్టణమందు బ్రజ్జిగి బొగ్గుగనిలో శనివారమునాటి సాయంకాలమున ప్రమాదము జరిగినట్లు ఇచ్చటికి వార్తలు వచ్చినవి. పనునయినుసరు హతి మొనర్చబడెనియు, చాలమందిగాయములకు పాల్పడిరనియు తెలుపబడుచున్నది. బొగ్గుమమ్ములును బొగ్గుగ్యాసుయును చేరి ప్రేలినందువల్ల యీ ప్రమాదముకలిగినట్లు తెలియుచున్నది. ఇండియాయనుమైన (గను)ల చట్టములోని 21వ నెక్షనుక్రింద విచారణలు జరుపుటకు ఏర్పాట్లు చేయబడునని తెలియుచున్నది. ఈబ్రిజి బొగ్గుగని కలకత్తాలోని రయిట్ అండు కంపెనీవారికి చేరినది. (అ. పె.)

భారతసర్వసేనాని

రేపు క్వెట్టాకు బోవనున్నారు,

జూలై 1 సిమ్లా 1:—

క్వెట్టాలోని పరిస్థితులను స్వయముగా చూచుటకు, వానినికూర్చి స్థానికాధికారులతో యోజించి పిదప తమ హెడ్ క్వార్టరులలో క్వెట్టా పునర్నిర్మాణపు గొప్పసమస్యలనుగూర్చి పరిష్కరించుటకును. యుద్దేశించి భారత పటాల సర్వసేనాని రేపు క్వెట్టాకు వెళ్లనున్నారు. జూలై నెల 6 వ తేదికి వీరు మరల సిమ్లాకు వచ్చి చేరగలరని అసోసియేటెడు ప్రెస్సు వారికి తెలియుచున్నది. (అ. ప్రె.)

కాంగ్రెసు ప్రసిడెంటు

అధిక కష్టతరమైన కార్యక్రమమును కొనసాగింపవలసియుండుట

లాహోరు, జూలై 1:—

పంజాబులో తాము ఒనర్చవలసియున్న కార్యక్రమమును పూర్తిచేయుటకు బాబు రాజేంద్ర ప్రసాద్ గారు జూలై 2, 3, 4, 5 తేదులందు విరామము లేని గొప్ప కార్యక్రమమును కొనసాగింపవలసియున్నది. రేపుదయమున వారు మోటారుబండిలో నిచ్చటినుండి బయలుదేరి గుజరన్వాలా, సయ్యల్‌కోటా, అమృతసరము, కార్తారుపూరు, జోలందరు, ఫిల్లాయూరు, లూధియానా, కాన్పూ, అంబాలానగరము అంబాలా కంటోన్మెంటు, కార్నాల్ మొదలగు స్థలములను సందర్శించెదరు. వీనిలో చాల ప్రదేశములందు 8½ గంటలకాలమున కొక్కవ యుండరు. అన్ని చోట్లలోను బహిరంగ సభలందు ఉపన్యసించెదరు. (అ. ప్రె.)

గులాల్‌చందు హత్యానేరము

సెషన్సు జడ్జీతీర్పు

క్రొత్త ఢిల్లీ, జూలై 2:—

అబ్దుల్ గఫూర్, అబ్దుల్ సత్తార్, అబ్దుల్ మజీదులు గులాల్‌చందు హత్యానేరమున ముద్దాయీలు సెషన్సు జడ్జి అబ్దుల్ గఫూరుకు ఉరిశిక్ష విధించి, తక్కినవారిని విడుదలచేసిరి.

రామప్రతాప హత్యానేరమున ముద్దాయీలగు అబ్దుల్ సత్తార్, అబ్దుల్‌గఫూర్, రోషన్‌ఖాన్‌లో అబ్దుల్ సత్తారుకు ఉరిశిక్ష విధించి, తక్కినవారిని విడుదలచేసిరి. రెండు నేరములలో ఆ ప్రూవరు అగు అబ్దుల్ ఖాయూను విడుదలచేసిరి. వారములోగా హైకోర్టు అపీలు చేయుటకు అబ్దుల్ సత్తారు, అబ్దుల్ గఫూర్‌లకు అనుమతి యొసంగిరి. రామప్రతాప 1631 సం మార్చినెలలోను, గులాల్‌చందు 1934 సం జూలయినెలలోను హత్యచేయబడిరి. రామప్రతాపహత్యానేరమున ముద్దాయీలగు మజీదు, దానుఖాను ఇంకాపట్టుబడలేదు. (అ. ప్రె.)

గుంటూరుజిల్లా కాంగ్రెస్‌సంఘము

తెనాలి, జూలై 1:—

కల్లూరి చంద్రమౌళిగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

పైసంఘ నూతనసభ్యులసమావేశము 30-6-35 సాయంత్రము 2 గంటలకు తెనాలిలోని కాంగ్రెస్ కార్యాలయమున శ్రీయుత కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతక్రింద సమావేశమై తక్రింద తీర్మానములను గావించెను.

1. స్త్రీలస్థానమునకు శ్రీమతి గోగినేని భారతీదేవిగారు, గోళ్లమూడి రత్నమ్మగార్లను ఎన్నుకొనిరి.

2. ఆంధ్రులస్థానమునకు శ్రీయుత సన్నిధి రాఘవదాసు, అల్లచలమాదాసుగార్లు ఎన్నుకొనబడిరి.

3. క్రైస్తవస్థానమునకు శ్రీయుత నూతలపాటి జానియేలుగారిని ఎన్నుకొనిరి.

4. జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులుగా శ్రీయుత కల్లూరి చంద్రమౌళిగారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి.

మంతెన వేంకటరాజు,

కార్యదర్శి.

వ్యాయామక్రీడలు

రెండవ టెస్టుక్రికెటు పందెము

ఇంగ్లాండుజట్టు 1 వ ఇన్నింగులో 198 పరుపులు చేయుట

దక్షిణాఫ్రికాజట్టు 2 వ ఇన్నింగులో 6 గురికి 208

లండన్, జూలై 1:—

ఇంగ్లాండుకును, దక్షిణాఫ్రికాకును లార్డ్సు నందు జరుగుచున్న రెండవ టెస్టుక్రికెటు పోటీలో నేడు ఇంగ్లాండుజట్టు ఫలహారకాలమునకు 198 పరుపులతో తమ 1 వ ఇన్నింగులో నందరు అవుటయిరి. సాయంకాలము ఆట ముగియుకాలమునకు దక్షిణాఫ్రికాజట్టు తమ 2 వ ఇన్నింగులో 6 గురికి 208 పరుపులు జేసియుండిరి. దక్షిణాఫ్రికాజట్టుకు చెందిన మిచ్చెల్ గారు కడు అద్భుతముగ ఆడి అవుటు కాకుండ 129 పరుపులు జేయుండిరి.

వెనుకటి రోజున అవుటుకాక నిలిచియుండిన వనూట్ హామండుగార్లు ఇంగ్లాండుజట్టు 1 వ ఇన్నింగును సాగించిరి. వనూట్ గారు నిలుకడతో ఆడుచుండినను వారు 53 పరుపులు జేసినప్పటికి బంతిని నార్సిగారి చేతి కందిచ్చి అవుటయిరి. పట్ క్లిఫ్ గారు ఆటకు వచ్చి 3 పరుపులుమాత్రమే చేయగల్గిరి. హామండుగారు 27 పరుపులతో బాలాస్కాస్ గారిచే బాలుచేయబడిరి. ధారిమాండు గారిని కూడ బాలాస్కాస్ గారు 13 పరుపులతోనే అవుటు గావించిరి. నికాల్సులాంగ్రిజ్జి వెరిటీగార్లుకూడ కొద్దిపరుపులకే అవుటయిరి. ఫలహార కాలములోగా ఇంగ్లాండు జట్టు 1 వ ఇన్నింగు 198 పరుపులకు ముగిసెను.

దక్షిణాఫ్రికా 2 వ ఇన్నింగు

దక్షిణాఫ్రికా జట్టు, మిచ్చెల్ సీడల్ గార్లతో తమ 2 వ ఇన్నింగును ఫలహారానంతరముప్రారంభించిరి. ఇంగ్లాండు బౌలింగు నిస్సారముగ నుండినందున బౌలర్లలో పలుమార్పులు కలుగజేయబడుచుండెను.

మిచ్చెల్ గారు వంద పరుపులు చేయుట

మిచ్చెల్ గారు కడునిలుకడతో తమ నిపుణత కొలది అద్భుతముగ ఆడుచూ ఎక్కువ పరుపులు గావించుచుండిరి. పరుపుల మొత్తము 106 అయియుండినపుడు సీడిత్ గారు 13 పరుపులతో అవుటు గావింపబడిరి. రోవన్ గారు తరువాత మిచ్చెల్ గారిని కలిసికొని యిరువురు బాగుగ ఆడసాగిరి. రోవన్ గారు 44 పరుపులు జేసియుండినపుడు నికాల్సు ఆతనిని యల్. బి. గావించి అవుటుజేసిరి. ఇప్పటికి మిచ్చెల్ గారు తన వందపరుపులు పూర్తిజేసి మొత్తముమీద 139 పరుపులతో అవుటుకాకుండిరి. సాయంకాలము ఆటముగియు కాలమునకు దక్షిణాఫ్రికాజట్టు తమ 2 వ ఇన్నింగులో 6 గురికి 208 పరుపులుజేసియుండిరి. నార్సు, క్యామిరాన్, వాడేగార్లు అల్పమగు పరుపులకు అవుటయిరి. ఆట ముగిసిసపుడు మిచ్చెల్ 129 పరుపులతోను లాంగ్టన్ 11 పరుపులతోను అవుటు కాకుండిరి.

పరుపుల వివరములు

దక్షిణాఫ్రికాజట్టు 1 వ ఇన్నింగు 228

ఇంగ్లాండుజట్టు 1 వ ఇన్నింగు (ముగింపు)

వయాట్ (సి నార్సు (బి) బాలాస్కాస్	53
హామండు (బి) డాల్టన్	27
ఏమ్సు (బి) బాలాస్కాస్	5
హోమ్సు (సి) బెల్ (బి) బాలాస్కాస్	10
లాంగ్రిజ్జి (సి) మిచ్చెల్ (బి) బాలాస్కాస్	27
ధారిమాండు (బి) బాలాస్కాస్	13
నికాల్సు (సి) క్యామిరాన్ (బి) లాంగ్టన్	10
వెరిటీ (యల్. బి) (బి) లాంగ్టన్	17
మిచ్చెల్ (అవుటుకాలేదు)	5
ఎక్స్ట్రాలు	10
మొత్తము	198

బాలాస్కాస్ గారు 49 పరుపులకు 5 గురిని డాల్టన్ గారు 33 పరుపులకు యిద్దరిని, లాంగ్టన్ గారు 18 పరుపులకు యిద్దరిని బెల్ గారు 16 పరుపులకు ఒకరిని అవుటుజేసిరి.

దక్షిణాఫ్రికా జట్టు 2 వ ఇన్నింగు

సీడిత్ (సి) ధారిమాండు (బి) మిచ్చెల్	13
మిచ్చెల్ (అవుటు కాలేదు)	129
రోవన్ (యల్. బి) (బి) నికాల్సు	44
నార్సు (బి) వెరిటీ	2
క్యామిరాన్ (సి) ఏమ్సు (బి) మిచ్చెల్	3
డాల్టన్ (సి) వయాట్ (బి) వెరిటీ	0
వాడే (బి) వెరిటీ	0
లాంగ్టన్ (అవుటు కాలేదు).	11
ఎక్స్ట్రాలు	6
మొత్తము 6 గురికి	208

(రూటరు.)

* * *

వింబిల్డన్ టెన్నిసు పందెములు

బజ్జిగారు ఆస్టిన్ గారిని ఓడించుట

లండను, జూలై 1:—

వింబిల్డన్ టెన్నిసు పందెములలో నేడు స్త్రీల సింగిల్సు పోటీలందు మిస్ హెలెన్ విల్సుమోడీ గారు మిస్. సెవ్‌కోవాగారిని (జెకోస్లావేకియా) ఓడించిరి. 3-6; 6-4; 6-2.

మిస్. జెడ్రో జోవొస్కాగారు (పోలాండు) మిసిగ్ విట్టింగుస్టాల్ గారిని (బ్రిటను) ఓడించిరి. 6-2; 6-2.

పురుషుల సింగిల్సు

పురుషుల సింగిల్సులో వాన్ క్రామ్ గారు (జర్మనీ) మాక్ గ్రాతు గారిని (ఆస్ట్రేలియా) ఓడించిరి. 6-4; 6-2; 4-6; 6-1.

బజ్జిగారు (అమెరికా) బన్నీ ఆస్టిను గారిని (బ్రిటను) ఓడించిరి 8-6; 10-8; 6 4; 7-5.

వింబిల్డనులో జరిగిన పోటీ లన్నిటిలో యీ పోటీ మిక్కిలి ఆకర్షణీయముగ నుండెను. అత్యద్భుతముగ ఆడిన బజ్జిగారి నెదుర్కొనుటకు ఆస్టిన్ గారు చాల పోరు సాగవలసి వచ్చెను. బజ్జిగారు కడుసమర్థతతో ఆడి ఆస్టినుగారిని ఓడింప గలిగిరి. (రూటరు)

* * *

యం. సి. సి. పందెములు హాకీ

బెలిగ్రాపుజట్టు సభకు సైన్యపుజట్టును ఓడించుట

మదరాసు, జూలై 2:—

యం. సి. సి. హాకీ పందెముల సందర్భమున నిన్న చేపాకునందు ముస్లిము యునైటెడు క్లబ్బు వారు సభకు సైన్యపుజట్టును కొంత శ్రమతో 3-2 గోలులతో ఓడింప గలిగిరి. ముస్లిములో ఎప్పటివలె తమ సహజసామర్థ్యములతో ఆడరైరి. వారుపట్టుదలతో నేకీభావము కలిగి అడకపోవుటచే అనేక అవకాశములను గోల్చేయిరి. సభకు సైన్యము వారుకూడ కొన్ని అవకాశములను గోల్చేయినను వారు పట్టుదల జూపిరి. మహబూబు అలీగారు మొదటి గోలు వేసిరి. తరువాత సైన్యపుజట్టువారు ఒకగోలు గావించి ఆరగంట విశ్రాంతి సమయమునకు యిరుజట్లవారు సమానులుగ నుండిరి. రెండవ అరగంటలో ముస్లిములు మరిరెండు గోలులు గావించిరి. సభకు జట్టు ఒకగోలు మాత్రమే వేయగల్గిరి.

రేపటి పోటీ

రేపు 3 వ తేదీ సాయం. 5-10 గం. యం. సి. సి. ఆవరణ యందు సైదాపేట క్లబ్బుకును, మాంబళము క్రికెటు క్లబ్బుకును పోటీ జరుగును.

పర్వత ప్రాంతమున ఘోర మోటారు ప్రమాదము

బండి నదిలోపడుటచే ఒకడు మరణించుట

జబ్బల్పూరు, జూలై 1:—

ఈయూరి బోహరా వర్తకశ్రేష్ఠుడురసూల్ భాయి సులామంజి గారు, బెలిగ్రాఫిస్టు తాజర్ ఆలీ, మరియొక వర్తకుడు మోహననాలి, ఇస్సాకు అనువార్లతోగూడ మందలా అను పట్టణమునుండి నేడు తిరిగి వచ్చుచుండగా పర్వత ప్రదేశమునందు ఒక తిరుగుడువద్ద వారి మోటారుబండి రోడ్డును విడిచి, ప్రక్కననేయున్న వంతెనమీదనుబడి క్రింద యుండు నదిలోనికి పడెను. ఇందు వల్ల రసూలుభాయి వెంటనే ప్రాణములను గోల్పోయెను. మిగిలినవారు చాల ప్రమాదకరమగు గాయములు తగిలి ఒడలెరుగక పడియుండిరి. ఆదారినబోవుచుండిన మోటారుబస్సు వారిని యెత్తుకొని విక్టోరియా ఆసుపత్రిలో చేర్చినది. వీరిస్థితి అపాయకరముగనే యున్నది. మరణించిన రసూల్ భాయి కొరకు, వారి గొప్ప కుటుంబము విలపించుచున్నది. (అ. ప్రె.)

కూపరు పేపరుమిల్లులలో అగ్నిప్రమాదము

లక్నో, జూలయి 1:—

ఉత్తరఇండియా కూపరు పేపరు మిల్లులలో అగ్ని ప్రమాదము సంభవించినది. విడిగా యంత్రములందు పడియుండిన కాగితములు భస్మమైనవి. కాగితపు బస్తాలను పెట్టియుండిన గిడ్డంగులు, యంత్రము లుంచబడియుండిన గదులు మొదలగు ప్రదేశములకు నీ అగ్నిజ్వాలలు ప్రాకుట కుముందుగనే అగ్నిని చల్లార్చు దళమువారు రప్పింపబడిరి. ప్రాణనష్ట మేమియు లేదు కాని విత్తనష్టము మాత్రము కొన్నివేల రూపాయల వరకు నుండును. అయినను ఈ మిల్లులు ఇన్సూర్ చేయబడియున్నందున నష్టపరిహారముగలదు. (అ. ప్రె.)

తెంపులు, పచ్చలు, వజ్రాలతో పొదిగిన నగలకును

శ్రీ లక్ష్మీ జ్యూయెలరీ కంపెనీ

ఎన్నని, లక్ష్మీనారాయణదొరి 1

ప్రొప్రైటరు, విజయవాడ. (7-2)

వాతావరణ స్థితి

1935 సం॥ జూలైనెల 2 వ తేది మంగళవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	జూన్ 1-వ తేదినుండి వర్షము	సామాన్య వర్షము
గోపాలపూర్	91	78	1.1	5.6	—0.8
శ్రీ యువ సం॥రంఆషాఢ శు॥ 3 బుధవారం రాత్రి ఆంధ్రదేశమందు చూడదగిన గ్రహనక్షత్రోదయాస్తోచ్చకాలములు.

1935 సం॥ జూలైనెల 3, 4 తేదీలు.

ఉదయకాలము

గ్రహం లేక నక్షత్రం పేరు	తేది	గం॥	నిం॥
శ్రవణం	జూలై 3	19	16
పూర్వాషాఢ	,,	19	28
ధనిష్ఠ	,,	21	16
శని	,,	22	15
శతభిషం	,,	22	16
పూర్వాభాద్ర	,,	22	57
ఉత్తరాభాద్ర	,, 4	0	3
	,,	0	22
	,,	1	9
		1	56

ఉచ్చకాలము

గ్రహం లేక నక్షత్రం పేరు	తేది	గం॥	నిం॥
హస్త	జూలై 3	18	39
కుజుడు	,,	18	59
చిత్ర	,,	19	22
స్వాతి	,,	19	24
గురుడు	,,	20	52
విశాఖ	,,	21	20
అనూరాధ	,,	22	15
జ్యేష్ఠ	,,	22	31
మూల	,,	23	44
అభిజిత్	,, 4	0	57
ఉత్తరాషాఢ	,,	0	58
	,,	1	46
	,,	1	58
	,,	3	46
	,,	4	46

అస్తకాలము

గ్రహం లేక నక్షత్రం పేరు	తేది	గం॥	నిం॥
పుష్యమి	జూలై 3	20	34
చంద్రుడు	,,	20	52
ఆశ్లేష	,,	20	43
శుక్రుడు	,,	21	53
మఘ	,,	22	5
పూర్వఫల్గుని	,,	23	2
ఉత్తరఫల్గుని	,,	23	36
హస్త	,, 4	1	8
కుజుడు	,,	1	29
చిత్ర	,,	1	51
స్వాతి	,,	1	53
గురుడు	,,	3	21
విశాఖ	,,	3	49
అనూరాధ	,,	4	44
జ్యేష్ఠ		5	0

	మద్రాసు		బరంపురం		గ్రీనిచ్	
	గం॥	నిం॥	గం॥	నిం॥	గం॥	నిం॥
	2	5	41	5	29	4 1
	36	18	27	18	39	20 7



ప్రకటన

ఇందు సూర్యాస్తకాలమునుంచి తిరుగ సూర్యోదయకాలము లోపల కాన్పించు గ్రహనక్షత్రాదుల ఉదయాది కాలములు వ్రాయబడినవి. 4 తేదీన శుక్ర చంద్ర సమాగమమున్ను 5 తేదీన కేతువునకు పునర్వసు నక్షత్రయోగమున్ను, 6 తేదీన శుక్రునకు మఘానక్షత్ర యోగమున్ను, 8 తేదీన ఋజుగతిలో నున్న బుధునకు ఆర్ద్రానక్షత్రయోగమున్ను గల్గును. వీటికి ఫలితముగా ఉత్తమధాన్యములకు ధర పెరుగుటయు, వేరుశెనగపప్పుకు ఈరోజు మొదలు 7 తేదీవరకు ధరతగ్గి, 8 తేదీనుంచి పెరుగుట, వెండి 5, 7 తేదీలలో ధర పెరుగుటయు తటస్థించును. వివరములకు.

చివుకుల వేంకటరమణశాస్త్రి,

భారతజ్యోతిర్విద్యాలయం,

జేమూడు, గుంటూరుజిల్లా

క్వెట్టాభూకంప సానుభూతిసభ

హైదరాబాదు, సికిందరాబాదు స్త్రీలపక్షమున సమావేశ మగుట

యువరాజసతి అధ్యక్షత వహించుట

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, జూను 28:—

"సౌందర్యమునకు నిలయమైన క్వెట్టానగర వాసులకు భూకంపమువలన గలిగిన కష్టములకు సానుభూతిని తెలుపుటకు నేడు మనము సమావేశమైతిమి. మీరందరు నీవరకె అచటి విషాదవార్తలను తెలిసికొని యున్నారు గావున వివరములను తెలుపుటనవసరము. నిస్సహాయులును, కష్టబాధితులునునగు క్వెట్టాప్రజలకు మనము శక్తిలోపము లేకుండునట్లు సర్వవిధ సహాయమును గావించుట కర్తవ్యము. జాయావిజ్ఞాపనలవలన మీరు సర్వసాధారణముగా మనపైగల బాధ్యతను గుర్తించుటకు మార్గదర్శకులుగా నుందురని నాయాశయము" అని నిన్నసాయంత్రము క్వెట్టాభూకంప బాధితులకు సానుభూతిని తెలుపుటకు సమావేశమైన హైదరాబాదు, సికిందరాబాదు స్త్రీలసభయందు రాజకుమారి దుర్గాబాయి దేశంగారు నుడివిరి.

ప్రతి బహిరంగసభయందు స్త్రీసంఘముల ప్రతినిధులును, నగరవిఖ్యాత నారీమణులును, పాల్గొనిరి.

సభ నుపక్రమించుచు హైదరీసతిగారు (సర్ అక్బరు హైదరీగారిభార్య) క్వెట్టా భూకంపమువలన గలిగిన నష్టమును వివరించిరి. పీరుప్రేక్షకురాండ్ర హృదయము నాకర్షించునట్లుగా క్వెట్టా భూకంప బాధితులకు యథాశక్తి సహాయము గావింపవలయునని విన్నవించిరి. రాజకుమారిని నాటి సభాధ్యక్షత వహింపగోరి, మిస్ లీసెల్ గా దీయుపపాదనను సమర్థించిరి.

పిమ్మట శ్రీమతి సరోజినీ నాయుడుగారు దిగువ తీర్మానమును ప్రతిపాదించిరి:—

"హైదరాబాదు, సికిందరాబాదు నగరస్త్రీల యొక్క యీ బహిరంగసభ క్వెట్టాభూకంపమువలన సంభవించిన హృదయ విదారక ప్రాణనష్టమునకును, ఆస్తినాశనమునకును హృదయపూర్వక సంతాపమును దెలుపుచు బాధితులను సర్వవిధ సహాయమును గావింపవలయు నని తీర్మానించుచున్నది."

ఈతీర్మానమును సమర్థించుచు డాక్టరు ఇ. ఎం. పోపుగారు దుర్దృష్టవంతులకు క్వెట్టాప్రజలకు గావింపవలసిన సహాయమును వివరించిరి. దయామయులకు మహాఘనతనర్పించిన శ్రీ నిజాంప్రభువుగారి గొప్పవితరణమునకు కృతజ్ఞత తెలిపిరి.

మిస్ నందీగా రుపన్యసించుచు ప్రేక్షకులు ధనసహాయము గావింపనంతనే బాధ్యత సంపూర్ణమై పోవదనియు, బాధితుల నివారణకై హృదయపూర్వక ప్రార్థనలను సంపవలయు ననియు కోరిరి.

పిమ్మట శ్రీమతి రుస్తుంజీ పరిమాంజీ సతిగారు దిగువ తీర్మానము నుపపాదించిరి.

"ఈసభ గతసంవత్సరము బీహారు భూకంప సమయమున సహాయార్థము స్థాపింపబడిన సహాయసంఘమునకు కార్యక్రమమును పునరుద్ధరించి సమకూర్చిన ధనమును రాజప్రతినిధి సహాయనిధికి పంపుటకు అధికార మొసగుచున్నది."

శ్రీమతి రుస్తుంజీగా రుపన్యసించుచు సంఘము యొక్క కర్తవ్యకార్యమును సులభమొనర్చవలయుననియు, మీకనేక విధములను ఆవశ్యకవ్యయములన్నను క్వెట్టా విషయమునకు ప్రత్యేకత్వము, ప్రాముఖ్యము నొసగి కొంత త్యాగము గావింపవలయు ననియు, గౌరవనీయాధ్యక్షురాలను శ్రీమతి హైదరీ సతిగారు తమ యనారోగ్యతను లెక్కగొనక మానవసౌభ్రాతృత్వమునే దృష్టియందుంచుకొని కృషిసల్పుచున్న విషయమును యెరిగి వారి ననుకరింపవలయుననియు, సౌభ్యమునకయ్యా, సినిమాలకయ్యా వ్యయపరుపబడు మొత్తము నొకమాసము వరకు నిలువచేసి దానిని క్వెట్టా భూకంపబాధితుల కొసగవలయుననియు సభ్యురాండ్రను కోరిరి. ఈ తీర్మానమును మిసెస్ ఆంగ్లుగారు సమర్థించిరి.

పిమ్మట కోశాధికారిణియగు మిస్ లీసెల్ గారు సభయందు ఒసగబడినట్టియు, వాగ్దానము లొసగబడినట్టియు మొత్తముయొక్క వివరములను చదివిరి. రు 1541-4-0 లు కల్దారులను, రు 2847-13-10 లు హాలీలను వసూలయ్యెను.

అధ్యక్షురాలగు రాజకుమారికి, హైదరీసతిగారు కృతజ్ఞతను సూచించిన పిమ్మట సభ సమాప్తమయ్యెను.

సభలో సరోజినీనాయుడుగారి ఉపన్యాసము

నిన్నసాయంత్రము హైదరాబాదు, సికిందరాబాదు నగర స్త్రీలపక్షమున క్వెట్టా నగరమందు భూకంపమువలన నష్టపడిన ప్రజలకు సానుభూతి తెలుపుటకు సమావేశమైన బహిరంగ సభయందు శ్రీమతి సరోజినీదేవిగారిట్లుపన్యసించిరి:—

శ్రీరాజ కుమారియొక్కయు, హైదరీసతి గారియొక్కయు ఉపన్యాసముల వలన క్వెట్టా యందు భూకంపమువలన నష్టపడిన ప్రజలకష్ట చరిత్రను తెలిసికొని యున్నాము. క్వెట్టాయందు మనమిచ్చటకు కనివినియెరుగని విపరీతవార్తలనువిని మన హృదయములు సంక్షోభించు చున్నవి. మన రక్తము గడ్డకట్టు చున్నది. మీరే ప్రదేశవాస్తవ్యులై యున్నను, మీరే తరగతికిని, ఏస్థానమునకును జెందినవారైయున్నను, మీరేభాషను మాటలాడునట్టివారైనను, మీ రేమతమునకు జెందినవారైనను, క్వెట్టాప్రజల కష్టనష్టములను గూర్చి హృదయ పూర్వకముగా విచారించి వారికి సానుభూతిని జూపుట కిదియే తరుణము. ఏ మానవహృదయ మైనను, ఆధారపతితులైనట్టియు, కష్టపరంపరలకు లోనైనట్టియు, ప్రజల స్థితిగతుల నారసి కుందక మానదు.

వేలకొలది ప్రజలు తమ విధ్వంసకర్మములను నెరవేర్చి, నిత్యాచారముగా సంతుష్టిగా భోజనము గావించి, నాటితమ కష్టసుఖములను యాలోచించుకొని, రాబోవుదినచర్యను నిర్ణయించుకొని పగలెల్ల కాముకష్టము గావించి అలసి సొలసి నిదురించినవారి యర్ధరాత్రి సమయమున అకస్మాత్కముగా వారెట్లు తమ యనువులను విడవనాడిరో హైదరీసతిగారు వివరించిరి.

ప్రతిదినమును "ప్రజలు నిరాధారులయి యున్నారు", "వితంతువులై పోయినారు", "అనాథులైపోయినారు", అని బాధితప్రజలనుగూర్చిన విషాదవార్తలు వచ్చుచున్నవి. వారు ఆ ప్రళయమునకు వెదపడకొనుచు, దయార్ద్రహృదయులకు స్థావరమగు సంజాబు, సింధు, రాష్ట్రములలోని నగరములందు తిరుగుచున్నారు. ఇట్టివిషాదవార్తలు మన హృదయములకు సంతాపమును గలిగించుచున్నవి. క్షణమాత్రమున, కనురెప్ప కదలించునంత కాలమున సౌందర్యమునకు నిలయమైన నగరము శవములతో నిండిపోయెను. గొప్ప గొప్పభవనములు నేలమట్టమయ్యెను. పురుషులు, స్త్రీలు, బాలురు యౌవనులు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు భవనముల క్రిందబడి నశించిరి. ఇట్టి హృదయవిదారక పరిస్థితులను గాంచి ఆతను హైదరాబాదీయుడైనను, లేక లండనును నగరవాసియే యైనను, లేక జపానుదేశీయుడే యైనను, లేక మరియే యితర ప్రదేశమునకు జెందినవాడే యైనను, మానవకష్టమును, నిస్సహాయతను గూర్చి యాతడు విచారించుచు, జ్ఞప్తికితెచ్చుకొనును ఆతడే కర్తవ్యమును అపుడు చేయజాలదనని దలచునో దానిని చేసితీరవలయును. ఏమి యొనగడునో దానిని నొసగి తీరవలయును.

లండనులండలి ఉత్తమపౌరజీవనమునకు ముఖ్య కేంద్రమగు "మాన్సన్ హౌస్" నందు సమావేశమైన సభయందు సానుభూతిగలవారును, సహాయులు నొసర్చు నుద్దేశ్యముగలవారును వగు యెందరో పౌరులు ఇటీవలచేల పాడ్లను సమకూర్చి క్వెట్టాభూకంపనిధియందు జేర్చిరని నిన్నటిపత్రికలు తెలుపుచున్నవి. భారతదేశము, దేశాంతరమునందలి వ్యక్తులు గొప్పవిశ్రమల నొందుటయే గాక వ్యక్తిగతముగా బాధితులకు సేవను గావించుటకు గూడ సంసిద్ధులైరి. సమస్త్రీపురుషులు బాధితులకు సర్వవిధ అంగసేవను గావించుటకు కృతనిశ్చయులైరి. ఎందరో బాధితులు రక్షింపబడి బోలాక్ కనుమద్వారా పంజాబునకు సురక్షితముగా జేర్పబడిరి. నేను ఆరోగ్యమును బొందినప్పటికి కష్టపరంపరలకు లోనైయున్న క్వెట్టాకు చేరి పరిస్థితులను జూడనిశ్చయించుకొని యున్నాను. హైదరాబాదు స్త్రీల సానుభూతి సందేశమునొసగి రాయబారి స్థానమున నేనటకు వారు గౌరవప్రదమని తలచుచున్నాను. కాని మీరు కార్యరూపముగా మీసానుభూతిని తక్షణమే జూపుడు. ముఖ్యముగా ధనము గావలసియున్నది. దీనివలన వారి కధిక సౌకర్యములను గలుగజేసి సహాయపడినవారమగుదుము. సాధారణముగా ధనము సైన్యభావముతో జూడబడును. కాని యిదికొన్నితరుణములందు జీవనోద్ధరణము పనికివచ్చుచున్నది. మరణదేశమునుండి గాపాడి ప్రాణప్రదానము గావించుచున్నది. మీరు మహమ్మదీయులైనను, క్రైస్తవులైనను, హైందవులైనను, పారసీలైనను, మీయందరి సానుభూతి యేకప్రయోజనమైనది మాత్రమే గాదని ఋజువుపరచితిరి. కావున యిపుడును గూడ మీరు గొప్ప మొత్తములనొసగి మీ సానుభూతి స్థిరపరచుకొందురుగాక యని నేను విన్నవించుకొనుచున్నాను. బాలికలు మీ సమీపమున కేతెంచి ఏమీ లొసగరాయని ప్రార్థించునపుడు దయచేసి మీరుదానము చేయుడు. ఒసగుడు, మరి యొసగుడని మనమ్మారు కోరుచున్నాను.

దుఃఖకరమగునట్టియు, దౌర్భాగ్యకరమగునట్టియు నాటియాపదయను యొక్క విషాదస్థితిని గూర్చి యోజించుడు! ప్రేమస్వరూపిణి యగు శివుని తొట్లయందులేక భవనములక్రింద స్థాపితమైయుండు దృశ్యమును గూర్చి యోజించుడు! పురుషుల యొక్కయు, స్త్రీలయొక్కయు, దుర్భరదుస్థితినిగూర్చి యోజించుడు! యోజించి యీప్రజలకు మన మెట్టిసహాయమును గావింపజాలుదురో యని మీహృదయములను ప్రశ్నించుకొనుడు. వారికష్టములు నివారణగావింపజాలెదరుయని తలపోయుడు!

గతవత్సరమున భీకరమగు దృశ్యమును గాంచినాము. కాని ఆసమయమున నిట్టి అధికజనష్టము గాలేదు. అపుడు భూకంపము పగటివేళ సంభవించెను. ధననష్టము మాత్రము యింతకంటె హెచ్చుగా నయ్యెను.

అపరిచితుడను నొకసైనికు జెట్టిశౌర్యమును జూపకయే మరణించినను, ఆతడు యుద్ధరంగమందలి యితర సైనికుల శౌర్యమునందు పాలుగొనును. కాని క్వెట్టాయందు యెందరో అపరిచితులు మరణించిరి. క్వెట్టానగరము శ్మశానవాటిగా పరిణమించినది. వారు భవిష్యత్ సంవత్సరమునుగూర్చి యెన్నియో సుఖస్వప్నములను గాంచియుందురు. కాని మందు జరుగబోదాని నెవరు మరచిపోగలరు. నేను జీవనులతో గల మనము లేపెట్టి స్థితియందుండుదుమో యెవరికెరుక!

ఇరవదివాలను సంవత్సరములకు పూర్వము ముప్పదుండానది ఆగ్రహావేశమై యుప్పొంగి హైదరాబాదు నగరమును ప్రవాహమునకు లోనుగా జేసెను. నేటి యీపంఘోరదుర్ఘటనలకు హైదరీ సతిగారు నాడు సిద్ధసంకల్పయై ప్రజలందరికిని సర్వవిధసహాయము గావించెను. నాటినుండియు శ్రీమతిగారు తమ యనారోగ్యమునైతము లెక్కగొనక ప్రజాశ్రేయఃకార్యములందు కృషిసలుపుచున్నారు. సంవత్సరములకు పూర్వము ప్రజాహిత కార్యములందు ప్రవేశించినవారిలో నీమె ప్రథమురాలు.

ఈసభాధ్యక్షతకు శ్రీరాజకుమారిగారు గాక మరెవ్వరు అర్హులుగా నుందురు. రాజకుమారి శైశవప్రాయమునుండియు ప్రజాశ్రేయమునకు కృషిసలుపునది. వారి కష్టనివారణకై, వారి విద్యాభివృద్ధికై ప్రయత్నించునది. ఇట్టి యీయువరాణి మరెవ్వరుత్తములు లభించెదరు. మరొక పర్యాయము బాధితప్రజలకు సహాయము జేయుగోరుచు విరమించుచున్నాను.

* * *

క్వెట్టా భూకంప నష్టపరిహారము

వైసురాయి సహాయనిధి

కిమ్లా, జూను 26:—

వెనుకవచ్చిన మొత్తము పౌనులు	802-0-8
రూపాయిలు	2051796-6-7

నీటిపన్నులు

జపాను పీపుగూర్చు ఎస్పోర్టర్సు అసోసియేషను ఆఫ్ ఇండియా, బొంబాయి	10,000-0-0
మదరాసు మెయిలుపత్రికద్వారా	2154-0-0
కథియవారులో మాంగ్రియలు	
షేకసా హెబుగారు	1000-0-0
తల్చేరు రాజాగారు	1000-0-0
బరోడా గూర్కా రైఫిల్సు	827-8-0
టాంకనువాబుగారు	500-0-0
పర్ అబ్దుల్లాండరు టాటకోహోము గారు పుదుకోట	500-0-0
డాలర మొత్తములు	4323-12-6
రు	2,03303-15-6
మెట్టుమొత్తము	రు. 20,72,100-6-1
	పౌ 802-0-8

అహమదాబాదులో క్వెట్టాదినము

అహమదాబాదు, జూలై 1:—

నిన్న సాయంకాలము గుజరాతు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘ కార్యదర్శి మురార్జీ దేశాయిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది. సభలో ధనమును వసూలుచేసిరి. సానుభూతి తీర్మానము పుపపాదింపబడెను. పలువురు మాటలాడిరి. తీర్మాన మామోదింపబడెను.

భూకంపమువలన నష్టపడినవారికి సింధు దేశమున జూనునెలలో జరిగిన సహాయము

కరాచీ, జూను 26:—

కరాచీ వైద్యశాలలలో చికిత్సను బడయుచున్నవారిలో చాలమందికి ఆరోగ్యము కలిగినందున వారందరును వెళ్లిపోయిరి. వారిలో యితర ఆధారములేనివారు హాజి అనాథశిబిరములలో నున్నారు. ప్రస్తుతము కరాచీలో సివిలు హాస్పిటలులో 96 మందియును, లేడీడఫ్రిను హాస్పిటలులో 18 మందియును, హాకీ శిబిరములో 87 మందియును, హెచ్. వి. మహారట్టా పాఠశాలలో 76 మందియును వున్నారు.

ఇతరులు సింధు మదర్సాలో 400 హాజి సిబిరములో 550, ఇతరులేర్పరచిన ధర్మశాల 600 మొత్తము 1550 మంది యున్నారు. వైద్యశాలలలోనున్న రోగులు 271 మంది. మొత్తము 1821 మంది. ఇంకను తెలుచిస్థానమునందలి గ్రామములనుండి రోజుకు 20, 30 మందియు చీటికి వచ్చుచున్నారు.

కలకత్తా మేయరు నిధి 26000 రూపాయిలు చేరినది. మేయరునిధి స్త్రీలనిధి మున్నగు నిధులవారు కలసి అనుపత్రులలోను శిబిరములలోను వున్న 1821 మందికిని అన్నవస్త్రములు నిచ్చుచున్నారు.

కరాచీనుండి 140 మందిని సుక్కూరునుండి 50 మందిని పీధులను శుభ్రపరచుటకు క్వెట్టాపంపిరి.

సింధుదేశస్థులలో భూకంపమునాడు క్వెట్టాలోనున్నవారి సంఖ్యయును వారిలో మరల వచ్చినవారి సంఖ్యయు యీ దిగువను వివరింపబడెను.

	నున్నవారు	మరల వచ్చినవారు.
హైదరాబాదు జిల్లా	242	187
సుక్కూరు జిల్లా	276	104
సికార్పురు పట్నము	500	400
లార్కానాజిల్లా	142	60
నవాబుషాజిల్లా	535	283
థరపర్కరు జిల్లా	1	,,
దాదుజిల్లా	243	132
ఉత్తర సింధు సరిహద్దుజిల్లా	275	117
	6815	1283

పీరినందరిని క్వెట్టానుండి తీసుకొనివచ్చిన 70 మంది టోంగాబళ్లవారు బళ్లతోను గుర్రములతోను కుటుంబములతోను సికార్పూరులోనే యున్నారు. వారిని ట్రెయినులో డిల్లీకిని లాహోరుకును పంపెదరు అని సింధుకమీషనరు ప్రకటించెను.

లాహోరులో క్వెట్టాదినము

లాహోరు, జూలై 1:—

నిన్నసాయంకాలము బాబూ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతక్రింద నిచట క్వెట్టాదినసభ జరిగినది. రాజేంద్రప్రసాదు, డాక్టరు చోయితరాం గోపిచందుభార్గవ, జయరాందాసు దౌలతరాం గార్లు సభలో మాటలాడిరి.

"క్వెట్టాభూకంపమున నష్టపడినవారికి కాంగ్రెసువారు సహాయము చేయదలచిరిగాని మా సహాయమును దొరతనమువారు స్వీకరింపలేదు. అయినను మేము సహాయమును చేయుబూనితిమి. ఈ సేవకు రాజకీయములతో నెట్టి సంబంధమును లేదు. అని భారత కాంగ్రెసు అధ్యక్షుడగు రాజేంద్రప్రసాదుగారు నుడివిరి.

లాహోరు కాంగ్రెసుసంఘమువారు రాజేంద్రప్రసాదుగారికి 2500 రూపాయల నిచ్చిరి.

(అ. ప్రె.)

* * *

గుంటూరుజిల్లా తెనాలితాలూకా ఈమని యువజనసంఘమువారిచే వసూలుచేయబడి పంపబడిన రు 14 లకు వివరములు

శ్రీపతి పండితారాధ్యుల మల్లిఖార్జునశర్మ, కెద్దిరాజు వెంకటేశ్వరరావు, మట్టెపంట వెంకటేశ్వరరావుగార్లు చెరి రు 1 వంతున 8-0 0, నేలనూతుల వెంకటసుబ్బయ్య, కెద్దిరాజు వెంకటపూర్ణ లక్ష్మీనరసింహరావు, డాక్టరు శ్రీపతి పండితారాధ్యుల మల్లిఖార్జునరావు, అరుమళ్ల రామకోటయ్యచౌదరి, చెన్నంశెట్టి వెంకయ్య, డా॥ వి. వి. యస్. ఆరాధ్య, అంచె రాములింగయ్యగార్లు చెరి అ 8 లు వంతున 3-8-0, అంచె వెంకటసుబ్బయ్య, కొత్తవారి రామస్వామి, కూనల మల్లిఖార్జునరావు, ముదిగొండ పీరేశలింగం, అంచె శివయ్యచౌదరి, కనెగంటి బసవయ్య, మాదిరాజు మృత్యుంజయరావు, పోగుల లక్ష్మీపతి, పండితారాధ్యుల రామలింగయ్య, చిట్టిసేని అచ్చెయ్య, కూనల చినపటుంబరావు, పింగళి హనుమంతరావుగార్లు చెరి అ 4 లు వంతున 3-0-0, కల్యాణం రఘురామయ్య, కనెగంటి జానకిరామయ్యగార్లు చెరి అ 3 వంతున 0-6-0, పొట్టూరి శ్రీనివాసరావు, కనెగంటి నరసింహారావు, సంగాపు రామారావు, అంచె నాగయ్య, ముదిగొండ కోటయ్యశాస్త్రి, పసుమర్తి వెంకన్నాచారయణ, ముదిగొండ బసవయ్య, కనెగంటి వెంకటసుబ్బయ్య, గట్టె రత్తయ్య, షేక్ నుల్తాన్ సాహెబ్, అలపాటి శివయ్య, ప్రయాగ సంగమేశ్వరభాగవతార్, నేలనూతుల నాగయ్య, పులిపాక తిరుమలరావు, కాసర్లేని రామకోటయ్య, ముదిగొండ విశ్వనాథం, వంగర సదాశివయ్య, ఇంపుర పున్నయ్య, మాదిరాజు, శ్రీరామమూర్తి, ముదిగొండ చినమల్లయ్య, పిల్లలమర్రి వీరరాఘవయ్య, తాడిగొండ పూర్ణానందం, శ్రీపతి పండితారాధ్యుల కాళహస్త్రిలింగం, కస్తాల రామకృష్ణయ్య, అంచె ముత్తయ్య, కల్లూరి శంకరయ్య, కూనల వెంకటరత్నం, మునగాల లక్ష్మీనారాయణ (మున్నంగి), మున్నంగి వెంకటప్పయ్య (మున్నంగి), చోడవరపు నాగభూషణంగార్లు (మున్నంగి) చెరి అ 2 లు వంతున 3-12 0, ఆలూరి వెంకటప్పయ్య, సంగాపు విశ్వనాథం భాగవతుల సత్యనారాయణ, త్రిరాములు గారి కుటి ఈమని వెంకటసుబ్బారావు, దేవరకొండ వెంకయ్య, కూనల బసవయ్య, కొత్తమాక వెంకటసుబ్బయ్య, ఈమని విజయరామయ్య, ముదిగొండ మల్లిఖార్జునరావు, కూనల పెద కుటుంబరావు, శ్రీపతి పండితారాధ్యుల సుబ్బారావు (మున్నంగి) గార్లు చెరి అ 1 చొప్పున 0 11-0, కొల్లిపర సుబ్బయ్య పై 6 ల.

వసూలు మొత్తము	14-5-6
ఖర్చులు	0-6 0
పోను మిగతా	14 0 0

* * * *

"మానవసేవయే మాధవసేవ"

దేశాభిమానులారా! ఉదారహృదయులారా! భారతీయ సోదరులారా!

భారతావనియందు వాయవ్యదిశయందున్న బెలూచిస్థానమునకు ముఖ్యనగరమైన క్వెట్టాయందు సుమారు మూడు వారములక్రిందట భయంకర భూకంపము వాతబడి యనేకవేల భారతీయ సోదరులు తమ సిరి సంపదలనైతము విగతజీవులయిరి. అనేక కుటుంబములు నాశనమైనవి. అనేకమందికి గాయములుతగిలి నిరాధారులయి, నిస్సహాయులైయున్న మనసోదరబృందమునకు క్షేమంచు బాధ్యత ప్రతిభారతీయునివిధియైయున్నది. అందులకని కాంగ్రెసు అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ క్వెట్టా భూకంప సహాయవిధిని స్థాపించియున్నారు. అవధికి ప్రతి భారతీయ సోదర సోదరీమణులు తమకు తోచిన లేదనో కణమో సహాయనిధికి సమర్పించి తమ సోదర ప్రేమను వెల్లడిపరచుట మన విధియైయున్నది. ఉదారహృదయులందరు కాంగ్రెసు ఆజ్ఞను శిరసావహించి కాంగ్రెసు అధ్యక్షుని సహాయనిధికి ధనము నొసంగ ప్రార్థితులు.

యువజన సంఘము, ఈమని.

వెల్లింగ్టన్ సినిమా ప్రొప్రయిటర్లు సంతోషపూర్వముగా విన్నవించు

గొప్పప్రారంభదినము

వెస్టు ఎండ్ టాకీస్ (మిడ్‌లండ్-థియేటరు)

భక్తరామదాసు

బొంబాయి రంజిత్ స్టూడియోలో కోయంబత్తూరు పరమేశ్వర సౌండ్ పిక్చర్సువారిచే తయారుచేయబడినది.

1935 జూలై 3 వ తేదీ బుధవారము

ప్రతిరోజు రెండుప్రదర్శనములు
సాయంత్రము 6-15, రాత్రి 9-30

శని, ఆదివారములు
మ్యాటినీ 3-15 గంటలకు

CLAUDETTE COLBERT చెప్పునది

అవింపుడు:

ఈనిపుణులోను ఇంగ్లండులోను గల 857 మంది మేటి ఫిల్మునాటకులలో 848 గురు, వారి దివ్య సౌందర్య పరిపోషణమునకై లక్సు టాయిలెటు సబ్బుపైనే ఆధారపడియున్నారు. ఇక పెద్దపెద్ద ఫిల్మస్టూడియోలన్నిటిలోను అత్యంత పరిగణింపబడునదిగ. పర్యటనలందు కష్టమేమి కుదురుకొనియుండు మానవ్యములు వన్నెటిమీలక్సు టాయిలెటు సబ్బుయొక్క స్వచ్ఛమైన మరుగు—సమాలముగ రూపు నూనె, చర్మమునకు నైర్మల్యమును మృదులతయు ఒసగుచున్నవి. సినిమాకాదు ఫిల్మనాటకులవలె లక్సు టాయిలెటు సబ్బునే వాడుకొను సౌందర్యమును కాపాడుకొనుడు.

ఫిల్ముతారలకు సౌందర్యము పరుకార్చుటలో పేరుగన్న సబ్బు.

Star of Paramount Pictures.

మధుర పరిమళ మిళితమైన లక్సు టాయిలెటు సబ్బు ఉపయోగించితివేని, దివ్య వర్చస్సు ఎంత సుకరముగ అలవడునో నీకే తెలియును.

LUX TOILET SOAP

X-LTS 358-50 I

MADE FOR LEVER BROTHERS (INDIA) LIMITED

TELUGU

నాగపూరి యూనివర్సిటీ

పట్ట ప్రదానోత్సవము డిసెంబరు 7 వ తేదీన జరుగును

ఆ సమయమున యం. ఆర్. జయకర్ గారు ఉపన్యసించెదరు

నాగపూరు, జూలై 1:—

మరు కాన్వొకేషను డిసెంబరునెల 7 వ తేదీన జరుగుటకు ఛాన్సలర్ గారు నిర్ణయించిరి. యం. ఆర్. జయకర్ గారు పట్టప్రదానోత్సవ సమయపు ఉపన్యాసము నొసంగ కలరని యెంచబడుచున్నది. (అ. ప్రె)

డా॥ జి. డి. నోక్సుగారు

తిరువాన్కూరికి పబ్లికు సర్విస్ కమిషనరుగ నియమింపబడిరి.

తిరువనంతపురము, జూలై 1:—

పబ్లికుసర్వీసులకు అభ్యర్థులను ఏరుటకు కేంద్ర అధికారి యొకడుండుట ఉత్తమ మనియు, అందువలన పబ్లికు సర్వీసు కమిషనరును తిరువాన్కూరి ప్రభుత్వము నియమించ నిశ్చయించినదనియు, నిటీవల ప్రకటింపబడియుండెను. ఆ నిశ్చయము ననుసరించి తిరువాన్కూరు హైకోర్టులో జడ్జిగాయున్న డా॥ జి. డి. నోక్సుగారిని తిరువాన్కూరు ప్రభుత్వమువారు పబ్లికు సర్వీసు కమిషనరుగ యిప్పుడు నియమించిరి.

నోక్సుగారు తమ శ్రోత్త యుద్యోగమును త్వరలో స్వీకరింపగలరు. ఒకటిన్నర సంవత్సరమునకుముందు తిరువాన్కూరు సంస్థానము నోక్సుగారిని ఇంగ్లాండునుండి నేనుగా రప్పించి జడ్జి పని యిప్పించియుండెను. తరువాత, పబ్లికుకమిషనును స్థాపించుటకును, పబ్లికు సర్వీసులకు అభ్యర్థులను ఏరుకొనుటకు నెట్టి సూత్రములను పాటింపదగునోనని వేదించుటకునోక్సుగారు స్పెషల్ ఆఫీసరుగ నియమింపబడియుండిరి. (అ. ప్రె.)

గుడివాడలో కాంగ్రెసు ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

గుడివాడ, జూన్ 30:—

గుడివాడ పట్టణ కాంగ్రెసు సంఘోద్యోగీయులును, గుడివాడ ఫిర్కా కాంగ్రెసు సంఘమునుండి, తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘమునకు ప్రతినిధుల నెన్నుకొను నిమిత్తమును, నిన్నటిదినము సాయంకాలము కమ్మవారిసత్రములో ఎన్నికోద్యోగి శ్రీయుత కేతవరపు లక్ష్మీనరసింహారావు పంతులుగారి అధ్యక్షతను గుడివాడపట్టణములోని కాంగ్రెసు సభ్యులజనసమావేశమయిరి. ఆసభలో శ్రీయుతులు గోనుగుంట్ల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, కేతవరపు లక్ష్మీనరసింహారావు మూడెడ్ల రామారావు, తిరుకొండ్లగారి వెంకటదాసు, కూరాళ్ల మాధవరావు, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి విష్ణురావు, గొరిజ సూర్యనారాయణ, గొరిపర్తి, బసవశాస్త్రి, శివలెంక పున్నయ్య పంతులుగారలు గుడివాడ పట్టణ కాంగ్రెసుసంఘ నిర్వాహకోద్యోగులుగ నెన్నుకొనబడిరి. అందు గోనుగుంట్ల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు అధ్యక్షులుగను, కేతవరపు లక్ష్మీనరసింహారావు పంతులుగారు, మూడెడ్ల రామారావుగారలు కార్యదర్శులుగను నెన్నుకొనబడిరి.

పిమ్మట తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘమునకు పట్టణ ఫిర్కానుండి శ్రీయుతులు గోనుగుంట్ల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి, కేతవరపు లక్ష్మీనరసింహారావు, మూడెడ్ల రామారావుగారలు ప్రతినిధులుగ నెన్నుకొనబడిరి.

పామర్రు ఫిర్కాఎన్నికలు

ఎన్నికోద్యోగి శ్రీయుత వీరపనేని గోపాలకృష్ణయ్య చౌదరిగారు నిన్నటిదినము 3-30 గంటలకు పామర్రు సత్రములో పామర్రు ఫిర్కా కాంగ్రెసుసంఘ కార్యనిర్వాహకోద్యోగీయుల ఎన్నికలను, ఫిర్కా సంఘమునుండి తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘమునకు ప్రతినిధుల నెన్నికలను జరిపిరి. ఫిర్కా సంఘ కార్యనిర్వాహక సభ్యులుగ శ్రీయుతులు దావులూరి సూర్యనారాయణగారు (పసుమర్రు) గుళ్లపల్లి రామబ్రహ్మంగారు (కురుమద్దాలి) పొట్లూరి సుదర్శనదాసు (జమీగొల్వేపల్లి) వీరపనేని గోపాలకృష్ణయ్య చౌదరి (అడ్డాడ) అయినంపూడి శ్రీనివాసులు (అయినంపూడి) బుల్సు విశ్వేశ్వరరావు (పెనుజెంధ్ర) నందిపాటి వెంకటరెడ్డి (పామర్రు) మిక్కిలి నేని రామకోటయ్య (పెదమద్దాలి) నిమ్మగడ్డ వీరభద్రయ్య చౌదరి (పుసులూరు) కాశీనాథుని వీరమల్లయ్య అయ్యవారు (ఎలకుర) ఎన్నుకొనబడిరి. వీరలో దావులూరి సూర్యనారాయణగారు అధ్యక్షులుగను, గుళ్లపల్లి రామబ్రహ్మంగారు ప్రధానకార్యదర్శిగను, పొట్లూరి సుదర్శనదాసుగారు సహాయకార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

పిమ్మట శ్రీయుతులు కొట్రగడ్డ రాజగోపాలరావుగారు జమీగొల్వేపల్లి జొన్నవ సీతారామయ్యగారు (పసుమర్రు) కూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘమునకు ఫిర్కా సంఘప్రతినిధులుగ నెన్నుకొనబడిరి.

విజయనగరము

కాంగ్రెసు ఎన్నికలు

విజయనగరం, జూన్ 30:—

నిన్న సాయంకాలము 5 గంటలకు కాంగ్రెసు భవనమందు శ్రీయుత వి. ఎస్. శాస్త్రిగారి అధ్యక్షత క్రింద నూతన కార్యనిర్వాహక సంఘమెన్నుకొనుటకు కాంగ్రెసు సభ్యులు సమావేశమైరి. ఈ క్రింది కార్యనిర్వాహక వర్గ మెన్నుకొనబడెను.

అధ్యక్షులు 1:— పూసపాటి లక్ష్మీ నృసింహరాజు గారు.

కార్యదర్శి 2. కరుణాకరం సుబ్బారావుగారు. సభ్యులు 3. శ్రీపాద వెంకటనారాయణ 4. శ్రీమతి మూలా వెంకటాంబ 5 గోకా తమ్మయ్య (ఆదిఆంధ్ర) 6. పసుమర్తి వీరభద్రస్వామి 7. కాశీ సుబ్రహ్మణ్యశాస్త్రి 8. మూరంపల్లి రెడ్డిగారి విజయరామయ్య 9. చెర్లూరు సుబ్బారావు 10. నారాయణం వెంకట చలపతిగారలు.

జిల్లా కాంగ్రెసు సభ్యులుగ 1. పూ. లక్ష్మీ నృసింహరాజు 2. కరుణాకరం సుబ్బారావు 3. శ్రీపాద వెంకట నారాయణ 4. శ్రీమతి మూలా వెంకటాంబ 5. వి. ఎస్. శాస్త్రిగార లెన్నుకొనబడిరి. (స్వ. వి.)

ఆలమూరు ఫిర్కా కాంగ్రెసు సంఘ సమావేశము

ఆలమూరు ఫిర్కా కాంగ్రెసు మహాజనసభ ది 27-6-35 సంగీరం తేదీన మ. రా. శ్రీ. నరసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద నర్మపూడి గ్రామములో జరుపబడినది. తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘమునకు ఈఫిర్కా తరపున అయిదుగురు సభ్యులను ఫిర్కా కాంగ్రెసు సభ్యులను ఫిర్కా కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘమునకు 7 గురు సభ్యులను ఎన్నుకొనబడిరి. జిల్లా కాంగ్రెసు సంఘమునకు శ్రీయుత నరసింహదేవర సత్యనారాయణ, ఉప్పులూరి రామమూర్తి, ఈదర దొరయ్య, తిర్నాతి సూర్యనారాయణ, బుల్లెమ్మడి బుచ్చి వెంకట్రావుగార్లు, ఫిర్కా కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘమునకు శ్రీయుత నరసింహదేవర సత్యనారాయణగారు అధ్యక్షులుగను, ఉప్పులూరి రామమూర్తిగారు కార్యదర్శిగను, ఎన్నుకొనబడిరి. (ఒ. వి.)

గుంటూరు

(స్వకీయ విలేఖరి)

గుంటూరుపట్టణ కాంగ్రెసుసంఘ ఎన్నికలు

కొందరు సభనుండి వెడలిపోవుట

గుంటూరు, జూన్ 30.—

నిన్నటిరోజు సాయంత్రము 5 గంటలకు గుంటూరుపట్టణ కాంగ్రెసు సంఘఎన్నికలు ఎలక్షను ఆఫీసరు డాక్టర్ చిదానందంగారు జరిపిరి. నిన్నటి మధ్యాహ్నమునుండియే ఎన్నికల స్థలమగు శ్రీ మద్ది వెంకటసుబ్బయ్యగారి తులాభారభవనమునకు మ్యునిసిపల్ మోటారు లారీలమీద జనులు వచ్చుట ప్రారంభమయ్యెను. ఎన్నికలకైయనుకు షుమారు 800 మంది జనులు సదరు ప్రదేశమునకు చేరిరి. ఎన్నికస్థలము ఒక పొకలో ఏర్పఱచిరి. అందు షుమారు 2 బందలమంది మాత్రమే ఉండుటకు అవకాశముకలదు. తతిమ్మా జనులు అందరు బయటనే నిలబడిపోయిరి. యిందుమూర్చి చాలామంది ఎలక్షను ఆఫీసరుగారిని అడుగగా బాయిట్టమని సెలవిచ్చిరి. ఎలక్షను ఆఫీసరుగారి ప్రక్కనే నరసింహారావుపంతులుగారు వారి పార్టీవారైన మునిసిపల్ కవున్సిలర్లు కొందరు ఆసీనులైరి. ఎలక్షను ప్రారంభింపబడగానే కొందరుసభ్యులు ఎలక్షను ఆఫీసరుగారిని యిచ్చట కూర్చున్నవా రెల్లరు కాంగ్రెసుసభ్యులని ఎట్లా. కొందరు కూలీలగాంధలను ముందు ఉంచుకొన్నంత మాత్రమున వారెట్లాసభ్యులయ్యెదరని అడుగగా బాయిట్టమని సెలవిచ్చిరి. అభ్యర్థుల నామములు ఎలక్షను ఆఫీసరుగారు చదివినప్పుడెల్లా యీ మ్యునిసిపల్ కవున్సిలర్లు అందరు చేతులు ఎత్తడము వారి తోపాటు వారి ముందు కూర్చొన్నవా రందరు చేతులెత్తి కేకలు పెట్టడము బయట ఉన్న జనమంతా చేతులెత్తినను వారిని చూచువారు లేరు. అందుమీద ఈ అన్యాయమునుగూర్చి కొందరు అభ్యర్థులు ఎన్నికలు సక్రమముగా జరుపట లేదనియు, ఒక పార్టీసెడుగా జరుపుచున్నారనియు మహాపవిత్రమైన యీ కాంగ్రెసుసంఘ ఎన్నికలు యిట్లు జరుపట ధర్మము గాదని తలంచి వారిఉద్దేశ్యములను ఎలక్షను ఆఫీసరు గారికి తెల్పి సభనుండి వెళ్లిపోయిరి. గుంటూరు పట్టణకాంగ్రెసు సంఘమున కధ్యక్షులుగా పోటీచేసినవారిలో శ్రీ ఉప్పటూరి వెంకటపున్నయ్యగారు వారి అభ్యర్థిత్వమును వదలుకొన్నందున శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారిని శ్రీ జేతభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారికిన్ని పోటీ జరిగెను. శ్రీ వెంకటప్పయ్య పంతులుగారికి ఒక్క వోటును రాలేదని నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారు ఎన్నుకోబడినట్లు ప్రకటింపబడెను. తతిమ్మాపర్కింగ్ కమిటీస్థానములకును, జిల్లాసంఘ సభ్యులను శ్రీ నరసింహారావు పంతులుగారి పార్టీవారే ఎన్నుకోబడినట్లు ప్రకటింపబడెను. ఎన్నికలనుగూర్చి చాలామంది అభ్యంతరపిటీషనులను పెట్టిరి ఇదివరలో ఎన్నడును యిట్టివిధముగా కాంగ్రెసు ఎన్నికలు జరిగియుండలేదు. ఈ ఎన్నికలు చాల అక్రమముగా జరిగిన వని చాలామంది ప్రజలు తలంచుచున్నారు. రాష్ట్రసంఘాధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు గుంటూరునందే ఉండిరి.

రథోత్సవము కేసు అపీలు

మంగళగిరి రథోత్సవము కేసు తీర్పు నిన్నటిరోజు గుంటూరుజిల్లా కోర్టులో అపీలు చేయబడెను. ముద్దాయిల తరపున శ్రీయుతులు ప్రథల రామప్రహ్మం, వి. ఎ. బి ఇ. గారును, బింజమూరి అనంతాచార్యులు బి. ఏ. బి. యల్. గారును అపీళ్లను దాఖలుచేసిరి.

హిందూకాలేజి

గుంటూరు టవున్‌హైస్కూలును కాలేజీ చేసిన సందర్భమున జులై ఒకటవ తేదీన కాలేజీ ప్రారంభోత్సవము జరుపు ప్రయత్నములుగావించుచున్నారు. కాలేజీ భవనమునకు ఆనుకొనియే విద్యార్థులకు హాస్టలు ఏర్పఱ 8. విద్యార్థులుకూడా చాలా ఉత్సాహముతో యీకాలేజీయందు చేరుచున్నారు. రాయలసీమ, నిజామురాష్ట్రముల నుండి చాలామంది విద్యార్థులు దరఖాస్తులను పంపుచున్నారు. ఈ కాలేజీయందు లెక్చరర్లుగా పట్టపరీక్షలలో ప్రథములును, యూనివర్సిటీలో ప్రథములుగా ఉత్తీర్ణులై బోధనాపద్ధతులలో మంచి అనుభవముగలవారును కడుసమర్థులు అగువారు ఏర్పడినందున యీకాలేజీ ఎక్కువ వృద్ధిలోనికి రాగలదని తలంచుచున్నారు.

ఆదివెలమ శ్రేయోభివర్ధనీ సంఘము

శ్రీ ఆదివెలమ శ్రేయోభివర్ధనీ సంగమువారు 27-6-35 వ తేదీన మహారాజశ్రీ జిల్లా రిజిస్ట్రారు వారి అధ్యక్షతను గుంటూరునందు సభ జరిగెను.

ఆదివెలమ శ్రేయోభివర్ధనీసంఘమువారు మహారాజ శ్రీ రావుబహద్దూర్ పాకల వెంకటరమణరావు బి. ఎ. బి. యల్. గారు మద్రాసు హైకోర్టు జడ్జిగా ఏర్పడినందున వారిని అభినందించుచూరికి ఆయనారోగ్యములు భగవంతుడు అనుగ్రహించుగాక యని కోరుచున్నారు.

ఈసంఘము 20 సంవత్సరములక్రింద రిజస్టరీ చేయబడి తదాది ఎక్కువ అభివృద్ధిలో నున్నది. ఈసంఘమునుండి విద్యార్థులకు ఉచితవేతనములు నుమారు 40 మందికి ఒసంగబడుచున్నవి. నూతన సంవత్సరమునకుకూడ విద్యార్థులకు వేతనములు ఒసంగబడును గాన విద్యార్థులు వెంటనే సదరు సంఘకార్యదర్శి అయిన శ్రీ డాక్టర్ సి. హనుమంతరావు గారు గుంటూరుకు పంపుకోవలసినదిగా కోరుచున్నారు.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

అధ్యక్షుని యెన్నిక

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, జూన్ 30:—

నేడు (30-6-35) సాయంకాలము నెల్లూరు జిల్లా కాంగ్రెసు సంఘమునకు నూతన ఎన్నికలు జరుగుటకుగాను, శ్రీయుత బొమ్మా శేషురెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. నూతన జిల్లా కాంగ్రెసు సంఘసభ్యులు హాజరయియుండిరి.

1. నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘసభ్యులుగా కోరాబత్తుని చిన్నయ్య, సుకవల్లి, రాఘవులు, గార్లును హరిజనుల తింపున మహమ్మదీయుల తరుపున షేఖరబడె సాహెబు, గారిని, క్రైస్తవుల తరుపున చిన్నయ్యగారిని కో ఆప్ట్ చేయబడెను.

2. శ్రీయుత వెన్నెలగంటి రాఘవయ్య బి. ఎ: బి. యల్ గారు అధ్యక్షులుగా యుండవలయు నని వేమూరి లక్ష్మయ్యగారు ఉపపాదించిరి. గండవరపు హనుమారెడ్డిగారు బలపరచిరి. ఏకగ్రీవముగా శ్రీయుత వెన్నెలగంటి రాఘవయ్యగారు ఎన్నుకొనబడిరి.

కాంగ్రెసు అధ్యక్షుడు గంభీరోపన్యాసము నొసంగిరి.

సాయంకాలము తిరుగా 6-30 గంటలకు నెల్లూరుజిల్లా కాంగ్రెసు సామాన్యసభ జరుగును అని అధ్యక్షుడు ప్రకటించెను.

సాయంకాలము తిరుగా నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘసామాన్యసభ శ్రీయుత వెన్నలగంటి రాఘవయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది.

గడిచిన సంవత్సరమునందు పాతకమిటీచేసిన సేవను ఈ సంఘమునుకొని యామోదించారు.

కాబినేట్

తరువాత అధ్యక్షుడైన శ్రీయుత వెన్నెలగంటి రాఘవయ్యగారు క్రింద సభ్యులను కార్యనిర్వాహకవర్గమునకు నామినేటు చేసిరి.

కార్యదర్శులు

1 గండవరపు హనుమారెడ్డి (జెనరల్ కార్యదర్శి) 2. వేమూరి. లక్ష్మయ్య 3. అన్నాబత్తుని శ్రీరామమూర్తి 4. వోరుగంటి. వేంకటసుబ్బయ్య (ట్రెజరర్)

కార్యనిర్వాహకవర్గము

5. ముత్తరాజు. గోపాలరావు 6. మున్నిపల్లి హనుమంతరావు. 7. బొమ్మా శేషురెడ్డి, 8. బెజవాడ గోపాలరెడ్డి, 9. రెంటాల కృష్ణయ్య, 10. అక్కరాజు. వెంకటరమణయ్య, 11 సుఖవల్లి రాఘవులు, 12. యమండ్ర సంజీవయ్య, 13. మునివేని వెంకటసుబ్బమ్మ, 14 కీలం సుబ్బరామానాయుడు గారలు.

రేపల్లె

(స్వకీయ విలేఖరి)

రేపల్లె ఫిర్కా కాంగ్రెసు ఎన్నికలు

రేపల్లె, జూన్ 28:—

రేపల్లె ఫిర్కా కాంగ్రెసు మెంబర్లు నిన్న సాయంత్రము పేటేరులో సమావేశమై రేపల్లె ఫిర్కా నియోజకవర్గమునకు గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీకి సభ్యునిగా శ్రీయుత పలివేటి నాగేశ్వరావుగారిని ఎన్నుకొనిరి.

పల్లపట్ల ఫిర్కా కాంగ్రెసు ఎన్నికలు

రేపల్లె తాలూకా పల్లపట్ల ఫిర్కా కాంగ్రెసు మెంబర్లు నిన్న సాయంత్రము సమావేశమై పల్లపట్ల ఫిర్కా తరపున శ్రీయుత కటికనేని వెంకట హనుమంతరావుగారిని గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘమునకు సభ్యునిగా నెన్నుకొనిరి.

విషజ్వరము

రేపల్లె తాలూకాలో సన్నిపాత జ్వరములు, మ్యుమోనియా జ్వరములు అపరిమితముగానున్నవి. నిన్నరాత్రి సన్నిపాత జ్వరముచే 19 దినముల బాధపడి రేపల్లె వకీలు శ్రీయుత తురగా రాధాకృష్ణమూర్తిగారి పత్నిమణి చనిపోయెను. వీరికి మూడు సంవత్సరముల కుమార్తెకలదు.

ఈ పక్షములలో పెసుపులి వర్రులో సన్నిపాత జ్వరముచే వలంగురు చనిపోయిరి. ఇంకను పలువొట్ల ఈ శ్లేష్మాయిడ్ జ్వరములు ప్రబలుగానున్నట్లు తెలియుచున్నది.

గంపలగూడెం ఫిర్కా గ్రామ కాంగ్రెసు సంఘముల యెన్నికలు

28-6-35 ఉదయం గం 8 లకు సీతారామస్వామివారి దేవాలయం వద్ద సమావేశమైయిరి దినవారిని ఫిర్కా గ్రామసంఘములకు యెన్నుకొనబడిరి.

అధ్యక్షులు:—శ్రీ రాజా కోలగిరి వెంకట కృష్ణారావు బహద్దరు జమీందారుగారు.

కార్యదర్శి:-మురుకుంట్ల వెంకటప్పయ్యగారు.

వర్కింగుకమిటీ:—1.కొత్తసంట్లఅంబయ్యగారు 2. కరాయ వీరాస్వామిగారు 3. పెమ్మరాజు వేణుగోపాల కృష్ణమూర్తిగారు 4. పంతపూరి నారాయణరావుగారు 5. పేట బాపయ్యగారు.

జిల్లాకాంగ్రెసు సభ్యులుగా పేట బాపయ్యగారు యేకగ్రీవముగా యెన్నుకొనబడిరి.

మురుకుంట్ల వెంకటప్పయ్య,
కార్యదర్శి.

గంపలగూడెం ఫిర్కాయెన్నికాధికారి 28-6-35.

బాపట్ల పట్టణ ఫిర్కా

కాంగ్రెసు ఎన్నికలు

(స్వకీయ విలేఖరి)

బాపట్ల, జూన్ 28:—

బాపట్ల పట్టణ ఫిర్కాల కాంగ్రెసు సంఘముల ఎన్నికలు 27-6-35 వ తేదీన శ్రీ భావనారాయణస్వామివారి ఆలయమువద్ద సాయంకాలము 5 గంటలకు శ్రీయుత బొడ్డుపల్లి వెంకటసుబ్బయ్య శర్మగారి యాజమాన్యమున జరిగినవి.

బాపట్ల పట్టణ కాంగ్రెసు సంఘ సభకు శ్రీయుత శిష్టా సాక్షి సోమయాజులు అడ్వకేటుగారిని అధ్యక్షులుగను, శ్రీయుత కప్పగంతు శ్రీరామమూర్తిగారిని కార్యదర్శులుగను, శ్రీయుతులు వేదాంతం వాసుదేవరావు బి. ఏ, బి. యల్. (2) మల్లాది యజ్ఞనారాయణ పంతులు అడ్వకేటు, (3) బొడ్డుపల్లి వెంకటసుబ్బయ్య శర్మగార్లను కార్యనిర్వాహక వర్గముగను, యీ సంఘమునుండి శ్రీయుత మాధవపెద్ది కాళిదాసుపంతులుగారిని జిల్లా కాంగ్రెసుసంఘసభ్యులుగను ఎన్నుకొనిరి. ఇంకను కొంతమంది కార్యనిర్వాహకసంఘసభ్యులగను ఎన్నుకొనుటకు అధ్యక్షునికి అధికారమిచ్చిరి.

పర్చూరు ఫిర్కా ఎన్నికలు

బాపట్లతాలూకా పర్చూరు ఫిర్కా కాంగ్రెసు సంఘసభకు శ్రీయుత కొణికి లక్ష్మీనారాయణగారు అధ్యక్షులుగను, శ్రీయుత పతంగి లక్ష్మీనారాయణగారు కార్యదర్శులుగనూ, శ్రీయుత స్థానం రామకృష్ణయ్యగారిని కార్యనిర్వాహక వర్గసంఘ సభ్యులుగను శ్రీయుత కప్పగంతు శ్రీరామమూర్తిగారిని ఈ ఫిర్కా నుండి జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులుగను, ఎన్నుకొనుటకూ, కార్యనిర్వాహకవర్గసంఘసభ్యులను ఎన్నుకొనుటకు అధ్యక్షులకు సర్వాధికార మొసంగిరి.

పెదనందిపాడు ఫిర్కా ఎన్నికలు

బాపట్ల తాలూకా పెదనందిపాడు ఫిర్కా కాంగ్రెసు సంఘ సభకు శ్రీయుత లావు అంకమ్మగారిని అధ్యక్షులుగను, శ్రీయుత ఒట్టికూటి జగన్నాథం గారిని కార్యదర్శులు నూ, శ్రీయుత లావు రామకృష్ణయ్యగారిని కార్యనిర్వాహకవర్గ సంఘ సభ్యులుగనూ, శ్రీయుత కొల్లా వెంకయ్యగారిని జిల్లా కాంగ్రెసు సంఘ సభకు ఈ ఫిర్కానుండి సభ్యులుగను ఎన్నుకొనిరి.

కారంచేడు ఫిర్కా ఎన్నికలు

బాపట్ల తాలూకా కారంచేడుఫిర్కాకాంగ్రెసు సంఘసభకు శ్రీయుత యనమండ్ర వెంకటప్పయ్యగారిని అధ్యక్షులుగను, శ్రీయుత పాతిన వెంకన్నగారిని కార్యదర్శులుగను, శ్రీయుతగోరంట్ల లింగయ్యగారిని కార్యనిర్వాహక వర్గ సంఘ సభ్యుడుగను, యీ ఫిర్కానుండి శ్రీయుతయనమండ్ర వెంకటప్పయ్యపంతులుగారిని జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులుగనూ ఎన్నుకొనిరి.

పిమ్మట శ్రీయుత కప్పగంతు శ్రీరామమూర్తి పంతులుగారి యాజమాన్యమున బాపట్లతాలూకా జమ్ములపాలెం ఫిర్కా కాంగ్రెసు సంఘ సభకు ఎన్నికలు జరుపబడి శ్రీయుత బొడ్డుపల్లి కృష్ణమూర్తిగారిని అధ్యక్షులుగను, షేక్ సబీబ్ సాహెబు గారిని కార్యదర్శులుగను, ఎన్నుకొని కార్యనిర్వాహకవర్గ సంఘసభ్యులను అధ్యక్షులచే ఎన్నుకొనుటకు అధికార మొసంగిరి.

బాపట్ల ధర్మపఠనమందిరము స్వాధీనపర్చు విషయము

శ్రీయుత జిట్టా అప్పయ్యగారి ధర్మపఠనమందిరము పంచాయతీబోర్డువారు స్వాధీనపర్చుకొను విషయములో వ్రాత పూర్వకమైనఉత్తరప్రత్యుత్తరములు వీరిరువురికిని జరుగలేదనియు, అట్లు స్వాధీనపర్చుటకు శ్రీ అప్పయ్యగారు సమ్మతిని తెలిపుచ్చలేదనియు, తెలియుచున్నది.

తూర్పు గోదావరి

11,133 కాంగ్రెసు సభ్యులు జేర్చబడిరి

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, జూన్ 30:—

తూర్పు గోదావరిజిల్లాలో 11,113 కాంగ్రెసు సభ్యులు జేర్చబడినట్లు ఎలక్షను ఆఫీసరు కళా వెంకట్రావుగారు ప్రకటించిరి. పట్టణములు:- అమలాపురము 102, రాజమండ్రి 1115, కాకినాడ 586, సామర్లకోట 72, పెద్దాపురము 139, పిఠాపురము 84 - వెరసి 2047. గ్రామములు:- అమలాపురము 2010, రాజోలు 643, రాజమండ్రి 1513, రామచంద్రపురము 1236, కాకినాడ 1336, పిఠాపురము 701, తుని 350, కొత్తపేట 1245, పెద్దాపురము 52 వెరసి 9086.

కాకినాడతాలూకాలో జిల్లా సంఘ సభ్యులు

కాకినాడతాలూకాలోని ఫిర్కాలనుండి ఈ దినవారు జిల్లా సంఘసభ్యులుగా యెన్నుకొనబడిరి. శ్రీ మెల్ల సత్యం, కె. దయానందరాజు, కంభంపాటి సోమయాజులు, పుల్లపణిశాస్త్రి, చెలికాని సూర్యనారాయణమూర్తి, మల్లిపూడిపల్లంరాజు, చెలికాని బుచ్చివెంకట్రావు, పి. వెంకట కొండయ్య, మొ. తిరుమలరావు, గ. సత్యవీరభద్రరావు, దాట్ల సూర్యనారాయణరాజు, డాక్టరు చెలికాని రామారావు, యార్లగడ్డ తమ్మయ్య, శ్రీమతి వేమగంటి పాపాయమ్మగార్లు.

తెనాలి

జిల్లా కాంగ్రెసుసంఘ అధ్యక్షుని ఎన్నిక

శ్రీయుత కల్లూరి చంద్రమౌళిగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

తెనాలి, జూన్ 30:—

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘమునకు ఎన్నుకొనవలసిన అధ్యక్ష ఎన్నిక నేడు జయప్రదముగా జరిగెను. జిల్లాలోని వివిధ ఫిర్కాల నుండి సభ్యులు 95 మంది హాజరయిరి. ఎన్నిక తెనాలిలోని జిల్లాకాంగ్రెసు భవనమున జరిగెను. రాష్ట్రసంఘాధ్యక్షులు శ్రీయుత టంగుటూరి ప్రకాశంపంతులుగారుకూడా సభకు హాజరయిరి. జిల్లా రిటర్నింగు ఆఫీసరుగారగు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు తాము జిల్లాలో జరిపిన ఎన్నికలవివరములను సభవారికి నివేదించిరి. జిల్లాలోని ఎన్నికలమూర్చి కొన్ని సందేహములను సభ్యులడుగగా తగు సమాధానముల నొసంగి జిల్లాసంఘమునకు ప్రత్యేకముగా ఎన్నుకొనవలసిన స్థానముల ఎన్నికజరిగెను. శ్రీలక్షరపువ శ్రీయుతులు గోనేని భారతీదేవి, గోళ్ల మూడి రత్నమ్మగార్లును, హరిజన స్థానములకు సన్నిధి రాఘవదాసు, అల్లచలమ దాసుగార్లును కృష్ణయ్యసీటుకు నూతలపాటి జగ్గిగారును ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. అధ్యక్షుని ఎన్నిక ప్రారంభముకాగానే శ్రీకల్లూవజ్జుల శివశంకరశాస్త్రిగారు శ్రీకల్లూరి చంద్రమౌళిగారిని ప్రపోజు చేసిరి. శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారు శ్రీకన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరిగారిని ప్రపోజుచేసిరి. దానిమీద శ్రీకన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరిగారు అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొనిరి. శ్రీ కల్లూరి చంద్రమౌళిగా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడెను. అంతటితో సభ విరమింపబడెను.

కుప్పం

కుప్పం తాలూకా కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘ సభ్యుల ఎన్నికలు

కుప్పం, జూన్ 30 :—

29-6-35 తేది సాయంత్రం 6 గంటలకు కుప్పంతాలూకా కాంగ్రెసు వాదులు కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘ సభ్యుల నెన్నుకొనుటకై శ్రీయుత వాకా మునిసామిశెట్టిగారి అధ్యక్షతక్రింద కుప్పం పంతపేట మైదానములో నొక మీటింగు జరిపిరి. ఈ క్రింద కనబరచినవారు కుప్పం తాలూకా (రూరల్) కాంగ్రెస్ కార్యనిర్వాహక సంఘ సభ్యులుగ నెన్నుకొనబడిరి:—

(1) శ్రీయుతులు లక్ష్మీపురం సుందరరాజయ్యంగార్, అధ్యక్షుడు. (2) గుట్టపల్లి మునిసామిశెట్టిగారున్ను ఎ. కి. వజ్రవేలు (పలమనేరు) భాగ్యదర్శులు; డి. రామబ్రహ్మం, కారిమంగళం వెంకట్రామిశెట్టి, వాకా మునిపాలశెట్టి, పి. ఆర్. గోపాలకృష్ణన్, అలూరు మునిసామి శెట్టి లూరు కృష్ణమూర్తి (పలమనేరు) పి. ఆర్. విశ్వనాథం. ఎ. వ్యాద్ ఫరీద్ సాహెబ్, హనుమంతప్ప(హరిజన్) కార్యనిర్వాహక సంఘసభ్యులు.

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ సంఘసభ్యుల ఎన్నికలు వాయిదా వేయబడినవి. 13-6 35 తేదీ పరలో కుప్పం తాలూకాలో చేరిన కాంగ్రెస్ మెంబర్ల సంఖ్య 502 ఇందులో 4 శ్రీలుండగా చేరి యున్నారు. అనేకులు మహమ్మదీయులును హరిజనులును సభా చేరియున్నారు. (ఒ. వి.)

కంచికచర్ల ఫిర్కా ఎన్నికలు

నందిగామ తాలూకా

29-6-35 తేదీ సాయంకాలము 4 గంటలకు వీరుల పాటి రామమందిరమువద్ద పాటలా సభ్యులందర, యీ క్రిందివారిని కార్యనిర్వాహకవర్గముగా నెన్నుకొనిరి. 1. అధ్యక్షుడు - వాసిరెడ్డి ప్రసాద్ రావు 2. కార్యదర్శి పి. జానకిరామయ్య 3. సి. హెచ్. హనుమాయమ్మ, 4. పి. భద్రాచలము. 5. హబిబుల్లాసాహెబు 6. మొనేని వెంకటసుబ్బయ్య, 7. చావ సాంబయ్య 8. పి. సూర్యనారాయణ, 9. చావ చంద్రయ్య. (కార్యనిర్వాహక సభ్యులు).

వట్టికొండ లక్ష్మయ్య
సమావేశకర్త.

పెదకాకానిఫిర్కా కాంగ్రెసు ఎన్నికలు

27-6-35 తేది గుంటూరు తాలూకా పెదకాకానిఫిర్కా కాంగ్రెసు సంఘము యెలక్షన్ శ్రీయుత వాసిరెడ్డి బుచ్చినాయుడుగారి అధిపత్యమ్రింద యేకగ్రీవముగా యెన్నుకొనిన మెంబర్ల వివరము.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘమునకు:— 1. తల్లావఝ్ఝల శివశంకర శాస్త్రిగారు, ఫిర్కా ప్రసిడెంటు, 2. నాగండ్ల నాగభూషణం పెద్ది సత్యనారాయణ సెక్రటరిగార్లు.

వర్కింగుకమిటీ:—1. ఆడా రామయ్య, 2. మంచికలపూడి నాగభూషణం, 3. నన్నపనేని వెంకట్రామయ్య, 4. చిలుకపాటి నాయుడమ్మ, 5. బుర్రా రామయ్య, 6 కామినీడి. కోటయ్యగార్లు యేకగ్రీవముగా యెన్నుకోబడినవి. (ఒ. వి.)

తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘము

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, జూన్ 30:—

తూర్పుగోదావరిజిల్లా సంఘముయొక్క నూతన సమావేశము నేటి మధ్యాహ్నము ఒంటిగంటకు కాకినాడలో పైడా వెంకటచలపతి పుర మందిరమున జరిగినది. 74 గురు సభ్యులు సమావేశమైరి. క్రొత్తనీమముల ప్రకారముగా ఎన్నికలు జరిగినవి. జిల్లాసంఘమున కధ్యక్షుడుగా నుండ శ్రీ మల్లిపూడి పర్వంరాజుగారిని తీర్మానించడమైనది. వారిక్రిందివారిని కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకొనిరి.

కళా వెంకట్రావుగారు ప్రధాన కార్యదర్శి డాక్టరు కాశీభట్ల నరసింహారావుగారును డాక్టరు చిలికాని వెంకటరామారావుగారును సంయుక్త కార్యదర్శులు.

తక్కిన 11 గురు కార్యనిర్వాహక సభ్యులు:- మద్దూరి అన్నపూర్ణయ్యగారు, బిక్కిని వెంకటరత్నంగారు, నీరుకొండ వెంకటరామారావుగారు, వేదాంతం కమలాదేవిగారు, పెనుమర్తి సత్యనారాయణరాజుగారు, తోడేటి రంగాచారిగారు, రావు అచ్చయ్యరావుగారు, వడింపల్లి బంగారాజుగారు, నరసింహదేవర సత్యనారాయణగారు ఆరుమిల్లి వెంకటరత్నంగారు, అరవ ఆదినాయనమూర్తిగారు.

సభ నూతన సమావేశమగుటయు ఒకరి నొకరు పరిచయము చేసికొనుటయు జరుగుటవల్ల అత్యుత్సాహము ప్రకటింపబడెను. ధాకిన్ లేమంగ్ బర్మా కాంగ్రెసు యువకుడు సభవారికి పరిచయము చేయబడెను. బర్మావిషయములు కొన్ని చెప్పిరి. ఆం. రా. కాం. సంఘకార్యదర్శి జులుసు సాంబమూర్తిగారు సభా కార్యమును నడిపించిరి.

పార్వతీపురం టౌన్ కాంగ్రెసు ఎన